సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 17 - ఆదివారం 23 అక్టోబర్, 2016 సంపుటి : 2 సంచిక 4 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు 2లో...



దశమి సంబరాలలో ప్రత్యేకత 'చెడి-తాలింఖానా'

వివరాలు 3లో...



ఆటో ఎక్కిన ధీరవనితలు

వివరాలు 4లో...




పొట్టకు విశ్రాంతి ఎందుకు ఇవ్వాలి?

వివరాలు 5లో...



మా.. హజ్ యాత్ర

వివరాలు 8లో...



నవ శక ఆవిష్కర్తలు

## స్మార్ట్ సర్వేకు

# నెలాఖరు వరకు డెడ్‌లైన్

- నవంబరు నుంచి సమాచార వినియోగం
- పింఛన్ల పంపిణీకి కొత్త విధానం : సీఎం



అధికారులతో సమావేశమైన సీఎం చంద్రబాబు

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** ప్రజా సాధికార సర్వే నెలాఖరుకల్లా ఎట్టి పరిస్థితుల్లో పూర్తికావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను పెంచి నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను సక్రమంగా అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన ఈ సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్లతో శుక్రవారం పల్స్ సర్వేపై సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్వే ఎంతవరకు వచ్చిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికి 71 శాతం పూర్తయిందని, గ్రామీణ ప్రాంతాల్లో 78శాతం, పట్టణప్రాంతాల్లో 57 శాతం పూర్తిచేశామని అధికారులు చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో సర్వే మందకొడిగా సాగడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. దసరా సెలవులు పూర్తయినందున సర్వేను వేగవంతం చేయాలన్నారు. సర్వేకు అవసరమైన పరికరాల కొరత ఉంటే తక్షణం కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడైనా నెట్‌వర్క్ సమస్యలు తలెత్తితే అక్కడ ఆఫ్‌లైన్లో సర్వే పూర్తిచేయాలని చెప్పారు. ఆధార్, రేషనకార్డు, ఎల్పీజీ కనెక్షన్ అన్ని వివరాలు తప్పనిసరిగా సర్వే ద్వారా అనుసంధానించాలన్నారు. సమాచారం పూర్తిగా అప్‌డేట్ అయితే అధికారులు పూర్తిస్థాయిలో రియల్‌టైమ్ పాలన చేయవచ్చన్నారు. సర్వే వివరాలు కచ్చితంగా ఉండాలన్నారు. సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు ఉద్యోగాలు, స్వయం ఉపాధి పథకాల్లో ప్రాధాన్యమిస్తామన్నారు. సర్వేలో ఉత్తమ పనితీరు కనబర్చిన పలువురిని పనితీరు కమిటీ ద్వారా ఎంపిక చేసి, వారికి నవంబరు మొదటివారంలో ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో పింఛన్ల జారీలో సరికొత్త విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు సీఎం ప్రకటించారు. ప్రతి లబ్ధిదారుని ఫోటో ఆనలైనలో ఉంచుతామని, అలాగే వేలిముద్రలు సైతం సేకరిస్తామన్నారు. త్వరలో బయోమెట్రిక్ విధానం లేకుంటే ఐరిస్ పద్ధతి ద్వారా రేషన సరుకుల సరఫరా చేస్తామని చెప్పారు. పీడీఎస్‌లో లబ్ధిదారుల వేలిముద్రలను తప్పనిసరిగా తీసుకోవాలని, ఏడాదికోసారి వాటిని పునఃపరిశీలించాలని అధికారులకు సూచించారు. నవంబరు ఒకటో తేదీ నుంచి సర్వే సమాచారాన్ని వినియోగంలోకి తెస్తామన్నారు. స్వస్థలం నుంచి వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారు సర్వేలో తమ వివరాల నమోదుకు అదనంగా రెండు నెలల సమయం ఇస్తున్నట్లు ప్రకటించారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందాలి**

త్వరలో జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ

- మిగతా 2 లో

# రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలి



ప్రజలకు అభివాదం చేస్తున్న జగన్

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కావాలని ఆకాంక్షిస్తూ నెల్లూరులోని బారాషహీద్ దర్గాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రార్థనలు చేశారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్వర్ణాల చెరువులో వదిలిన రొట్టెను జగన్ తీసుకుని పార్టీ ప్రజాప్రతినిధులకు తినిపించారు. నెల్లూరు వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి తొలుత బారా షహీద్ దర్గాలో ప్రార్థనలు చేశారు. మత పెద్దల నుంచి ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడి నుంచి స్వర్ణాల చెరువు వద్దకు చేరుకున్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెరువులో రొట్టె వదిలారు. ప్రత్యేక హోదా వచ్చి రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి కావాలని కోరుకుంటూ ఆ రొట్టెను జగన్ తీసకున్నారు. ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి,ఎమ్మెల్యేలు కాకాణి గోవర్ధనరెడ్డి,కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,అనిల్‌కుమార్ యాదవ్‌కు ఆ రొట్టె తినిపించారు.

**ఒకే సమయంలో ముఖ్యమంత్రి,ప్రతిపక్షనేత...**

ప్రతిపక్షనేత జగన్‌మోహన్‌రెడ్డి ఎయిర్‌పోర్టులో ఉన్న సమయంలోనే సీఎం చంద్రబాబునాయుడు ఎయిర్ పోర్టుకు చేరుకోవడం... రెండు పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు,కార్యకర్తలు చేరుకోవడంతో పోలీసులు కొద్ది సేపు కంగారు పడ్డారు. తిరుపతి పర్యటన ముగించుకుని విజయవాడ వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడుని రన్‌వే మీదున్న ప్రత్యేక విమానం దగ్గరకు తీసుకెళ్లేందుకు పోలీసు అధికారులు నానా తంటాలు పడ్డారు. వైఎస్ జగన్ బయటకు వెళ్లే సమయంలోనే సీఎంలోనికి వెళ్లాల్సి ఉండటంతో అధికారులు జాగ్రత్తలు

- మిగతా 2 లో



### భవానీఘాట్‌లో

# దీపావళి దుకాణాలు


## వ్యాపారులు గగ్గోలు

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** ఈ ఏడాది దీపావళి దుకాణాలు నెలకొల్పడానికి విజయవాడ మున్సిపాలిటీ నిర్ణయం తీసుకోవడంపై వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. విజయవాడ సెంట్రల్, తూర్పు నియోజకవర్గాల ప్రజలు అంతదూరం వెళ్లాలంటే ఖర్చు, సమయం చాలా తీసుకుంటుందని సామాన్యులు భావిస్తున్నారు. సెప్టెంబరు 17 నుంచి 31 వరకు సుమారు రెండు వందలమంది వ్యాపారులు అక్కడ దుకాణాలు ఏర్పాటు చేస్తారని మున్సిపల్ అధికారులు తెలిపారు. భవానీపురం,గొల్లపూడి, వన్‌టౌన్‌లకు ఈ ప్రాంతం దగ్గరగా ఉన్నప్పటికీ మిగతా ప్రాంతాలవారికి దూరాభారంగా మారింది. అంతేకాకుండా వాహనాల పార్కింగ్‌సౌకర్యం లేదు

- మిగతా 2 లో

## ఈవారం రాజధాని

- 21న విజయవాడలో కాపు మెగా ఉపాధి మేళా
- ఫిబ్రవరి మొదటి వారంలో అమరావతిలో మహిళా పార్లమెంటేరియన్ల మహాసభ
- రాజధాని గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు సీఆర్‌డీఏ కసరత్తు, డంపింగ్ యార్డుల ఏర్పాటుకు యత్నాలు
- తాడికొండ నియోజకవర్గంలో పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి పర్యటన
- ఇసుక ఆక్రమాలను సహించం.. గనులు,భూగర్భ ఖనిజ వనరుల శాఖ మంత్రి పీతల సుజాత
- రూ.1000, 500 నోట్లను రద్దు చేయాలి.. సీఎం చంద్రబాబు
- అమరావతిలో నవకల్పనల కేంద్రం ఏర్పాటు..సీఎం చంద్రబాబు వెల్లడి
- మార్చిలో ఇంటర్ పరీక్షలు.. మొదటి, రెండవ సంవత్సరములకు కలిపి పరీక్షలు రాయనున్న 9.5లక్షల మంది విద్యార్థులు
- పరిసరాల పరిశుభ్రతపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫిరెన్స్
- అమరావతిని ప్రపంచంలోనే మేటి నగరంగా తీర్చిదిద్దుతాం..సీఎం చంద్రబాబు




శాస్త్రోక్తంగా భూమి పూజ చేస్తున్న మంజీరా ఛైర్మన్ జీ యోగానంద్ దంపతులు

## మంజీరా మోనార్క్‌కు భూమిపూజ

**రాజధాని ప్రతినిధి, కరస్పాండెంట్ :** విజయవాడ-గుంటూరు హైవేలోని ఆత్మకూరు హ్యాపీ రిసార్ట్స్ ఎదురుగా మంజీరా మోనార్క్ అపార్టుమెంట్ల భవన సముదాయానికి బుధవారం భూమి పూజ జరిగింది. బుధవారం ఉదయం 8.15 నిమిషాలకు మంజీరా మోనార్క్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జీ. యోగానంద్ పూజ జరిపించారని సేల్స్ అండ్ మార్కెటింగ్ మేనేజర్ మనోహర్ చౌదరి తెలిపారు. ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు ఎంవీఎస్ ప్రకాష్, ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ శివలీలానంద్, సేల్స్ డైరెక్టర్ జీ వివేకానంద ప్రాజెక్ట్స్ ఏజీఎం వంశీకృష్ణ. కస్టమర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు అమర్ రాజా నిర్మాణ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## ఇటలీ డాక్టర్ల వైద్య శిబిరం




**భాస్కర , తుళ్లూరు :** సేవాకార్యక్రమాలకు పేరుగాంచిన తుళ్లూరు మేరీమాత డిస్పెన్సరీలో ఇటలీ డాక్టర్లతో వైద్య శిబిరం నిర్వహించనున్నారు. డాక్టర్. సిస్టర్ జైన్ ఆధ్వర్యంలో ఇటలీ నుంచి 10 మంది డాక్టర్లు తుళ్లూరు చేరుకున్నారు. ఈనెల 17 న మేరీమాత డిస్పెన్సరీలో, 18న వైకుంఠపురం, 19న, నేలపాడు, 20న రాయపూడి, 21న, దొండపాడు, 22న మేరీమాత డిస్పెన్సరీలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఇటలీ డాక్టర్ల బృందానికి డాక్టర్ జార్జి మత్తిలి నేతృత్వం వహిస్తారని డాక్టర్ జైన్ తెలిపారు.

శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా
మీ బంధువులు,మిత్రులు, ఆత్మీయులు,
శ్రేయోభిలాషులకు,పుట్టినరోజు,వివాహ,పదవీ విరమణ
సందర్భంగా రాజధాని దినపత్రికలో శుభాకాంక్షలు
అతి తక్కువ ధరలో
తెలియజేయుటకు ఈ నెంబరుకు ఫోన్ చేయండి.
9440662699

# రాజధానిలో భూముల చదును పనులు ముమ్మరం



రాయపూడిలో అరటి, నిమ్మతోటలను తొలగిస్తున్న దృశ్యం



వ్యవసాయ పరికరాలను భద్రపరుచుకుంటున్న రైతు

**రాజధానిప్రతినిధి,తుళ్లూరు :** రాజధాని ప్రాంతంలో రైతులకు ప్లాట్లు ఇవ్వడానికి భూములు చదును పనులు ముమ్మరమయ్యాయి. తాత్కాలిక సచివాలయం నిర్మాణం పూర్తి కావడంతో భూముల చదును పనులపై సీఆర్‌డీఏ దృష్టి సారించింది. రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంలో ఉద్దండ్రాయిని పాలెం, లింగాయపాలెం తదిరత గ్రామాల్లో అధికారులు భూమి చదును పనులు నిర్వహించారు. ఆ తరువాత పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. సచివాలయం నిర్మాణం పూర్తికావడం, రైతులకు ప్లాట్లు పంపిణీ ప్రక్రియ కొనసాగుతుండటంతో తిరిగి భూములను చదును చేస్తున్నారు. రైతుల నుంచి సమీకరించిన భూములను చదును చేస్తున్నారు. తుళ్లూరు మండలంలోని రాయపూడి, అబ్బరాజుపాలెంలో అరటి, నిమ్మతోటలను తొలగిస్తున్నారు. దీంతో రైతులు పంట సాగు కోసం వినియోగించే డ్రిప్‌ఇరిగేషన్ పరికరాలను పంటల నుంచి సేకరించి భద్రపరచుకుంటున్నారు. ప్లాట్లు కేటాయించిన ప్రాంతంలో ఫెగ్‌మార్కు వేసి పంపిణీ చేయాల్సి ఉంటుంది. దీంతో బుల్‌డోజర్లు,పొక్లెయిన్లతో చెట్లను తొలగించి చదును చేస్తున్నారు. ఈ ప్రక్రియ మరిన్ని గ్రామాలలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని సీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు.

అభివృద్ధి పథంలో సరిపల్లి పంచాయితీ
కొయ్యలగూడెం మండలం,పశ్చిమగోదావరి



మద్దాలనాగమణి
సర్పంచ్
సరిపల్లి పంచాయితీ
ప్రగతి పథంలో
గ్రామాభివృద్ధి కోసం
ముందడుగు వేస్తూ.....
కె.శకుంతల
కార్యదర్శి, సిబ్బంది,
సర్పంచ్
మరియు
పాలకమండల సభ్యులు

# రాజధాని వార్తలు

కలం

## మెరుపు దాడుల ప్రహసనం

దేశంలో అన్నింటికంటే ముఖ్యమైంది దేశరక్షణే దీని తర్వాతే ఏ విషయమైనా.. ప్రపంచంలో ఇజ్రాయేల్ తర్వాత సరిహద్దుల్లో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండవలసిన దేశం భారత్. ఎందుకంటే సరిహద్దులోని పాక్ ఏ క్షణాన్నైనా భారత సైన్యాన్ని దెబ్బతీసి, దాడి చేయడానికి రెడీగా ఉంటుంది. సరిహద్దుల్లో పకడ్బందీ నిఘా కొనసాగుతుండటంతో సైనికులు దృష్టి మరల్చి ఉగ్రవాదులను దేశంలోకి చొప్పించి మారణకాండ జరపాలని పాక్ భావిస్తోంది. ఇందులో భాగంగానే కార్గిల్, పఠాన్‌కోట్, ఊరీ ఘటనలు జరిగాయి. ఒక్క ఊరీ ఘటనలోనే 19 మంది సైనికులు అసువులు బాసారు. దీంతో భారత్ తీవ్రంగా స్పందించి దేశం వెలుపలి ఉగ్రవాదాన్ని తరిమికొట్టడానికి మెరుపుదాడులు నిర్వహించి పాక్ శిక్షణనిస్తున్న ఏడు ఉగ్రవాద శిక్షణాలయాలను భూస్థాపితం చేసి, 40 మందిని మట్టుబెట్టింది. నిజానికి ఇంతకు ముందు రక్షణ చర్యల్లో భాగంగా భారత ప్రభుత్వం చాలా సార్లు లక్షిత దాడులు జరిపింది. అయితే దాడుల విషయం ప్రపంచానికి చాటి, భారతసైనికుల పరాక్రమంగా వర్ణించడం, అది ముదిరి ప్రధాని నరేంద్రమోడీ ఘనతగా చాటడం ఇంటా, బయట పెనుదుమారాన్ని రేపింది. ఉగ్రవాదులపై దాడికి ప్రపంచ దేశాలనుంచి భారత్ మద్దతు కూడగట్టుకున్నప్పటికీ పాక్ అసలు భారత్ దాడులు జరపలేదని చెప్పడంతో భారత్ ఆత్మరక్షణలో పడింది. దీనిపై సందేహాలు వ్యక్తంచేసిన వారందరినీ బీజేపీ వర్గీయులు దేశద్రోహులుగా ముద్రించడంలో కృతకృత్యులయ్యారు. లక్షిత దాడుల అనంతరం రాజకీయం కోసం కాకుండా ఉగ్రనిర్మూలను కార్యాచరణ రూపొందించాలని, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని అన్ని ఉగ్రశిక్షణా శిబిరాలను తొలగిస్తామని త్రిదళ సైనికాధికారులు ప్రధానిని కోరినా లాభం లేకపోయింది.

దేశరక్షణను రాజకీయం చేయకుండా సైనికాధికారులకే వదిలివేస్తే పరిస్థితి మరో విధంగా ఉండేది. అలా కాకుండా సైనికులకు దక్కవలసిన గౌరవాభిమానాలను బీజేపీ సొంతం చేసుకోవడం, రక్షణకోసం రహస్యంగా క్రమపద్ధతిలో జరగవలసిన దాడులను బహిరంగ పర్చడంతో సరిహద్దు దేశానికి మనకు మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోతున్నాయి. మొగుడు కొట్టినందుకు కాదు, తోటికోడలు నవ్వినందుకు అన్నట్లు మెరుపుదాడులను భారత్ బయటి ప్రపంచానికి తెలపడంతో పాక్ మరింత మొండిగా వ్యవహరిస్తోంది. పాక్ ఎల్లప్పుడూ కయ్యానికి కాలు దువ్వే దేశం, ఆ దేశంలో ప్రజస్వామ్యం ఉన్నప్పటికీ సైనికాధికారులదే పైచేయి. భారత్ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుంటూనే శాంతిని కోరుకుంటున్న దేశం. ఈ పరిస్థితుల్లో పాక్‌తో పాటు భారత్ కూడా రెచ్చిపోతూ యుద్ధానికి కాలు దువ్వడం, ఉత్తరభారత దేశానికి ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాని మోడీ ఖాతాలో మెరుపుదాడుల విజయాలను జమ చేయడం దేశప్రజలను నివ్వెర పరుస్తోంది. గత బీజేపీ ప్రభుత్వంలో కూడా కార్గిల్ యుద్ధం జరిగింది. అయితే ఆ తర్వాత ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించలేదు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వారి దృష్టిని మరల్చి ఎన్నికలకోసం యుద్ధాలు నిర్వహించి, దేశ ఆర్థికరంగాన్ని కుదేలు చేయడం ఏమాత్రం హర్షించతగ్గ విషయం కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాద నివారణకు, దేశ రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాని దానిని రాజకీయం చేస్తూ ప్రతిపక్షాలను నోరు మూయించడం, ప్రజల్ని భయభ్రాంతులు చేయడం అభిలాషణీయం కాదు. ఒక్కమాటలో చెప్పాలంటే దేశరక్షణను, రాజకీయాలను పూర్తిగా వేర్వేరుగా ఉంచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## మన మట్టి- మన నీరు- మన రాజధాని

ముఖ్యమంత్రి తల పెట్టిన మట్టినీరు సేకరణ కార్యక్రమం కూడా ప్రారంభంలో విమర్శలకు గురైంది. మనకున్న మట్టి చాలదా? మనకున్న నీరు సరిపోదా? అంటూ కొందరు వ్యాఖ్యానించారు. ఈ విమర్శలు చేసే వారు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను మరచిపోతున్నారు. ఏటా ఒక నదకి పుష్కరాలు జరుగుతాయి. ఆ పుష్కరాలు ఆ ప్రాంతానికే పరిమితం కాదు. విదేశీయులు సైతం విచ్చేసి, ఆ నది పవిత్ర జలాలను ఆప్యాయంగా అతి భద్రంగా తీసుకెళ్ళటం మనం చూస్తున్నాము. అలాగే మనం ఏ పుణ్యక్షేత్రానికి వెళ్ళినా , అక్కడి మట్టి తీసి నుదుట కద్దుకొనే సంప్రదాయం ఉంది. అలాంటపుడు రాజధాని నిర్మానానికి మట్టి- నీరు సేకరించటం అపచారమా?

అర్థవంతమైన, ఆదర్శవంతమైన, అద్భుతమైనవి మట్టి- నీరు. సృష్ఠికి మూలాధారం మట్టి. నీరే,త ఇవి లేకుంటే జీవనరాసులు మనుగడే లేదు. సారవంతమైన నాణ్యత కలిగిన మట్టి, నీరు మన నవ్యాంధ్రకు అపారం. మనకు లేనిది రాజధాని. అనాథలైన ఆంధ్రులకు అవసరమైన రాజధాని నిర్మించటం కోసం ముఖ్యమంత్రి నడుం బిగించారు. అందుకు మట్టిని, నీటిని రాజధాని నిర్మాణం కోసం సేకరించే ప్రయత్నం చేశారు.

నవ్యాంధ్రలోని పదమూడు జిల్లాల్లోని సుమారు 16 వేల గ్రామాల నుంచి మట్టి- నీరు తెప్పించి, రాజధాని నిర్మాణానికి వినియోగించే ప్రయత్నం చేశారు. మరో మూడువేల అర్బన్‌వార్డుల నుంచి కూడా మట్టి-నీరు సేకరించే ప్రయత్నం చేశారు. 2015 అక్టోబరు 13 నుంచి 20 వరకు యుద్ధప్రాతిపదికన మట్టి-నీరు సేకరించే ప్రయత్నం చేశారు. ఇదొక అద్భుత ఆలొచ, వినూత్నయత్నం. ఇలాంటి సంఘటన, సందర్భం ఇతకు ముందెపుడూ ఆలోచన, వినూత్నయత్నం. ఇలాంటి సంఘటన, సందర్భం ఇతకు ముందెపుడూ ఈ దేశంలో జరిగిన దాఖలాలు లేవు. మట్టి-నీరు సేకరించి, అమరావతి పంపే బాధ్యతను జన్మభూమి కమిటీలకు, సంబంధిత అధికారులకు అప్పగించారు. మట్టి -నీరు సేకరణలోపాటు అమరావతి సంకల్ప జ్యోతిని గ్రామాల నుంచి, అమరావతికి చేర్చే ప్రయత్నం, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప యత్నం. ఇలాంటి చరిత్ర కూడా ఇంతకుముందు దేశంలో లేదు.త అక్కడితో సరిపెట్టకుండా ప్రతి గ్రామం పవిత్ర అక్షతలు కూడా తెప్పించారు. ఆ రోజుల్లో ప్రతి గ్రామంలో సాంస్కృలిక కార్యక్రమాల ఏర్పాటుచేశారు.

దేశంలోని పవిత్ర స్థలాల నుండి కూడా !

వైష్ణోదేవి ఆలయం, స్వర్ణ దేవాలయం, బుద్ధగయ,కాశీ, పూరి, రామేశ్వరం, శబరిమలై, చార్‌ధామ్ లాంటి పవిత్ర పుణ్యక్షేత్రాల మట్టిని ప్రార్ధనా స్థలాల్లోని మట్టిని కూడా తెచ్చారు.

చరిత్ర పురుషుల జన్మస్థలాల నుంచి !

సమసమాజ స్థాపకులు, సాహసవంతులు, అమరవీరులైన డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్, నేతాజీ సుభాచంద్రబోస్, వల్లభాయ్ పటేల్, మహాత్మాగాంధీ, పూలే, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలాలా అబ్దుల్ కలాం ఆజాద్, జగజీవన్ రామ్, అబ్దుల్ కలాం లాంటి చరిత్ర పురుషులు జన్మించిన పవిత్రస్థలాల మట్టిని కూడా సేకరించి తెచ్చారు. మానవ సరోవర్‌తో పాటు గంగ, యమున, సరస్వతి, కావేరి, బ్రహ్మపుత్ర, గోదావరి లాంటి 33 పవిత్రనదుల నీటిని తెప్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో 150 దేవాలయాల్లోను, 50 క్రైస్తవ ప్రార్థనా మందిరాలలోను, 50 ముస్లింల మసీదులలోను ప్రతేయక పూజలు నిర్వహించి, ఈ మత పెద్దల ఆశీస్సులతో పవిత్రజలం, మృత్తిక కలశాలను మండల కేంద్రాలకు చేర్చారు. అక్కడ కూడా వాటికి పూజా కార్యక్రమాలు నిర్వహించి , జిల్లా కేంద్రాలకు తరలించారు. జిల్లా కేంద్రాల నుంచి రాజధానికి చేర్చారు. రాజధాని నిర్మించే చారిత్రక స్థూపం వద్ద ఆ మట్టిని, జలాలను, నిక్షిప్తం చేసారు. వీటితోపాటు ప్రతి గ్రామం నుంచి ఆ గ్రామ ప్రజలు తీసుకొన్న ధృడ సంకల్ప పవిత్ర పసుపు పత్రం కూడా తేవాలని ముఖ్యమంత్రి స్పష్టంచేయటంలో , అధికారులు అందుక వసరమైన చర్యలు చేపట్టి, ఈ పవిత్ర కార్యక్రమం పూర్తిచేశారు. అక్టోబరు 3 నుంచి 20 వరకు ప్రతి గ్రామంలోను విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు ఏర్పాటుచేసి, విద్యార్థుల్ని కూడా అమరావతి శంఖుస్థాపన కార్యక్రమంలో భాగస్వాములను చేశారు.

**- అమరావతి నేడు-నాడు- రేపు పుస్తకం నుంచి**

**దాసరి ఆళ్వారస్వామి**

## దశమి సంబరాలలో ప్రత్యేకత 'చెడి-తాలింఖానా'

### ఆకట్టుకున్న ప్రదర్శనలు

**రాజధాని జి.ఎన్‌రావ్ కోనసీమ ప్రతినిధి :** చెడి-తాలింఖానా జానపద కళల నుండి పుట్టింది. భారత స్వాతంత్ర్య పోరాటంలో భారతీయ సమైక్యత కోసం లోకమాన్య బాలగంగాధరతిలక్ ఇచ్చిన పిలుపు ప్రకారం చెడి-తాలింఖానా అమలాపురంలో ప్రారంభమైంది. ఈ ఊరి ఆరాధ్యదైవం"శ్రీ బేతాళస్వామి". విజయదశమి రోజున అమలాపుర పట్టణంలో జరిగే దసరా ఉత్సవాల్లో ఇది ప్రదర్శనకు ప్రత్యేక స్థానం ఉంది. పూర్వకాలంలో ఉత్సవ వాహనాలు అవి ప్రారంభమైన సంవత్సరాలు తేదిల ప్రకారం ఆనాటి పోలీసులు,పెద్దలు, అధికారులు కలసి ఊరేగింపులు ఏవిధంగా వెళ్లాలో ఆనాటి మాట-బాట ప్రకారం ఊరేగింపులు జరిపారు. ఊరేగింపు వాహనాలు సాయంత్రం 5 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7 గంటలకు తమ ప్రాంతాలకు చేరుకున్నాయి. ఈ ఊరేగింపులు ప్రారంభమైన చోటు నుండి ముమ్మిడివరం గేటు వరకు సాగి స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో చెడి-తాలింఖానా ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనలో అనుక్షణం ఉత్కంటభరితంగా సాగే ప్రదర్శనలో క్షణక్షణం భయంభయం, ఉత్సాహం కనబడుతుంది. ఈ



పొట్టపై కూరగాయలు నరకడం



శ్రీమహిషాసురమర్ధిని అమ్మవారు

ప్రదర్శనలో చెడి, కత్తులు త్రిప్పడం, అగ్గి బరాటాలు, మేరు బాణాలు, లేడి కొమ్ములు, బంతులు, పటా కత్తులు త్రిప్పడం, కళ్లకు గంతులు కట్టుకుని కత్తులతో కొబ్బరి, అరటి, పొట్ల, ఆనపకాయలను పొట్టపై పెట్టుకుని వాటిని నరకడం దసరా ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ. చెడి-తాలింఖానా ప్రదర్శించేవారు ఒక నెల రోజుల ముందు నుండి బేతాళస్వామిని పూజిస్తారు. అదేవిధంగా విజయదశమి రోజున బేతాళస్వామిని పూజించి ఊరేగింపు ప్రదర్శిస్తారు. పూజలు ప్రారంభించి భక్తి భావం తెలియజేస్తారు. నేటికి ఈ సాంప్రదాయం కోనసీమలో పాటించడం గర్వించదగిన విషయం. ఇది వ్యయంతో కూడిన ఉత్సవాలు అయినప్పటికి ఏళ్ల తరబడి ఈ మహోత్సవాలు జరుపుతున్నారు. ఈ ఉత్సవాలకు రెవెన్యూ, పోలీసు అధికారుల పర్యవేక్షణలో భారీ భద్రత, బందోబస్తుతో ఉత్సవాలకు ఏర్పాట్లు చేసారు. వివిధ ప్రాంతాల నుండి ఈ ప్రదర్శనలు తిలకించడానికి ప్రజలు హాజరయ్యారు.

**పలు విశేషాలు..**

**కోర్టువారి ఏనుగు :** విజయదశమి సంబరాలలో న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు, గుమాస్తాల ఆధ్వర్యంలో కోర్టువారి ఏనుగు వాహనం ఊరేగింపు జరిపేవారు. ఏనుగుపై నల్ల కోటు వేసుకున్న మనిషి బొమ్మతో ఊరేగింపు జరిగేది. పెట్రోమాక్స్ లైటులతో మనుషులు ఈ వాహనాన్ని మోయడం జరిగేది. చాలా ఏళ్ల నుండి ఊరేగింపు మానివేశారు.

**శ్రీదేవి అమ్మవారు (శ్రీదేవిమార్కెట్-1980) :** శ్రీదేవి మార్కెట్ వద్ద శ్రీదేవి అమ్మవారి ఆలయాన్ని 1980లో నెలకొల్పడం జరిగింది. అప్పటి నుండి దేవీ నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురికి సన్మానాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

**కామాక్షీ పీఠం :** కూచిమంచివారి అగ్రహారంలో శ్రీకామాక్షీ పీఠంలో పీఠాధిపతి శ్రీశ్రీశ్రీకామేశమహర్షి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు జరుగుతాయి. ప్రతిరోజు అమ్మవారికి పూజలు, అభిషేకాలు, కుంకమార్చనలు, సంగీత కార్యక్రమాలు, రాత్రి సమయంలో విశేష కార్యక్రమాలు నిర్వహించారు.

**శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు :** అమలాపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి ప్రతిరోజు విశేష అలంకారములు, కుంకుమ పూజలు నిర్వహించారు.

## నెలాఖరు వరకు డెడ్‌లైన్

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆపార్టీ నాయకులను నిర్దేశించారు. శనివారం చంద్రబాబునాయుడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులతో చంద్రబాబు టెలికానారేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదుకు ఇంకా 20 రోజుల గడువు ఉందని, అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. అలాగే సరైన ప్రణాళిక, సంస్థాగత నైపుణ్యం ఉంటే .. పరోక్ష ఎన్నికల్లో గెలుపు తథ్యమని చంద్రబాబు అన్నారు.

**దోమలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రూపొందాలి**

దోమలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రూపొందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆకాంక్షించారు. పరిసరాల పరిశుభ్రతపై ఆయన సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంటువ్యాధుల నిర్మూలనకు శాశ్వత చర్యలు చేపట్టాలని, గ్రామాలు, వార్డులలో తాగునీటి క్లోరినేషన్‌లో మహిళా సంఘాలను భాగస్వాములను చేయాలన్నారు. దీంతో 13వేల మంది మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని, జియోట్యాగింగ్‌లో మహిళలకు శిక్షణ ఇవ్వాలన్నారు. అలాగే స్వల్పకాలంలోనే విశాఖ, విజయవాడ పరిశుభ్రనగరాలుగా రూపొందాయన్నారు. ఇదే స్ఫూర్తితోమిగిలిన నగరాలు, పట్టణాలు, పరిశుభ్ర నగరాలు, పట్టణాలుగా రూపొందించాలని, ప్రతి శనివారం శానిటేషన్ డ్రైవ్ ముమ్మరంగా నిర్వహించాలన్నారు.

## దళిత రచయితల గెంటివేత

**భావస్వేచ్ఛపై దారుణ దాడి**

**పూణె :** మహారాజ్ శివాజీపై అభ్యంతర వ్యాఖ్యానాలు చేశారంటూ.. ఓ సాహితీ సమావేశం నుంచి ఇద్దరు దళిత రచయితలను మరాఠీ అల్లరి మూకలు వెళ్లగొట్టారు. పరాకాష్టకు చేరిన సాహిత్య ఉగ్రవాదం, భావస్వేచ్ఛపై దాడిని నిరూపించే రీతిలో దళిత రచయితలను హిందోన్మాదులు అవమానించిన ఈ ఘటన తీరుతెన్ను ఇలా ఉంది. సతారా జిల్లాకు సమీపంలోని పటాన్‌లో మహారాష్ట్ర సాహిత్య పరిషత్ రెండు రోజుల పాటు సాహిత్య సమ్మేళనాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమ్మేళనానికి దళిత రచయిత ప్రద్న్య పవార్, దళిత స్కాలర్ రావు సాహెబ్ కసాడే వచ్చారు. ఈ సమ్మేళనానికి కసాడేను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ప్రద్న్య పవార్‌ను సమ్మేళనానికి అధ్యక్షుత వహించాలని కోరారు. తొలి రోజు సమావేశం సజావుగానే సాగింది. కసాడే చేసిన ప్రసంగానికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఆహూతులందరూ కసాడేను అభినందించారు. ఐతే, మరుసటి రోజు ఓ మంది మరాఠీయులు వచ్చి కసాబే, పవార్‌ను తక్షణమే సమ్మేళనం నుంచి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. తమ జాతికి చెందిన మహారాజ్ శివాజీని తమ వాఖ్యలతో అవమానించి, తమ మనోభావాలను కించపరిచారంటూ యాగీకి దిగారు. దీంతో నిర్వాహకులు ఆందోళన చెందారు. భద్రత కారణాల దృష్ట్యా సమ్మేళనం నుంచి వెళ్లి పోవాలని, కసాడే, పవార్‌ను నిర్వాహకులు కోరారు. ఈ స్థితిలో ఇద్దరూ వెళ్లిపోయారు. నిజంగా తాము అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తుంటే, ఆహూతుల్లో తీవ్ర వ్యతిరేకత, ఎందుకు రాలేదని పవార్ ప్రశ్నించారు. తాము దళితులమని, మరాఠీయుల గురించి తాము అల్లరి మూకలు ఆగలేదని, ఓ భయానక వాతావరణాన్ని సృష్టించాలని పవార్ వివరించారు. ఇదిలా ఉంటే, ప్రద్న్య పవార్ ప్రముఖ మరాఠీ రచయిత, కవి దయా పవార్ కుమార్తె. దళిత సాహిత్యంలో ఆయన విశేష కృషి చేశారు. కాగ, సాహిత్య టెర్రరిజంగాను, స్వేచ్ఛ భావ ప్రకటనపై నిర్బంధ చర్యగా ఈ ఘటనను ప్రద్న్య పవార్ అభివర్ణించారు. తాను అల్లరిమూకకు అర్థమయ్యేలా వివరించేందుకు ప్రయత్నించినా, తన మాటలను వినే స్థితిలో లేరని కసాడే తెలిపారు. నేను ఎవరిని, నారచనలు చదివారా? నేనేం మాట్లాడానే విన్నారా? అని అడిగానని, కానీ వాళ్లంతా కేవలం క్షమాపణ చెప్పాలని మాత్రమే డిమాండు చేశారని కసాడే తెలిపారు. వాళ్లు నిజంగా మూర్ఖత్వంతో గాయపడితే.. క్షమాపణ కోరుతున్నానని కసాడే స్పష్టం చేశారు. ఈ సాహిత్య సమ్మేళనాన్ని నిర్వహిస్తున్న ఎన్‌సీపీ నాయకులు విక్రమసింహ పటాంకర్‌కు రాజకీయ ప్రత్యర్థి స్థానిక శివసేన ఎమ్మెల్యే శంభూరాజ్ దేశాయ్ ప్రోద్బలంతో ఈ అల్లరి మూకవచ్చారని కసాడే ఆరోపించారు. మరాఠీయుల మనోభావాలను కించపరిచే రీతిలో మహారాజ్ శివాజీపై పవార్, కసాడే అభ్యంతరకర వ్యాఖ్యాలు చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ, స్థానిక అధికార యంత్రాంగానికి తాను లేఖ రాసినట్టు దేశాయ్ తెలిపారు. సతార ఎస్పీ సందీప్ పాటిల్ మాట్లాడుతూ, ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతునట్టు వివరించారు.

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుని తూర్పున ఉన్న ద్వారం గుండా సీఎంను లోనికి తీసుకెళ్లారు.

**19న జగన్ గోదావరి జిల్లాల పర్యటన**

ప్రతిపక్ష నేత, వైయస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19న జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని శనివారం తెలిపారు. భీమవరం మండలంలోని తుందుర్రు, బేతపూడి, జొన్నలగరువుల్లో పర్యటించి మెగా ఆక్వాఫుడ్ ప్రాజెక్టు బాధితులను పరామర్శిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని గ్రామాల్లో మెగా ఆక్వాఫుడ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే... పలుమార్లు ఉద్రిక్తలు నెలకొన్న నేపథ్యంలో గత నెల రోజులుగా ఆక్వాఫుడ్ ప్రాజెక్టు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రభుత్వం 144 సెక్షన్ విధించింది. కాగా, బాధిత గ్రామాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం ఇప్పటికే పర్యటించింది. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన బృందం అక్కడి పరిస్థితులను అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి వివరించింది.

## భవానీఘాట్‌లో దీపావళి దుకాణాలు

(మొదటిపేజీ తరువాయి)

సరికదా.. ట్రాఫిక్ వెతలు అదనం. పిల్లలున్న ప్రతి కుటుంబం తప్పకుండా టపాసులు తప్పనిసరి, ప్రభుత్వం ముందు చూపు లేకుండా విజయవాడ నగరానికంతటికీ ఒక్క చోటే ఇవ్వడంపై నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2014 వరకు విజయవాడ నడిబొడ్డున ఉన్న స్వరాజ్ మైదానంలో దీపావళి దుకాణాలు నెలకొల్పడం అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేది. గత ఏడాది ముఖ్యమంత్రి భద్రతా దృష్ట్యా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో దుకాణాలు ఏర్పాటుచేయడం క్రీడాకారులు ఆగ్రహానికి గురైంది. ఈ ఏడాది స్వరాజ్ మైదానంలో అమరావతి ఫెస్టివల్ ఏర్పాటు చేయడం, సింగ్‌నగర్ ఎంబీపీ స్టేడియాన్ని ఎగ్జిబిషన్, వినోదాత్మక కార్యక్రమాలకు అద్దెకివ్వడంతో నగరవాసులకు తిప్పలు తప్పడంలేదని పన్ను చెల్లింపుదారుల సంఘం కార్యదర్శి ఎంవీ ఆంజనేయులు విమర్శించారు. దీపావళి వ్యాపారులను కలిసే ఈ స్థలాన్ని ఎంపిక చేశామని వీఎంసీ ఎస్టేట్ అధికారి కృష్ణమూర్తి తెలిపారు. భవానీఘాట్ ఏర్పాటు చేయడంవల్ల నది ఒడ్డున పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## విజయవాడ వరకు హైస్పీడ్ రైలు మార్గం

**రాజధానిప్రతినిధి,అమరావతి:** మైసూరు-బెంగళూరు-చెన్నై రైలు మార్గాన్ని విజయవాడ వరకు పొడిగించనుంది. ఈ కారిడార్‌లో గంటకు 300కి.మీ వేగంతో నడిచే హైస్పీడ్ రైలు ఇస్తామని రైల్వేశాఖ మంత్రి సురేష్‌ప్రభు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చెప్పారు. హైస్పీడ్ రైలు నడవాతో అమరావతి దక్షిణాదిలోని ప్రధాన నగరాలతో అనుసంధానితమై, ప్రాంతీయ అభివృద్ధి జోరందుకుంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టులో విజయవాడను చేర్చుతూ అధ్యయనం చేసేందుకు జర్మన్ మంత్రి, శుక్రవారం ఢిల్లీలో తమతో జరిగిన చర్చల్లో అంగీకరించినట్లు సీఎం చంద్రబాబుకు సురేష్‌ప్రభు తెలిపారు. ప్రాజెక్టుకు అవసరమైన నిధులను జర్మన్ ప్రభుత్వం ఇస్తుందని, 2017 జనవరి నుంచి పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

**విశాఖను అనుసంధానించాలి.. బాబు:** హైస్పీడ్ రైలు కారిడార్‌ను విజయవాడ వరకు పొడిగించడాన్ని సీఎం చంద్రబాబు స్వాగతించారు. అయితే దాన్ని విజయవాడ నుంచి విశాఖపట్నం వరకు పొడిగించాల్సిన అవసరముందన్నారు. అమరావతి నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలన పూర్తిస్థాయిలో ప్రారంభమైందని.. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు విజయవాడకు చేరుకునేందుకు వేగవంతమైన రైలు కావాలని కోరారు. హైస్పీడ్ రైలుతో విజయవాడకు ప్రయాణ సమయం తగ్గుతుందని చంద్రబాబు వెల్లడించారు.

## ఆశాదీపం భారత్ : ఐఎంఎఫ్ ఆర్థికవేత్త


**ఢిల్లీ :** ఇప్పుడు సంక్లిష్ట ఆర్థిక పరిస్థితిలో భారతదేశమే ఆశాదీపమని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ముఖ్య ఆర్థికవేత్త మౌరిస్ ఆబ్స్‌ఫెల్డ్ అన్నారు. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పెరిగిపోతున్న నిరర్ధక ఆస్తులు వృద్ధికి సవాల్‌గా మారుతున్నాయని పేర్కొన్నారు. చైనా సైతం వృద్ధి బాటలోనే పయనిస్తున్నా ద్రవోయల్బణం, ఆర్థికలోటు తగ్గుతుండటంతో భారత పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. భారత వృద్ధిరేటు 2016-17లో 7.6 శాతంగా ఉంటుందని గత నెలలో ఐఎమ్ఎఫ్ అంచనా వేసింది. కాగా పన్ను వ్యవస్థలో సంస్కరణలు కొనసాగించాలని, సబ్సిడీలు తగ్గించి మౌలిక, విద్య, వైద్య రంగాల్లో పెట్టుబడుల కోసం మరిన్ని వనరులు కల్పించాలని సూచించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 2014 -15లో 5.43 శాతం (రూ.2.67 లక్షల కోట్లు) నిరర్థక ఆస్తులుండగా 2015-16లో 9.32 శాతం (రూ.4.76 లక్షల కోట్లు పెరిగాయి. దీంతో 13 పీఎస్‌బీలకు రూ.22,915 కోట్ల మూలధనం సమకూరుస్తామని ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ఇక ఎయిర్‌టెల్ ఉచిత ఆఫర్లు

**ముంబై :** రిలయన్స్ జియో సిమ్‌ల క్రేజ్ ఇంకా తగ్గకపోవడంతో మిగిలిన టెలికాం కంపెనీలు దిగిరాక తప్పడం లేదు. ఆసియాలోనే అతిపెద్ద టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ కూడా తాజాగా ఆఫర్లు ప్రకటించింది. మూడు నెలల పాటు అన్‌లిమిటెడ్ డేటాను ఉచితంగా ఇస్తున్నట్లు వెల్లడించింది. తొలుత ప్రిపెయిడ్ కస్టమర్లతో మొదలెట్టి తర్వాత దీనిని పోస్ట్‌పెయిడ్ కస్టమర్లకు విస్తరించనున్నట్లు సమాచారం ఇందుకోసం వినియోగదారులు ఎయిర్‌టెల్ క్లౌడ్, ఎయిర్‌టెల్ డైలర్ అనే రెండు ఎయిర్‌టెల్ యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎయిర్‌టెల్‌క్లౌడ్ 2 జీబీ ఉచిత క్లౌడ్ స్టోరేజ్, బ్యాకప్ ఇస్తుంది. ఎయిర్‌టెల్ డైలర్‌ఎయిర్‌టెల్ నుంచి ఎయిటెల్‌కి 50 నిమిషాల పాటు ఉచిత కాల్ ఆఫర్ ఇస్తోంది. ఎయిర్‌టెల్ ఉచిత ఆఫర్ ప్రకటన బాగానే ఉన్నా జియోతో పోలిస్తే ఇది తేలిపోతోందని వినియోగదారులు అంటున్నారు.

## ప్రయాణికుడి జేబుకు ఆర్టీసీ చిల్లు

**రాజధాని ప్రతినిధి - మంగళగిరి :** ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు సంస్థలకు ధీటుగా ఆర్టీసీ కూడా ప్రయాణీకుల జేబులను గుల్ల చేస్తోంది. మంగళగిరి నుంచి హైదరాబాద్ ఛార్జి ఏకంగా రూ.212 పెంచింది. సాధారణ రోజుల్లో రూ.413 ఉన్న హైదరాబాద్ టిక్కెట్ ధరను ఏకంగా రూ.625కి పెంచారు. ఈ పెంపుదల డిమాండ్ లేకపోయినా దీపావళి వరకు కొనసాగించటానికి నిర్ణయించారు. ప్రత్యేక బస్సుల పేరుతో కాలం చెల్లిన బస్సులను వినియోగిస్తూ ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేయటాన్ని ప్రయాణికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

# ఆటో ఎక్కిన ధీరవనితలు

**టా**క్సీ ఫ్యాబ్రిక్ అనే సంస్థ ముంబై,ఢిల్లీ, నగరాల్లో ఉన్న ఆటోలు, టాక్సీలకు వివిధ డిజైన్లతో కొత్త రూపురేఖలను తీసుకొస్తోంది. ఆ నగరాల్లోఉండే డిజైనర్లతో ఈ పనులుచేయిస్తుంది. వీరంతా వాహనాల్లో సీట్లకు, పై కప్పును అందంగా రూపొందిస్తుంటారు. అటువంటి వాళ్ళల్లో కృత్తిక ఒకరు. గుంటూరు జిల్లాకు చెందిన కృత్తిక ఇక్కడే ప్రాథమికి విద్యను అభ్యసించింది. ఉన్నత విద్యనభ్యసించేందుకు ఢిల్లీ వెళ్లి గ్రాఫిక్ డిజైన్‌లో మంచినైపుణ్యం సంపాదించింది. దీనితోపాటు చిత్రకళలోనూ చక్కటి ప్రవేశం ఉన్న కృత్తిక టాక్సీ ఫ్యాబ్రిక్‌సంస్థలో చేరింది. తన తోటి డిజైనర్లలా కాకుండా కొత్తగా ఆలోచించింది. దేశం కోసం కావొచ్చు. మహిళా సాధికారతకోసం కావొచ్చు ఇలా ఎంతో మంది మహిళలు చేసిన పోరాటాలకు సంబంధించిన చరిత్ర అంతగా బయటకు తెలియదు. కనిపించదు. కనీసం విందామన్నా ఆ అవకాశాలు కనిపించవు. గొప్పగొప్పగా మహిళలు సాధించిన విజయాలనూ కనీసం స్మరించుకోలేని స్థితి. ఇవన్నీ కృత్తికను కదిలించాయి. ఇలాంటి చరిత్రగల వీరనారీమణుల ధైర్యసాహసాలు, పోరాటాల గురించి మహిళా లోకానికి వివరించాలనుకుంది. అందుకు ఆటోలే చక్కటి సాధకమార్గమని భావించింది.

**ఆటోల ద్వారా అవగాహన**

తన ఆలోచనకు కార్యరూపం ఇవ్వడానికి ఠాకూర్ అనే ఆటో డ్రైవర్ని కృత్తిక ఎంచుకుంది. ఆ మహిళల ఫొటోలు చూసి వాళ్ల గురించి తెలుసుకున్నారు. వాళ్లంతా ఎంతో ధైర్యవంతులు. సమాజంలో శక్తిమంతమైన మహిళలు. వాళ్లను ఎవరూ గుర్తుంచుకోవడంలేదు, కనీసం స్మరించుకోవడంలేదు" అని వారి చరిత్రను పూర్తిగా వివరించింది కృత్తిక. ఢిల్లీలోని మానస్ ఫౌండేషన్‌కు చెందిన ఠాకూర్ నాలుగేళ్లుగా ఆటో నడుపుతున్నాడు. డ్రైవర్ సీటుతోపాటు ప్రయాణీకులు కూర్చుండేసీట్లు, పక్క భాగాలకు వేసే సీట్లన్నీ సావిత్రీబాయి పూలే, ఇరోమ్ షర్మిల, వంటి వారి చిత్రాలు రూపుదిద్దుకున్నాయి. ఆ చిత్రాలకు పక్కన వాళ్లు చేసిన పోరాటాలకు సంబంధించిన సమాచారాన్ని ముద్రించారు. ఆటో ఎక్కిన ప్రయాణీకులు వాటిని చదవడం మొదలుపెట్టారు. కొంతమంది ఠాకూర్‌ను వారి గురించి అడిగేవారు. వాళ్లంతా కేరళ,చత్తీస్‌గడ్,మణిపూర్ రాష్ట్రాలకు చెందిన మహిళలు. ఈ మహిళలు గురించి తెలియచేయడం ఎంతో ఆనందంగా ఉందంటున్నారు ఠాకూర్. మహిళా నాయకురాళ్ల గురించేకాక మహిళల సంక్షేమం కోసం పనిచేస్తున్న పెంబిళ్లె ఒరుమై(మహిళా ఐక్యత) సంస్థతోపాటు, బుందేల్‌ఖండ్ కేంద్రంగా ప్రచురితమవుతున్న కబర్‌లహరియా వార్తా పత్రికకు కృత్తిక తన ప్రాజెక్టులో స్థానం కల్పించింది.






## ఐదుగురి గురించి

**మ**ణిపూర్‌కు చెందిన ఇరోమ్ షర్మిల సైన్యానికి ఉన్న ప్రత్యేకాధికారాలను రద్దు చేయాలని గృహనిర్బంధంలోనే దీక్ష కొనసాగించారు.

సోనీసోరి,చత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ జిల్లా సమేలి గ్రామంలో గిరిజన పాఠశాలలో ఉపాధ్యాయురాలు. మావోయిస్టుకు సహకరిస్తుందని పోలీసులు ఆమెను అరెస్టు చేసి, లైంగికంగా వేధించారు. గిరిజనులపై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా సోనీసోరీ జైలు నుంచి విడుదలైన తర్వాత పోరాటం చేశారు. 2014లో ఆమ్ ఆద్మీపార్టీ తరపున బస్తర్ నియోజకవర్గం నుంచి పోటీచేసి, ఓటమి పాలయ్యారు.

మహిళా విద్యపై నిషేధం ఉన్న పందొమ్మిదోశతాబ్దంలో కట్టుబాట్లను తెంచుకుని,పుస్తకం పట్టుకున్నారు. సావిత్రీబాయి పూలే. సామాజిక సంస్కరణల కోసం భర్త జ్యోతిరావు పూలేతో కలిసి ఉద్యమబాట పట్టారు.

కేరళలోని దళిత మహిళా ఆటోడ్రైవర్ చిత్రలేఖ. నర్సింగ్ పూర్తిచేసిన ఆమె బ్యాంకు నుంచి రుణం తీసుకుని ఆటో కొనుగోలు చేశారు. దానిపై వచ్చిన సంపాదనతో కుటుంబాన్ని పోషిస్తోంది. కన్నూర్ జిల్లాలోని పయ్యనూరులో ఆటో యూనియన్ నుంచి ఆమెకు వేధింపులు ఎదురయ్యాయి. పట్టణంలో ఆటో నడపొద్దని, స్టాండ్‌లో ఆపొద్దని ఆంక్షలు విధించారు సంఘ నాయకుల, ప్రయాణీకుల ఎదుట ఆమెనుఅవమానించేవారు. దీనికి వ్యతిరేకంగా చిత్రలేఖ కన్నూర్‌జిల్లా కలెక్టరేట్ ఎదుట నూట ఇరవైరెండు రోజులపాటు ధర్నాతో అప్పటి ముఖ్యమంత్రి ఉమెన్‌చాందీ దిగొచ్చారు.

రాజస్థాన్‌లోని భతేరి గ్రామంలో భన్వరీదేవి బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడమేకాకుండా ప్రజల్లోచైతన్యం తీసుకొచ్చారు.

# మన కోసం

## జనరల్ స్టోర్స్

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మీ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |

## రియల్ ఎస్టేట్

| | | | |
|---|---|---|---|
| శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |

## సెలూన్ షాప్

| | | | |
|---|---|---|---|
| స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 9440307123 |
| వెస్ట్రన్‌లుక్ | పెనుమాక | గోపి | 9908183377 |

## రెస్టారెంట్స్

| | | | |
|---|---|---|---|
| గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| బిర్యానిస్ | విజయవాడ | ------- | 7032202222 |
| శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మీ,గణపతి | 9948462515 |
| అతిధి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |

## జ్యూయలర్స్

| | | | |
|---|---|---|---|
| లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |

## షాప్స్

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| సి .ఓ వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | వెంకట పున్నారావు | 08645-244484 |
| ఓ.కె.టైలర్స్ | తుళ్ళూరు | వెంకటేశ్వరరావు | |
| చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాల . ఖాజ | 9441275466 |
| అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |

## ట్రేడర్స్

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 9908073516 |

## ఎలక్ట్రికల్ వర్క్

| | | | |
|---|---|---|---|
| ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |

# ఏపీ బాధ్యత కేంద్రానిదే

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** రాష్ట్ర విభజన వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ అన్నారు. విజయవాడ గవర్నర్‌పేటలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ (ఐఎంఏ)లో లోక్‌సత్తా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ భవిష్యత్తు కార్యక్రమం, ప్రణాళిక గురించి చర్చించారు. అనంతరం ఏర్పాట్లు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విభజన వల్ల నష్ట పోయిన ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరాన్ని మొట్టమొదటిగా తెరపైకి తెచ్చింది లోక్‌సత్తానే అన్నారు. అనవసర వాటిపై కోట్లాది రూపాయాలు తగలేస్తూ దుబారా ఎక్కువగా ఉందని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు హైదరాబాద్ నగరం ద్వారా రూ.13 వేల కోట్లు మిగులు ఆదాయం వచ్చేదని, దాన్ని 23 జిల్లాలు పంచుకునేవని అన్నారు. విభజనతో ఏపీకి దీనిలో వాటా రావడం లేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టును ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా ఏపీ సస్యశ్యామల మౌతుందని అన్నారు. విభజన వల్ల ఏపీకి వచ్చిన రెవెన్యూలోటును పూర్తిగా కేంద్రమే భరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ అంకెల ప్రకారం రెవెన్యూ లోటు రూ.22,100 కోట్లుగా నిర్ధారించాలని దీన్ని కేంద్రం భరించాలన్నారు. ఒకవైపు దుగ్గరాజపట్నం పోర్టును ఏర్పాటు చేస్తూనే మరోవైపు కాకినాడ-కృష్ణపట్నం మధ్య ఉన్న 450 కి.మీ.తీరప్రాంతంలో ఎక్కడైనా మరో పోర్టు ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని సూచించారు. దీనికి రామాయపట్నం పూర్తిగా అనుకులంగా ఉంటుందని నిపుణులు తేల్చారని, అది నిర్మిస్తే కృష్ణా, గుంటూరు జిల్లాల అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. వెనుకబడిన జిల్లాలకు పన్ను రాయితీలు ఇచ్చారని, ఈ రాయితీలు ఇంకా పెంచడంతో పాటు ట్యాక్స్ సెలవు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రానికి కస్టమ్స్ డ్యూటీలలో కూడా మినహాయింపులు ఇవ్వాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ముద్రరుణాల విషయంలోనూ మన రాష్ట్రం వెనుకబడి ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా 4.6 కోట్లమందికి రూ. 1.72 లక్షల కోట్లు ముద్ర రుణాలు ఇస్తే ఏపీలో రూ.5790 కోట్లు రుణంగా ఇచ్చారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా తీవ్ర నిర్లక్ష్యానికి గురౌతున్నాయని, విద్యాప్రమాణాలు అధ్వానంగా ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో లోక్‌సత్తా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, భీశెట్టి బాబ్జి, చెన్నుపాటి వజీర్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.


జయప్రకాష్ నారాయణ

# హోటల్ ఐలాపురంలో బిర్యానీ ఫెస్టివల్

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** దసరా, దీపావళి పండుగల సందర్భంగా ఉత్తర, దక్షిణ భారతదేశ సరికొత్త రుచులను పరిచయం చేస్తూ భోజన ప్రియుల కోసం హోటల్ ఐలాపురంలో కుండ బిర్యానీ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్నట్లు హోటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఐలాపురం రాజా తెలిపారు. గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజా మాట్లాడుతూ రాజధానిగా సరికొత్త రూపం ధరించడంతో పాటు ఈ ఏడాది అమరావతి షాపింగ్‌కు వచ్చే అతిథులను ఆకర్షించడానికి బిర్యానీ ఫెస్టివల్‌ను అత్యంత రుచికరంగా, ఆకర్షణీయంగా రూపొందించినట్లు తెలిపారు. వెజ్, నాన్‌వెజ్ బిర్యానీలను అందిస్తున్నట్లు చెప్పారు. కీమా, పంజాబీ మటన్‌లతో పాటు బిందు పంజాబి బిర్యాని, ప్రాన్స్ స్పెషల్ ఐటమ్స్‌గా అత్యంత రుచికరంగా అందిస్తున్నామన్నారు. ఉత్తర, దక్షిణ భారతీయ రుచులను ఈ బిర్యానీ ఫెస్టివల్‌లో ప్రత్యేకంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ ఫెస్టివల్ మరో ప్రత్యేకత 'ఐలాపురం కుండ బిర్యానీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నదని రాజా అన్నారు. ఈ బిర్యానీ ఫెస్టివల్ దీపావళి వరకు జరుగుతుందని పేర్కొన్నారు.


## మానసిక వైకల్యం వ్యాధి కాదు.. లోపం మాత్రమే

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** మానసిక వికాసం లేని వారిపై జాలి పడకుండా వారి లోపాలను సరి జేసి సమాజంలో వారు జీవించగలరని భరోసా కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రపంచ మానసిక, ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమాన్‌పేటలోని టీవీ భవన్‌లో ఫోరం ఫర్ చైల్డ్‌రైట్స్ ఏపీ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఛైల్డ్ సైకాలజిస్ట్ డాక్టర్ ఇండ్ల విశాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి దశాబ్ధానికి జనాభాలో మానసిక ఆరోగ్యం సన్నగిల్లుతుందని అది రోజు రోజుకు పెచ్చరిల్లడంతో అనేక నేర ప్రవృత్తులు, అత్మహత్యలు, ఒత్తిడి, డిప్రెషన్ వంటి వాటికిలోనై మానసికంగా కృంగిపోతున్నారని తెలిపారు. చిన్నపిల్లల్లో మానసిక రుగ్మతలను రూపుమాపడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారిని ఆప్యాయంగా చేరదీస్తే వాటి నుండి బయట పడటానికి ఎంతో అవకాశముందని తెలిపారు. మానసిక రుగ్మతల నుండి బయట పడటానికి యోగా, ధ్యానం, సాత్విక ఆహారం వంటి అలవాట్లు చేసుకోవాలని కోరారు. మానసిక వికలాంగత వ్యాధి కాదని, మానసిక ఎదుగుదలలో లోపాలు మాత్రమేనని వారికి సరియైన శిక్షణ ఇచ్చి సమాజంలో కలపడానికే తాము కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ పర్వతనేని కృష్ణమోహన్, డాక్టర్ మాధవి, డాక్టర్ లలిత, చేయూత సంస్థ ప్రిన్సిపల్ డాక్టర్ టి.కృష్ణకుమారి ఏపి కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ అధ్యక్షులు డాక్టర్ టిఎస్.రావు, ఉపాధ్యక్షులు డాక్టర్ శంకర్ రావు, రవిభార్గవ్, కె.శంకరరావు, కిలారు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏర్పాట్లపై సీఎం సమీక్ష

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** తిరుపతిలో జనవరి 3వ తేదీ నుండి జరగనున్న ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన రాత్రి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆవరణలో, వెలుపల అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. ప్లేగ్రౌండ్‌ను అభివృద్ధి చేయడంతోపాటు వీధిదీపాలు, రహదారులను మెరుగు పరచాలన్నారు. రహదారులకు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలను నాటాలన్నారు.

ఇందులో విద్యార్థులను భాగస్వాములు చేయాలని సూచించారు. ఏర్పాట్లుకు సంబంధించి ప్రతిపాదనలను తయారుచేసి వారంలోగా పనులను ప్రారంభించాలన్నారు. సదస్సు ఏర్పాట్లపై త్వరలోనే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీటీడీ ఈవోతోపాటు సంబంధిత ముఖ్య శాఖాధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.5 నుండి రూ.10 కోట్లను విడుదల చేయాల్సిందిగా చిత్తూరుజిల్లా కలెక్టర్ సిద్దార్థజైన్‌ను సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రి నారాయణ, సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర, ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# తక్షణం న్యాయం చేయండి

- అగ్రిగోల్డ్ బాధితుల రోడ్ల దిగ్బంధం
- విజయవాడలో ముప్పాళ్ల సహా వందలాది మంది అరెస్టు

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** కోట్లాది రూపాయలు డిపాజిట్ చేసి మోసపోయిన అగ్రిగోల్డ్ కస్టమర్స్‌కు, ఏజెంట్స్‌కు తక్షణమే న్యాయం చేయాలని, ఆ సంస్థ ఆస్తుల్ని స్వాధీనం చేసుకుని బాధితులకు చెల్లించడంతోపాటు డైరెక్టర్లను, బినామీలను అరెస్టు చేయాలని డిమాండు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర రహదారులపై దిగ్బంధన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని ప్రధాన రహదారులపై వందల, వేల సంఖ్యలో బాధితులు బైఠాయించి, ఆ సంస్థ యాజమాన్యానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వాహన రాకపోకలను స్తంభింపజేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, బాధితులకు మధ్య పెద్ద ఎత్తున తోపులాట, వాగ్యుద్ధాలు జరిగాయి. బాధితులను ఎక్కడికక్కడే అరెస్ట్ చేసి, ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. విజయవాడ రామవరప్పాడు రింగ్‌సెంటర్‌లో జాతీయ రహదారిపై అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు నేతృత్వంలో పెద్ద సంఖ్యలో బాధితులు, సీపీఐ ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు రాస్తారోకో ఆందోళన నిర్వహించారు. పెద్దఎత్తున నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించడానికి కార్యకర్తలు ఉద్యుక్తుల వుతుండగానే పోలీసులు పెద్ద పెద్ద సైలాన్ తాళ్ళతో వారిని అడ్డగించారు. అయినా బాధితులు వారిని నెట్టుకుంటూ ముందుకు వెళ్ళారు. ఈ సందర్భంగా బాధితులకు, పోలీసులకు మధ్య తోపులాట, వాగ్యుద్ధం జరిగింది. దీంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు అడ్డుపడడంతో ఆందోళనకారులు గ్రూపులుగా విడిపోయి రహదారులకు అడ్డంగా నిలబడి వాహనాల రాకపోకలను స్తంభింపజేశారు. పోలీసులు వారందరినీ చెల్లాచెదురు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళా ఏజెంట్లు, బాధితులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గంట సేపటికిపైగా జరిగిన ఈ ఆందోళన అనంతరం పోలీసులు ముప్పాళ్ల నాగేశ్వరరావు సహావందలాది మంది ఆందోళనకారులను బలవంతంగా వాహనాల్లో ఎక్కించి, కొందర్ని మాచవరం, మరికొందర్ని పెనుమలూరు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ తాము డిపాజిట్ చేసిన సొమ్ము ఇప్పించాలని డిమాండు చేస్తూ రోడ్డెక్కిన బాధితులను పోలీసులు అడ్డగించి, అక్రమంగా అరెస్ట్‌లకు పాల్పడడం అత్యంత దుర్మార్గమన్నారు. ప్రజల నుండి కోట్ల రూపాయలు దండుకుని, బోర్డు తిప్పేసి, ఆ సొమ్ముతో విదేశాల్లో వ్యాపారులు చేస్తున్న అవ్వా వెంకట రామారావు కుటుంబ సభ్యుల్ని, డైరెక్టర్లను అరెస్ట్ చేయకుండా ఆర్థిక దోపిడీకి గురైన బాధితుల్ని అరెస్టు చేయడం చంద్రబాబు అప్రజాస్వామిక, నియంతృత్వపాలనకు అద్దం పడుతోందన్నారు. వేల కోట్లు దోచేసిన అగ్రి సంస్థ 8 మంది డైరెక్టర్లు ఆ సొమ్మును బినామి పేర్లతో మార్చి, వ్యాపారం చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికి దాదాపు వంద మంది ఏజెంట్లు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఈ ప్రభుత్వం ఆ సంస్థ 8 మంది డైరెక్టర్ల పక్షాన నిలుస్తుందా? లక్షలాది మంది బాధితులపక్షాన నిలుస్తుందా చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించాలి, బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మహిళా సమాఖ్యరాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.దుర్గాభవాని, జిల్లా కార్యదర్శి పమిడిముక్కల రాణి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.చంద్రానాయక్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ అప్సర్, జిల్లా అధ్యక్షులు మోతుకూరి అరుణ్‌కుమార్ ప్రధాన కార్యదర్శి పటమట నరేష్, ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షెహన్‌షా సుమారు 300 మంది పైగా బాధిత మహిళలున్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వసజ, నగర పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


విజయవాడలో ముప్పాళ్లను అరెస్టు చేస్తున్న పోలీసులు

**అరెస్టయిన వారిని పరామర్శించిన వామపక్ష నేతలు**

మాచవరం, పెనుమలూరు పోలీస్ స్టేషన్లలో కార్యకర్తలను సాయంత్రం వరకూ ఉంచినప్పటికీ, కనీసం మధ్యాహ్న భోజనం సదుపాయాలను కూడా పోలీసులు కల్పించలేదు. ముప్పాళ్ల నాగేశ్వరరావు పెనుమలూరు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి, అరటివళ్ళు కొనుగోలు చేసి పోలీసుల వైఖరికి నిరసన తెలిపారు. అరెస్టుల విషయం తెలిసిన వెంటనే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి పీవీ సుందరరామరాజు తదితరులు పోలీస్‌స్టేషకు వెళ్ళి అరెస్ట్‌యిన వారిని పరామర్శించి, అగ్రిగోల్డ్ బాధితులకు సంఘీభావం తెలిపారు.

## బాబూ.. ఐపీ దిశగా వద్దు

**తులసిరెడ్డి**

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని ఐపీ దిశగా తీసుకెళ్లడం దురదృష్టకరమని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు తులసిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రరత్నభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగోలేదని, అతికష్టంపై బండిని లాగుతున్నామని రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు చెప్పడాన్ని బట్టి రాష్ట్రంలో ఆర్థిక క్రమశిక్షణారాహిత్యం రాజ్యమేలుతోందన్నారు. కేంద్రం నుండి రావలసిన నిధులను రాబట్టుకోలేకపోవడం, ఆశించిన అంచనాల మేరకు రెవెన్యూ వసూళ్లు లేకపోవడం, బడ్జెట్ అంచనాలకు మించి వ్యయం చేయడం, దుబారా ఖర్చులన్నీ కలిపి రాష్ట్ర ఆర్థిక దుస్థితికి కారణమన్నారు. విభజన చట్టంలో సెక్షన 46, సబ్‌సెక్షన్ (2) ప్రకారం 2014-15 సంవత్సరంలో రాష్ట్ర రెవెన్యూలోటు రూ. 14000 కోట్లను కేంద్రం నుండి రాబట్టుకోవాల్సి ఉండగా కేవలం రూ.3980 కోట్లను మాత్రమే కేంద్రం ఇచ్చిందన్నారు. ఇది చంద్రబాబు చేతకానితనానికి నిదర్శనమన్నారు. ఈ ఏడాది తొలి ఆరునెలల్లో రెవెన్యూ వసూళ్లు రూ.58,912 కోట్లు కాగా ఖర్చు రూ.65,15 కోట్లుగా ఉండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రధాని మోడీతో ఉద్దండరాయునిపాలెంలో శాశ్వత సచివాలయానికి శంకుస్థాపన చేయించి తాత్కాలిక సచివాలయాన్ని వెలగపూడిలో రూ. 500 కోట్లతో నిర్మించడం బాబు దుబారాకు పరాకాష్టగా నిలుస్తుందన్నారు. విదేశీ యాత్రలతోపాటు శంకుస్థాపనలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, రంజాన్‌తోఫా, క్రిస్మస్ కానుకల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ రాష్ట్రాన్ని దివాళా వైపు నడిపిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా దుబారాను తగ్గించుకొని కేంద్రం నుండి రావలసిన నిధులను రాబట్టి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని చంద్రబాబుకు కాంగ్రెస్ తరపున తులసిరెడ్డి సూచించారు.



స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

## 12 రాశుల ఫలితాలు అక్టోబరు 16- ఆగస్టు 22

**మేషరాశి :** 07సం॥ నుండి 13 సం॥ వయస్సు వారికి అదృష్టం,లాటరీ యెగంలా ప్రతి విషయం జరుగుతుందని హస్తకళ, సంగీతం,సాహిత్యం,నృత్య కళలందు ఆసక్తి అభివృద్ధి ప్రేమ, వివాహాది శుభకార్యాలకు అవకాశం అంతర్గిత: అనవసరమైన శుభకార్యాలు వల్ల స్త్రీల వల్ల లాభాలు పొందుతారు. మొత్తం మీద సంతృప్తి చెందుతారు. సంతానం విషయాలలో ఆసక్తి ఏర్పాటు చేస్తారు.

**వృషభరాశి :** 13 సం॥ నుండి 20సం॥ వయస్సు వారికి వివాహాది శుభకార్యాలు జరుగును. ప్రేమ పరిచయాలు దైవభక్తి క్రియలు చేయుదురు. ఆర్థిక పరంగా లోటు భార్య/ భర్తతో ఒక్కరికి అనేక మానసిక టెంక్షన్స్, బలహీనం చికాకులు నవగ్రహ దోషాలు శాంతులు చేయుట మంచిది. ప్రతి విషయం అష్టకష్టంతో సమస్యలుతో పూర్తి చేయుదురు. కావలసినంత వరకు ధనప్రాప్తి లభించును.

**మిధునరాశి :** 20 సం॥ నుండి 26 సం॥ వయస్సు వారికి ప్రతి విషయం ఊహాశక్తితో గమనించి సర్వసుఖములు అనుభవింతురు. కావలసినంత వరకు ధనప్రాప్తి లభించును. సంతానం అభివృద్ధి కోసం అలోచనలు చేయుదురు. ప్రేమ వివాహాది శుభకార్యాలు జరుగుటకు అవకాశం అనుకోకుండా ప్రతి సంఘటనకు అవకాశం ఉండును. తండ్రి, ఆస్తి, అరోగ్య సమస్యలు ఉండును. సోదరుల వల్ల టెంక్షన్స్.

**కర్కాటక రాశి:** 27సం॥ నుండి 32 సం॥ వయస్సు వారికి ప్రతి విషయం దైర్యం సాహసంతో ప్రకటించి జీవింతురు. వివాహాది శుభకార్యాలు అనుకోకుండా జరుగును. సంతానం ప్రేమ వివాహాది శుభకార్యాలకు అవకాశం అనేక మానసిక టెంక్షన్స్ కుటుంబ వ్యవస్థ అనుభవింతురు ఎప్పుడు ఎలా విధి జరుగుతుందో గమనించలేని పరిస్థితి ఎవరికి వారు అంతర్గిత: సంతృప్తి వ్యక్తపరిచి జీవింతురు.

**సింహరాశి:** 33సం॥ నుండి 39 సం॥ వయస్సు వారికి దినదినాభివృద్ధి లాభములు నిదానంగా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి ప్రతి విషయం వృత్తి ఉద్యోగులందు మెండిగా పట్టుదలతో సాధించుతారు. జేష్ఠ సోదర,సోదరీమణుల గురించి అలోచనలు చేయుదురు సంతానం సమస్యలు ఉండును. ఉదరం, పొత్తికడుపు అనారోగ్యం ఆర్థిక సమస్యలు అప్పులు చేయుట జరుగుటకు అవకాశం.

**కన్యరాశి:** 40సం॥ నుండి 45 సం॥ రాల వయస్సువారికి ఆర్థిక రంగం ప్రతి ఒక్కరితోను వృత్తి, ఉద్యోగాలందు వ్యాపార స్థానంలో అనేక జీవితానుభవాలు,పోరాటంతో గమనం ఉండును.బంధు,మిత్ర,సపరివారంతో అనేక చికాకులు ఆటంకాలు ఉంటాయి. సంతానం విషయంలో ఆందోళన,ఆతురత పొందుదురు. కష్టానికి తగ్గ ఫలితాలు కన్పించ ప్రపంచంలో దు:ఖాలు అనుభవించేవారు ఇక్కడే ఉన్నారా?.

**తులారాశి :** 46సం॥ నుండి 52 సం॥ రాల వయస్సు వారికి ప్రేమ వివాహాది దినదినాభివృద్ధి నిల్వధనం, దైవభక్తి క్రియలు ప్రతి విషయం అడిగి తెలుసుకోని ధనం ఖర్చు చేయుదురు. కావలసినంత వరకు ధనప్రాప్తి లభించును. సంబంధ బాంధవ్యయాలు బంధుమిత్రుల సపరివారం అందరు వివాహాది శుభకార్యాలు జరుగును. అప్పుడప్పుడు కొద్దిగా ఆటంకాలు టెంక్షన్స్ ఆందోళనలు ఉండును.

**వృశ్చికరాశి :** 53 సం॥ నుండి 58 సం॥రాల వయస్సు వారికి ప్రేమ వివాహాది శుభకార్యాలు దినదినాభివృద్ధి ఉండను. వృత్తి ఉద్యోగములందు అభివృద్ధి తల్లి, గృహ, వాహన, సర్వసుఖములందు సమస్యలు అనారోగ్యం ఉండవచ్చు. అనేక టెంక్షన్స్‌తో జీవన గమన అభివృద్ధి ఉండును. చిత్ర విచిత్ర విన్యాసాలుగా చుట్టు ఉన్న పరివారం అనుభూతిలోక జ్ఞానం పొందుదురు.

**ధనస్సురాశి :** 59 సం॥ నుండి 65 సం॥రాల వయస్సు వారికి దైర్య సాహసాలు ప్రకటించుదురు. వృత్తి ఉద్యోగములందు అభివృద్ధి ప్రేమ వివాహాది శుభకార్యాలు జరుగుట తల్లి, తండ్రులు, ఆస్తి పాస్తులు సమస్యలు ఉండును. భార్య/ భర్తలలో ఒక్కరు లోపాలు వల్ల కోల్పోవుటకు అవకాశం జాగ్రత్తలు పాటించుట మంచిది. అంతర్గిత: సమస్యలు వ్యక్తిమవుతాయి. ఆర్థిక సమస్యలు ఉంటాయి.

**మకరరాశి :** 66 సం॥ నుండి 72 సం॥రాల వయస్సు వారికి ఆందోళన, ఆతురతతోపాటు,అనాలోచితం శారీరక మానసిక బలహీనతలు అనారోగ్యం,బంధు, మిత్ర,సపరివారం , సమస్యలు సోదరీ,సోదరీమణులు సమస్యలు జీవితమే సమస్యలవలయాలతో ఉన్నట్లు కన్పించుట అంతర్గిత: బహిర్గత: బలహీనతలు అందరు ఆస్తి ఐశ్వర్యములపై దృష్టి సారించుట ధనమే మూలం జగ్రత్తుగా కన్పించుట.

**కుంభరాశి:** 73 సం॥ నుండి 78సం॥రాల వయస్సు వారికి అనేక మానసిక టెంక్షన్స్‌తో వృత్తి ఉద్యోగములందు వ్యాపారాదులందు ద్వారా వివాహాదిశుభకార్యాలు జరుగుట. అందరివల్ల నిదానంగా దినదినాభివృద్ధి లభించును.కుటుంబనకు కావలసినంత వరకు ధనప్రాప్తి లభించుట. స్త్రీల యోగం అదృష్ట వల్ల అంతా శుభము కలుగును. పురుషులకు జీవితానుభవాలు పొందుదురు.

**మీనరాశి :** 0 నుండి 6సం॥ రాల వయస్సు వారికి వివాహాది శుభకార్యాలు జరుగుట. తల్లి, ఉద్యోగ, వృత్తి, వ్యవహారా వ్యాపార లావాదేవీలందు భార్య/భర్తలలో ఒక్కరు బలహీనవంతులు (భర్త) భార్య,ధైర్య సాహసాలు ప్రకటించుదురు. అంతర్గిత: అత్త,స్త్రీలు, అప్త అవమాన భంగములు పొందుదురు.అంతర్గిత:,దైవభక్తి,శ్రద్ధలు నిల్వధనం,దానధర్మములతో సంతృప్తి చెందుతారు.

# పొట్టకు విశ్రాంతి ఎందుకు ఇవ్వాలి?

ఆరోగ్యం

మన శరీరంలో 24 గం॥లూ ఆగకుండా పనిచేసే అవయవాలు కొన్ని అయితే, మరికొన్ని అవయవాలు 12 గం॥ల పాటు పని చేస్తే 12 గంటల పాటు పూర్తి విశ్రాంతిని తీసుకునేట్లు నిర్మించబడ్డాయి. ఉదా॥కు కండరాలు, నరాలు, ఎముకలు మొదలైనవి 24 గం॥లు పని చెయ్యడానికి పుట్టలేదని అందరికీ తెలుసు. పగలు బాగా పని చేసినప్పటికీ రాత్రి వేళల్లో పూర్తి విశ్రాంతినిస్తే కండరాలు, నరాలు ఆ అలసటను పూర్తిగా పోగొట్టుకుని తిరిగి బలాన్ని పుంజుకుని ఉదయానికి మంచి శక్తితో మరలా పనిచేయగలిగేట్లు మారుతున్నాయి. విశ్రాంతి ఇవ్వవలసిన కండరాలకు, నరాలకు విశ్రాంతినివ్వకుండా పెళ్ళిళ్ళ సందర్భాలలో 2,3 రోజులు పగలు, రాత్రి అనే భేదం లేకుండా పని చేయడం వల్ల బాగా నీరసంగా అనిపించడంతో పెళ్ళి పనులు పూర్తయ్యాక 2,3 రోజులు ఎక్కువగా విశ్రాంతి తీసుకుని ఆ లోపాన్ని సవరించుకుంటున్నారు.


కండరాలు, నరాలు, ఎముకలు వలె 12 గం॥ల పాటే పని చేసి, 12 గం॥లు పూర్తి విశ్రాంతి తీసుకోవలసిన కోరకు చెందిన మరికొన్ని అవయవాలు అయిన పొట్ట, పేగులు, జీర్ణక్రియకు సహకరించే పాంక్రియాస్, కొంత భాగం లివరు మొ॥నవి.కండరాలకు, నరాలకు రాత్రి వేళల్లో విశ్రాంతి నివ్వడం మనకు తెలిసింది. గానీ పొట్టకు, పేగులకు 24 గం॥లు ఆగకుండా పనిపెడుతున్నాము. పొద్దునే 7గం॥లకు బెడ్ కాఫీతో మొదలైన పొట్ట పని, 9గం॥లకు టిఫిన్ రుబ్బే పని, అది పూర్తిగా అరగకుండానే 11,12 గం॥లకు మధ్యన టీ, కాఫీలు, మధ్యాహ్నం 1,2 గం॥లకు భోజనం అదీ అరగకుండానే రాత్రి 9,10 గం॥లకు విందు భోజనాలతో అవుతున్నాము. తినిన వెంటనే నిద్రపోతే అక్కడితో లోడింగ్ అగుతుంది. ఏ సెకండ్ షోకో వెళ్లితే అక్కడో లేదా ఇంటికి వచ్చిన తర్వాతనో మరలా ఇంకో దోసు వేసి మరీ పడుకుంటున్నారు. ఉదయం 7 గం॥లకు జీర్ణాశయం పనిచేయడం మొదలెడితే పూర్తిగా ఖాళి అవ్వడానికి విశ్రాంతి తీసుకోవడానికి తెల్లవారుఝామున 4,5 గం॥లకు పొట్ట పని అవుతున్నది. తెల్లవారురుఝామున 4,5 గం॥లకు నిద్రలో ఉండడం వల్ల ఆ టైములో ఏదొకటి తినడం లేద గానీ, మెలకువ వచ్చిన, లేచినా మళ్ళీ ఇంకా ఏదో ఒకటి వేద్దామనే ఉంటుంది. రోటిలో పిండి రుబ్బేటప్పుడు ఒక వాయి వేసి అదిపూర్తిగా నలిగాక దాన్ని తీసి మరొక వాయివేసి రుబ్బుతారు. అంతేగానీ ఒక వాయ నలగకుండా ఇంకొకవాయ వెయ్యరు. కానీ మన విషయంలో లేచిన దగ్గర్నుండీ పడుకునే వరకూ తిన్నది అరగకుండానే వాయ మీద వయ అలా వేస్తూనే ఉండి పొట్టను చెత్తకుండీలా చేస్తున్నాము. ఇలా 24 గం॥లూ పొట్ట రుబ్బుకోవడమే సరిపోతుంది తప్ప విశ్రాంతి లేదు. రాత్రి 12 గం॥ల పాటు విశ్రాంతి తీసుకోవలసిన పొట్ట విశ్రాంతి లేకపోయే సరికి బలహీనమవుతుంది.

బలహీనమైన పొట్టలో చెడ్డ జూక్ష్మజీవులను, చెడ్డ క్రిములు పొట్ట శుద్ధి చేయలేదు. తద్వారా శరీరానికి రక్షణ సరిగా జరుగదు. దేశ సరిహద్దులలో కాపలా సరిగా లేకపోతే, ఆ శరీరానికి ఎంత ముప్పు ఉందో, పొట్ట బలహీనమైన శరీరానికి అంత ముప్పు తప్పదు. జంతువులు ఏ నీరు పడితే ఆ నీరు తాగినా, ఆహారాన్ని కడుక్కోకుండా తిన్నా వాటికి విరేచనాలు, వాంతులు, అజీర్ణం, వైరస్ జ్వరాలు మొ॥నవి రాకుండా వాటి పొట్ట మరియు లివర్ బలంగా ఉండి కాపాడుతాయి. మనం అన్నీ శుద్ధి చేసుకుని తీసుకున్నా సమస్యలు వస్తున్నాయంటే పొట్ట శక్తిహీనం అవ్వడమే కారణం. పొలాన్ని దున్ని 2,3 నెలలు పాటు ప్రతి సం॥ ఆరకడితే, ఆ నేల బలం పెరిగి తెగుళ్ళు రాకుండా కాపాడి ఎక్కువ దిగుబడిని అందివ్వడం మనందరికీ తెలుసు. కానీ మన పొట్ట విషయంలో ఆరగట్టడం తెలియక పోతే ఎలా? అడుక్కుతినే వారి ప్రేగులు మన కంటే ఎక్కువ బలంగా, ఆరోగ్యంగా ఉండటానికి కారణం వారు ఆకలితో పొట్టని మాడ్చి, తద్వారా ఎక్కువ విశ్రాంతి నివ్వడమే అని చెప్పవచ్చు. తిపూట 12 గం॥ల పాటు పొట్టకు విశ్రాంతినిస్తే, రేపు ఉదయానికి బలాన్ని పుంజుకుని శక్తివంతంగా అరిగించడానికి నేను రెడీ అన్నట్టుగా ఎదురుచూడాలి.అందుకనే, ఆ కొన్ని కూడు అమృతం అంటారు పెద్దలు. ఆకలి లేకుండా తిన్నది విషంగామారుతుంది. రాత్రివేళల్లో 12 గం॥లు విశ్రాంతి నిచ్చిన పొట్టకే ఉదయానికి అసలైన ఆకలి అవుతుంది. ఆకలే అసలు ఆరోగ్యం. వెలుతురున్నవరకే ఆహారాన్నితిని చీకటి పడ్డాక తినకుండా ఆపి మన ధర్మాన్ని మనం నెరవేరిస్తే, రాత్రి వేళల్లో పొట్ట తన ధర్మాన్ని తాను నెరవేస్తుంది. ఎప్పుడు చేయవలసిన పనిని అప్పుడే చేయడం అన్ని విధాలా శ్రేయస్కరం కదా!



డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

## శ్రీవాసవీ అమ్మవారికి కరెన్సీ నోట్లతో అలంకరణ





**(రూ.1000, రూ500, రూ.100, రూ.50, రూ. 20, రూ.10, రూ.5 నోట్లతో పుష్పాలు, దండలుగా, తోరణాలు**

**రాజధాని న్యూస్(కోనసీమ ప్రతినిధి) :** అమలాపురం పట్టణం మెయిన్‌రోడ్డులో కొలువుతీరియున్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని రూ.కోటి 53లక్షల కరెన్సీ నోట్లతో అలంకరించారు. మహాలక్ష్మి అలంకరణ రోజు అమ్మవారి మండపం గోడలకు రూ.వెయ్యి, రూ500, రూ.100, రూ.50, రూ. 20, రూ.10, రూ.5 నోట్లతో పుష్పాలు, దండలుగా, తోరణాలుగా మలచి అలంకరించారు. వాసవీ కన్యకాపరమేశ్వరి, ఆర్యవైశ్య సంఘ, వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు చేశారు. కరెన్సీ నోట్లతో అలంకరించిన అమ్మవారిని అధిక సంఖ్యలో భక్త జనావళి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉపముఖ్యమంత్రి హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, హైకోర్టు న్యాయమూర్తి ఎంఎస్ఎన్.మూర్తి, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఆర్డీవొ జి.గణేష్‌కుమార్, మాజీ మంత్రి వైఎస్సార్ సిపి సభ్యులు పి. విశ్వరూప్, వైఎస్సార్ సిపి పిజిసి కె. చిట్టబ్బాయి, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.మోహన్ శ్రీవాసవీ అమ్మవారిని దర్శించుకున్నారు.

## రాజధానిలో అదనపు పోలీసు బలగాలు

**రాజధానిప్రతినిధి,తుళ్లూరు :** రాజధాని ప్రాంతంలో అదనపు పోలీసు బలగాలను తరలించేందుకు ప్రభుత్వం కసరత్తు జరుపుతోంది. వెలగపూడి తాత్కాలిక సచివాలయం నుంచి ప్రభుత్వ పాలన జరుగుతుండడంతో శాంతి భద్రతల అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది.రాజధానిలో అదనపు బలగాలను తరలించాలన్నా ప్రతిపాదనను పోలీసుశాఖ సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతోంది.డిజిపి ఎన్.సాంబశివరావు మంగళగిరిలో నిర్మిస్తున్న డిజిపి కార్యాలయ భవనాలను పరిశీలించిన అనంతరం అదనపు బలగాల ఏర్పాటుపై స్పందించారు.పోలీసు బలగాలను రాజధాని ప్రాంతానికి తరలించాలని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రాజధాని ప్రాంతంలో శాంతిభద్రతల అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పదే పదే సూచిస్తున్నారు.శాంతి భద్రతలు సజావుగా లేని పక్షంలో నూతన రాజధానికి అవసరమైన పెట్టుబడులకు విఘాతం ఏర్పడుతుందని స్పష్టం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో రాజధానిలో శాంతి భద్రతలకు ఎలాంటి అవాంతరాలు తలత్తెకుండా ఉండేందుకు పోలీసు ఉన్నతాధికారులు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నారు.ఇందులో భాగంగా అదనపు పోలీసు బలగాలను రాజధాని ప్రాంతంలో సిద్ధం చేయాలని ప్రతిపాదించినట్లు సమాచారం. మరో వైపు ప్రభుత్వం పోలీసుబలగాలను పెంచాలని చేస్తున్న ప్రయత్నాలను పౌరహక్కుల సంఘం నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాజధాని ప్రాంతంలో పౌరహక్కులకు ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని వారు మండిపడితున్నారు.

## కేసీఆర్‌కు ఓయూ గౌరవ డాక్టరేట్ ?



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు (కేసీఆర్)కు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయాలని భావిస్తోంది. ఈ మేరకు వర్సిటీ అధికారులు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. త్వరలోనే ఈ యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను జరుపుకోనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ ఏర్పడి వందేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు అతి కొద్ది మందికి అంటే రెండు పదులలోపు మందికి మాత్రమే గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశారు. భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ తదితరులు ఈ పురస్కారాన్ని పొందిన వారిలో ఉన్నారు. చివరిగా 2001లో అమెరికన్ లాబరేటరీ నిర్వహకుడు అరుణ్ నేత్రవళికి ఉస్మానియా డాక్టరేట్ దక్కింది. గత 15 ఏళ్లుగా ఏ ఒక్కరికీ ఈ విశిష్ట పురస్కారం లభించలేదు. వచ్చే ఏడు జరిగే ఓయూ శతాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా ప్రత్యేక స్నాతకోత్సవాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ రధసారధి, తొలి సీఎం కేసీఆర్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందించాలని ఓయూ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కేసీఆర్ కూడా ఇదే యూనివర్సిటీ విద్యార్థి కావడం విశేషం. ఆర్ట్స్ కాలేజీలోనే ఆయన ఎంఏ(లిటరుచర్) పూర్తిచేశారు. తెలంగాణ కోసం 60 సంవత్సరాలుగా జరుగుతున్న ఉద్యమంలో కీలకమైన చివరి 10 సంవత్సరాల్లో ప్రత్యేక రాష్ట్ర భావజాలాన్ని చివరి 10 సంవత్సరాల్లో ప్రత్యేక శాంతియుత విధానంలో ప్రజాస్వామ్యముతంగా స్వరాష్ట్రాన్ని సాధించినందుకుగానూ కేసీఆర్‌కు గౌరవ డాక్టరేట్ ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## దళితవాడలో రోడ్డు నిర్మాణం ఎప్పటికో !



**రాజధాని,ప్రతినిధి -తుళ్ళూరు :** రాజధాని గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యతను ఇస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు పూర్తి స్థాయిలో అమలు నోటచుకోవడం లేదన్నా అభిప్రాయం వ్యక్తమౌతోంది.రోడ్లు, డ్రైనేజి, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర పనులను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలో కార్య రూపం దాల్చకపోయినప్పటికి పట్టీ పట్టన్నట్లు వ్యవహరిస్తోందని రాజధాని ప్రాంతంలోని పలు గ్రామ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. రాజధాని ప్రాంతం,మండల కేంద్రమైన తుళ్లూరులోని దళితవాడలో 1,2 వార్డుల పరిధిలోని సిమెంటు రోడ్డు అధ్వానంగా మారింది.మంచి నీటి పైపు నిర్మాణం కోసమంటూ సిమెంటు రోడ్డును పగులకొట్టి నిర్మాణం చేయకుండా వదిలేశారు.దీంతో వర్షపు నీరు రోడ్డుపై నిలవడంతో పాటు సైడు కాల్వలు కూడా లేకపోవడంతో రోడ్డు నిత్యం మురుగునీటితో దర్శనమిస్తోంది.అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్ని మార్లు విన్నవించిన ఫలితం లేకపోయిందని స్థానికులు వాపోతున్నారు.మురుగునీటి కారణంగా దోమలు వ్యాప్తిచెంది. రోగాలు ప్రభలుతున్నాయని అయిన వారికి చీమ కుట్టినట్లైన లేదని మండిపడుతున్నారు.అడిగిన ప్రతిసారి ఇదిగో అదిగో అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారని ఇప్పటికైనా స్పందించి తక్షణమే రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నారు.


# అమెరికా సంపన్నుల్లో భారతీయులు 5గురు

## టాప్‌లో బిల్‌గేట్స్ రూ.5,34,600 కోట్లు

**న్యూయార్కు :** అమెరికాలోని అత్యంత సంపన్నుల్లో ఐదుగురు భారతీయులకు చోటు లభించింది. మైక్రోసాఫ్ట్‌సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ వరుసగా 23 సంవత్సరం కూడా నెంబర్ వన్‌గా నిలిచారని ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసిన జాబితాలో పేర్కొంది. వివరాల్లోకి వెళితే సింఫనీ టెక్నాలజీ వ్యవస్థాపకుడు సింటెల్ భారత్, నీరజాదేశాయ్, ఎయిర్‌లైన్ వ్యాపారస్తుడు రాకేశ్ గంగ్వార్, ప్రముఖ వ్యాపారవేత్త జాన్‌కపూర్, సిలికాన్ వ్యాలీ ఏంజిల్ ఇన్వెస్టర్ కావితార్క్ రామ్‌శ్రీరామ్‌లు ఫోర్బ్స్' ది రిచస్ట్ పీపుల్ ఆఫ్ అమెరికా -2016లో స్థానం దక్కించుకున్నారు. జాబితాలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న బిల్‌గేట్స్ నికరసంపద 8100 కోట్ల డాలర్లు (రూ.5,34,600) కోట్లు భారత్‌కు చెందిన వాధ్వానీ (69) విషయానికి వస్తే ఆయన జాబితాలో 222 స్థానంలో ఉన్నారు. ఆయన సంపద 300 కోట్ల డాలర్లు (రూ.19,800కోట్లు), దేశాయ్ 274వ ర్యాంకులో ఉన్నారు. ఆయన సంపద 250 కోట్ల డాలర్లు (రూ.16,500 కోట్లు), కాగా ఆయన 1980లో సింటెల్ అనే సంస్థను మిచిగాన్‌లో ఒక అపార్ట్‌మెంట్‌లో ప్రారంభించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 24 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. గంగ్వార్ విషయానికి వస్తే 321వ స్థానంలో ఉన్నారు. 220 కోట్ల డాలర్లు(రూ.14,520 కోట్లు)గా సంపద ఉంది. 63 ఏళ్ల గంగ్వాల్ ఐఐటీ పూర్వ విద్యార్థి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌ను ప్రారంభించారు. భారత్‌లో ఇండిగో ఎయిర్‌లైన్‌ను నిర్వహిస్తున్నారు. 2006లో ఢిల్లీలో ఇండిగోను ప్రారంభించారు. కంపెనీలో ప్రస్తుతం 40 శాతం వాటా కలిగి ఉన్నారు. బోర్డు సభ్యుడుకూడా అని తెలిపింది. ఇక కపూర్ విషయానికి వస్తే ఆయన జాబితాలో 335వ స్థానంలో ఉన్నారు. ఆయన సంపద 210 కోట్ల డాలర్లు (రూ.13,860 కోట్లు), ఆయన రెండు ఔషధ కంపెనీలకు చైర్మన్‌గా ఉన్నారు. శ్రీరామ్ విషయానికి వస్తే 361వ ర్యాంకులో ఉన్నారు. ఆయన సంపద 190 కోట్ల డాలర్లు (రూ.12,540 కోట్లు)గా ఉంది. 59 ఏళ్ల శ్రీరామ్‌కు గూగూల్ మాతృసంస్థ అల్ఫాబెట్ బోర్డులో కొనసాగుతున్నారు. తన వద్ద ఉన్న షేర్లనె పెద్ద మొత్తంలో విక్రయించారు.2000 సంవత్సరం నుంచి ఆయన తన వద్ద ఉన్న డబ్బును స్టార్టప్ కంపెనీల్లో పెద్దమొత్తంలో పెట్టుబడులు పెడుతున్నట్లు ఫోర్బ్స్ వివరించింది.

# తొలి గ్రీన్ టెంపుల్ సింహాచలం

**కేంద్ర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు**



**విశాఖపట్నం :** ప్రహ్లాదుడి రక్షణార్థం సింహగిరిపై వెలసియున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో ఇప్పటివరకు ప్రహ్లాదుడి విగ్రహం ఏర్పాటు కాలేదు. దీంతో శ్రీనివాస్‌నగర్‌కు చెందిన గంపాశారదాదేవి అనే దాత ముందుకు వచ్చి ప్రహ్లాదుడి విగ్రహాన్ని ఆలయ వర్గాలకు అందజేశారు. తమిళనాడులో నటరాజన్ అనేశిల్పి అందంగా విగ్రహాన్ని తయారు చేసి డిసెంబరు 24న ఇక్కడి ఆలయ వర్గాలకు అప్పగించారు. అయితే ఈ విగ్రహం ఆలయంలో ఎక్కడ ఏర్పాటు చేయాలన్నది తర్జనభర్జనల అనంతరం ధ్వజస్తంభం ఎదురుగావున్న కళ్యాణ మండపం ఆవరణలో ఏర్పాటు చేశారు. విజయదశమి పర్వదినాన కేంద్ర పౌర విమానయానశాఖా మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావుల చేతుల మీదుగా ఆలయంలో ప్రహ్లాదుడి విగ్రహం ఘనంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ సింహాచలం ఆలయాన్ని దేశంలోనే తొలి గ్రీన్‌టెంపుల్‌గా మార్పు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టామన్నారు.జీ వైవిద్యాభివృద్ధికి, వాటర్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. డిసెంబరు 1 నాటికి ఒక మెగావాట్ సోలార్ ప్రాజెక్టును ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ సింహాద్రినాథుడికి, ప్రహ్లాదుడికి విడదీయరాని అనుబంధం నెలకొనివుందన్నారు. ఇందుగలడందు లేదని సందేహింపవలదు ఎందెందు చూచినా అందందే గలడన్న విషయాన్ని అప్పుడే అప్పన్నపై ప్రహ్లాదుడు అనేక ప్రవచనాలు గావించారని కొనియాడారు. ఈ ప్రాంతాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆలయ ఈవో కె.రామచంద్రమోహన్, అర్చక వర్గాలు, టిడిపి నాయకుడు బొడ్డేటి కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నీలి, హరిత నగరంగా నదీతీరం

### కృష్ణా రివర్ ఫ్రంట్‌పై సీఎం సమీక్ష

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** రాజధాని అమరావతి వైపు కృష్ణానదీ తీరాన్ని నీలి, హరిత నగరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులు ఆదేశించారు. రాజధానిపై సాయంత్రం తన నివాసంలో ముఖ్యమంత్రి పలువురు అధికారులతో సమీక్షించారు. ప్రకాశం బ్యారేజ్ నుండి ఎగువన రాజధాని వైపు 32 కిమీ వరకు నదీతీరాన్ని నీలి, హరిత నగరంగా రూపొందిచేందుకు అవసరమైన డిజైన్లను సిద్ధం చేయాలన్నారు. నదీతీరాన్ని అభివృద్ధి చేసేందుకు కన్సల్టెంట్ సంస్థలకు ఆయన పలు సూచనలు చేశారు. నదీతీరం వెంట పర్యాటకం, వాటర్స్‌స్పోర్ట్స్ ఉండే విధంగా చూడాలన్నారు. అలాగే 24 కిమీ పొడవున క్రియేటివ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్లు, ఇన్నో వేటివ్ విద్యా సంస్థలు నెలకొల్పే విధంగా ప్రణాళి కలను రూపొందించాలన్నారు. దీంతో విద్యార్థులను నది వెంట ఆహ్లాదకరమైన వాతావరణంతోపాటు ఆవిష్కరణలకు సంబంధించిన ఆలోచనలు కలిగేందుకు దోహదం అవుతున్నాందన్నారు. నదిలోని భవానీ ద్వీపంతోపాటు ఎగువనున్న మరో నాలుగు దీవులపై కూడా ఆయన సమీక్షించారు. ఈ దీవులలో ఎకో టూరింజంతోపాటు రాసార్టలు, శిక్షణా కేంద్రాలు నెలకొల్పే విధంగా డిజైన్లను రూపొందించిన డిజైన్ల నమూనాలకు సీఎంకు అందజేశారు. ఈ సమావేశంలో మంత్రి పి.నారాయణ, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర తదితరులు హాజరయ్యారు.

# మా.. హజ్ యాత్ర



హుస్సేన్ ఖాన్

రాజధానిప్రాంతం రాయపూడి నుంచి హజ్‌యాత్ర చేసిన మొదటి బృందంలో నేను (హుస్సేన్ ఖాన్) ఉండటం ఎంతో సంతోషదాయకమైన విషయం... ఎప్పటి నుంచో నేను హజ్ యాత్ర చేయాలనుకున్నాను. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన లాటరీలో ఇక్కడి నుంచి దరఖాస్తు చేసుకున్న అందరి పేర్లూ హజ్‌యాత్రకు వెళ్లడం అల్లా దయే.. ఆగస్టు 25న ఉదయాన్నే రాయపూడి నుంచి 11 మందితో కలసి బస్సులో గుంటూరు చేరుకున్నాము. అక్కడ నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకొని నాంపల్లిలోని హజ్ హౌజ్‌కు వెళ్లాము. అక్కడే చెకింగ్ కార్యక్రమాలను పూర్తి చేసుకొని 26న మధ్యాహ్నం 2.30కు విమానం ఎక్కాము. అక్కడి నుంచి ఐదున్నర గంటలు ప్రయాణం చేసి జిద్దాకు చేరుకున్నాము. అక్కడి బస్సులో అజీజియాకు తీసుకెళ్లారు. అక్కడే మాకు బోర్డింగ్,లాడ్జింగ్ కల్పించారు. నలుగురు లేదా ఐదుగురం కలసి ఒక్కో రూములో ఉన్నాం. అక్కడ వంటగది, సరకులు , సామాన్లు అన్నీ ఉన్నాయి. ఒకరితర్వాత ఒకరు వంట చేసుకునే వాళ్లం.

**మక్కాలో 11రోజులు**

అక్కడ నుంచి మక్కా వెళ్లి, దాదాపు 11 రోజులు ఉన్నాము. అక్కడి నుంచి ఆశామసీద్‌కు చేరుకున్నాం. అక్కడ ప్రత్యేక దుస్తులు ఎహరమ్ ధరించాము. తెల్లటి లుంగీ పైన భుజాల వక్షస్థలాన్ని కప్పుకునే దుస్తులు. ఆడవారి ఎహరమ్ ప్రత్యేకంగా పూర్తి అచ్ఛాదనతో ఉంటుంది. అయితే తలపై హిజాబ్ ఉండదు. ఇక్కడ సబ్బులు, షాంపూలు, సెంట్‌లు, గోళ్లు తీయడం నిషిద్ధం. మక్కాలో మేం ప్రవేశించేపుడు 'లబ్బైక్, అల్లాహుమ్మ లబ్బైక్ లాషరీక లబ్బైక్, ఇన్నల్‌హమద, వన్‌ని అమత్, లకనల్ ముల్లక్, లాషరీకలక్ ' అంటూ ప్రపంచ ముస్లింల ఆధ్యాత్మిక కేంద్రం మక్కాకు వెళ్లాము.మక్కాలో సుమారు 11 రోజుల బస చేశాము. హజ్‌కు ముందు ప్రతి ఒక్కరూ ఉమ్రా చేయాలి. అల్లాహుయమ్మా ఇన్ని ఉరీదు హజ్జ తమతోయి అని సంకల్పం ( నియత్ ) చేసుకోవాలి. మక్కా చుట్టూ ప్రదక్షిణ చేయాలి. అల్‌సఫా, అల్‌మర్వా అనే రెండు కొండల మధ్య ఏడు సార్లు తిరగాలి. వీటి మధ్య దూరం 450 మీటర్లు. ఏడు సార్లు తిరిగితే 3 కిలోమీటర్ల దూరం అవుతుంది. అక్కడే తబాబ్ (తలవెంట్రుకలు) అర్పించాలి. మహిళలైతే నాలుగు అంగుళాలు కత్తిరించుకోవాలి. రాత్రి అక్కడే బస చేసి, మరుసటి దినం ఫజర్ నమాజ్ అనంతరం అరఫా వెళ్లాము. అక్కడ జొహర్‌తో పాటు అసర్ నమాజ్‌ను ఏకకాలంలో పూర్తి చేశాము.

**మీనాలో కొంచెం అనారోగ్యం**

మరుసటి దినం అక్కడి నుంచి మీనా చేరుకున్నాము. సౌదీలోని ప్రతిఇల్లూ, మస్‌జిద్ అన్నీ ఏసీలే అందువల్ల మేము త్వరగా జలుబు దగ్గులకు గురయ్యాము. 9 రోజులు ఉన్నాము. హజ్ యాత్రలో ముఖ్య ఘట్టం జొహర్‌కు ఏర్పాట్లు చేసుకున్నాము. అక్కడ ఉన్న 3 స్థంభాలకు ఏడు కంకర రాళ్లు విధిగా కొట్టాలి. మెదటి రాయిని కొట్టి నప్పుడు "బిస్మిల్లాహీ అల్లాహు అక్బర్ " దాన్ని ముగించుకొని ఖుర్బానీని పూర్తి చేయవలసి ఉంటుంది. దీన్నే జమ్రాత్ అంటారు. సుమారు రూ. 8 వేల రూపాయలతో పొట్టేలు కొని దానిని (ఖుర్బానీ) దేవునికి అర్పించాము. జొహర్ తర్వాత మగ్రిబ్‌లోపు మూడు స్థంభాలకు ఏడు కంకరరాళ్లు కొట్టాలి. మరో రెండు రోజులు మక్కాలో కాబుతూల్లా చుట్టూ ప్రదక్షిణ చేయాలి. దీన్నే "తవాఫై జియారా" అంటారు. తప్పనిసరిగా చేయాల్సిన దాంట్లో ఇదొకటి. ఇది చేయకపోతే హజ్ అసంపూర్ణమే.. అక్కడినుంచి మదీనా వెళ్లాము. అక్కడ నమాజులు చేస్తూ, ఖురాన్ చదవాలి. హజ్ యాత్రకు వెళ్లిన వారు అబెజమ్‌జమ్ కదుపారా స్వీకరించారు. వచ్చేసమయంలో 5 లీటర్ల జమ్ జమ్ నీళు ఇచ్చారు. ఈ నీరు తాగితే సర్వరోగాలు నయమవుతాయని నమ్మకం. చివరిగా మదీనా చేరుకొని 8 రోజులు ఉన్నాము. మదీనాలో రోజుకు ఐదు పూట్ల నమాజ్ చేస్తూ, ఎనిమిదిరోజులు పూర్తి చేయడంతో విధిగా చేయాల్సిన 40 నమాజులు పూర్తి చేశాం., మరుసటి దినం అక్కడినుంచి విమానంలో ప్రయాణించి హైదరాబాద్‌కు చేరుకున్నాం. విమానంలో ఎయిర్ హోస్టెస్‌లు టిఫిన్లు అందించారు.

అడుగడుగునా పక్కా ప్రణాళికతో అక్కడి ప్రభుత్వం యాత్రకు సహకరించింది. అక్కడ మంచినీటి వసతి చాలా బాగుంది. మస్‌జిద్, బోర్డింగ్‌లు, బస్‌లో ఏసీ ఉన్నప్పటికీ బయట ఎండ చాలా తీవ్రంగా ఉంది. మీనార్‌లో భోజనం సరిగా లేదు. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, గుంటూరు దాటితే మంచి భోజనం దొరకడం కష్టమే...అయితే అక్కడ విరివిగా పళ్లు దొరుకుతాయి. ఖర్జూరాలయితే కొననక్కర్లేదు. మక్కా చాలా పరిశుభ్రంగా ఉంటుంది. అక్కడి పోలీసులు అడుగడుగునా సహకరిస్తారు. అందరి సందేహాలు తీర్చుతారు. చాలా సరళంగా మాట్లాడి, యాత్రీకులకు చేదోడువాదోడుగా ఉంటారు. అల్లా దయవల్ల మేమంతా క్షేమంగా ఇంటికి చేరుకున్నాం...మా యాత్ర విజయవంతమైందని రాయపూడి మస్‌జిద్ సెంటర్లో ప్రజలంతా మమ్మల్ని ఆలింగనం చేసుకొని హర్షాతిరేకాలు తెలియచేయటం మేమేన్నడూ మర్చిపోలేం.

– బోస్



పవిత్ర జంజం జలాన్ని పంపిణీ చేస్తున్న విమానాశ్రయ సిబ్బంది



హాజీ తయ్యబ్ ఖాన్



ఎడమనుంచి హాజీలు హుస్సేన్ ఖాన్, మదార్ ఖాన్



ఎడమనుంచి హాజీలు బుడే నానా, సత్తార్



హాజీ కమిటీ ఛైర్మన్ అహ్మద్ హుస్సేన్ (మధ్య) ఎమ్మెల్సీ షరీఫ్ తదితరులు

## రాష్ట్ర ఖజానా గుల్ల



పార్థసారథి

**హైదరాబాద్ :** రాష్ట్రం క్లిష్టపరిసిత్థులో ఉంది గనుక ఖర్చులు తగ్గించుకోవాలి అని పదేపదే ఉపన్యాసాలు దంచుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాటలకు చేస్తున్న పనులకు పొంతన లేదని మాజీ మంత్రి వైకాపా నేత పార్థసారథి అన్నారు. సీఎం విచ్చలవిడి ఖర్చులతో రాష్ట్ర ఖజానాను గుల్లచేస్తున్నారని విమర్శించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని నిర్మాణం పూర్తియ్యే వరకూ చెట్టుకింద పాలన సాగిస్తామన్న చంద్రబాబు ఇపుడు సచివాలయ నిర్మాణానికి అంచనా వ్యయం అమాంతం పెంచేస్తున్నారన్నారు. సీఎం క్యాంపు కార్యాలయానికి బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు, రాకెట్ దాడుల నుంచి రక్షణకోసం శత్రుదుర్భేధ్యంగా చేయడానికి అంటూ రెండు సార్లు దొంగసంతకాలు చేయాలా అని ఆగ్రహం వెలిబుచ్చారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత పదేళ్లపాటు హైదరాబాద్‌లోనే ఉంటానని చెప్పిన చంద్రబాబు రెండేళ్లకే ఎందుకుపలాయనం చిత్తగించారో ప్రజలకు చెప్పాలన్నారు. ఓటుకు కోట్లు కేసులో దొరికిపోయాకే చంద్రబాబు అమరావతి పల్లకి అందుకున్నారన్నారు. ఐటీకీ తమ పార్టీ అధినేత జగన్మోహనన్ రెడ్డి పదివేల కోట్లరూపాయలు చెల్లించారంటూ అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు దగ్గర ఆధారాలు ఉంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో తాము అధికారంలో ఉన్న ప్రభుత్వంతో విచారణ జరిపించి ఆధారాలాతో బయట పెట్టాలని, లేకుంటో చంద్రబాబు ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి అసత్య ప్రచారాలు చేయటం, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్న అత్యున్నత సంస్థల నియమ నిబంధనలు ఉల్లఘించటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి హుందాగా వ్యవహరించి నలుగురికీ మార్గదర్శకంగా నిలవాలని పార్థసారథి సూచించారు.

## తమిళనాడుకు త్వరలో కొత్త గవర్నర్

**న్యూఢిల్లీ :** తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత మూడు వారాలుగా ఆస్పత్రిలోనే ఉండటంతో, కేంద్రం కొత్త గవర్నర్‌ను నియమించే యోచన చేస్తోంది. ఆగస్టు చివరిలో కె. రోశయ్య ఆ పదవి నుంచి వైదొలగడంతో నెలన్నరకు పైగా పోస్టుఖాళీగా ఉంది. మహారాష్ట్ర గవర్నర్ సీ విద్యాసాగరావు తమిళనాడుకు అదనపు గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబరు 22 నుంచి జయలలిత ఆస్పత్రిలోనే ఉండటంతో ఆమె శాఖలను ఆర్థికమంత్రిగా ఓ పన్నీర్‌సెల్వంకు అప్పగించారు. ముఖ్యమంత్రిగా మాత్రం జయలలితే కొనసాగుతారని గవర్నర్ స్పష్టం చేశారు. ఆమె ఆదేశాలకు అనుగుణంగానే శాఖలను పన్నీర్ సెల్వంకు బదిలీ చేశారా అంటూ డీఎంకే అధినేత ఎం కరుణానిధి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## నఫీజుద్దీన్ నవలా సాహిత్యంపై హిందీలో పరిశోధనా గ్రంథం

**రాజధాని ప్రతినిధి–తెనాలి :** పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత ఎండి నఫీజుద్దీన్ (సౌజన్య) నవలా సాహిత్యంపై తులనాత్మక పరిశోధనా గ్రంథం హిందీలో వెలువడింది. విశాఖపట్టణానికి చెందిన తాహీర్ హున్నీసాబేగం ఈ పరిశోధనా గ్రంథాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం హిందీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ మెహరున్ పర్య వేక్షణలో పూర్తి సమర్పించారు. కాగా నఫీజుద్దీన్ ఆ గ్రంథం యొక్క విశిష్టతను మీడియాకు వివరించారు. పరిశోధనా గ్రంథం హిందీలో వెలువడటంతో నియమానుపారం మరో హిందీ రచయిత్రి చిత్రద్గళ్ రచనలతో పాటు తెలుగు రచనలు చేసిన నఫీజుద్దీన్ చేసి గ్రంధాన్ని వెలువరించినట్లు తెలిపారు. నఫీజుద్దీన్, చిత్రాఉద్గళ్ నవలలో నారీ సమస్యలు అనే అంశంపై ఈ పరిశోధన జరిగింది. గతంలో ఎం.డి.సౌజన్య నాటికలు సామాజిక చైతన్యం అనే అంశంపై ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి పర్యవేక్షణలో డాక్టర్ బూసి వెంకట స్వామి తెలుగులో పరిశోధనలు చేసి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి.పట్టాపొందారు. మరో అధ్యాపకురాలు పద్మావతి నఫీజుద్దీన్ రచనలపై ఎంఫిల్ చేసి పట్టా పొందారు.

## యూనిఫాం సివిల్ కోడ్‌కు తీవ్ర వ్యతిరేకత

**ముస్లిం హక్కులను కాలరాస్తున్నారు**

**న్యూఢిల్లీ :** దేశంలో అన్ని మతాలకు ఒకే రకమైన చట్టాలు వర్తించేలా యూనిఫారం సివిల్ కోడ్‌ను రూపొందించడాన్ని ముస్లిం లా బోర్డు తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దీనివల్ల దేశంలో ముస్లింలకున్న ప్రత్యేక చట్టాలు అణచివేయబతాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే విధమైన సివిల్ కోడ్ దేశానికి మంచిది కాదని, వివిధ మతాల ప్రజలు నివసిస్తున్న దేశంలో ఇది ఆచరణ యోగ్యం కాదని బోర్డు అభిప్రాయపడింది. మూడుసార్లు తలాక్ అని చెప్పి విడాకులు తీసుకునే విధానం, వివిధ మతాల్లో మహిళా వ్యవతిరేక ఆచారాలపై లా కమిషన్ అభిప్రాయ సేకరణ జరపడానికి రూపొందించి ప్రశ్నావళినికూడా ముస్లిం లా బోర్డుతప్పుబట్టింది. లా కమిషన్ అభిప్రాయం కోసం వెలువరించిన ప్రశ్నావళిలో మూడు సార్లు తలాక్‌చెప్పి విడాకులు తీసుకునే విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలా? లేదా చట్టబద్ధత లేని ఆచారంగా ఉంచాలా? లేదా తగిన సవరణలు చేసి కొనసాగించాలా? అని అడిగింది. ప్రధాని మోడీ దేశంలో అంతర్యుద్ధానికి దారితీసేలావ్యవహరిస్తున్నరని, దీనిని దేశంలోని ముస్లింలంతా తగిన విధంగా జవాబు ఇస్తారని ముస్లిం లా బోర్డు ప్రతినిధి హజ్రత్ మౌలానా వలీ రెహమానీ స్పష్టం చేసారు. ముస్లింల సంప్రదాయంలో విడాకులు ఇవ్వడానికి మూడు సార్లు తలాక్ చెప్పే విధానాన్ని సుప్రీంకోరుటలో కేంద్రం వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. మనదేశంలో అనే సంస్కృతులున్నాయని, వాటిని గౌరవించాలని రెహమానీ తెలిపారు. రాజ్యంగం ద్వారా ఏర్పడిన ఒప్పందం ప్రకారం తాము ఈ దేశంలో నివసిస్తున్నామని రెహమానీ స్పష్టం చేశారు. అమెరికాలో ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత చట్టాలను, గుర్తింపును అనుసరిస్తారని, వారి అడుగుజాడల్లో నడవాలని మనదేశం ఎందుకు కోరుకోవడం లేదని ప్రసశించారు.

## ఐరాస ప్రధాన కార్యదర్శిగా గుటెర్స్

**న్యూయార్క్ :** ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిగా పోర్చుగల్ మాజీ ప్రధానమంత్రి ఆంటోనియా గుటెర్స్ నియమితులయ్యరు. ప్రస్తుతం ఐరాస ప్రధాన కార్యదర్శగా ఉన్న బాన్‌కీ మూన్ పదవీ కాలం ఈ ఏడాది డిసెంబరు 31తో ముగియనుంది. దీంతో జనవరి 1 నుంచి ఐరాస నూతన కార్యదర్శిగా గుటెర్స్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఐదేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ విషయాన్ని యూఎస్ జనరల్ అసెంబ్లీ ప్రకటన జారీ చేసింది. ఐరాన 9వ ప్రధాన కార్యదర్శిగా గుటెర్స్ బాధ్యతలు చేపట్టనున్నారు. 1995 నుంచి 2002 వరకు గుటెర్స్ పోర్చుగల్ ప్రధానిగా, 2005 జూన్ నుంచి శరణార్థుల యూఎస్ హైకమిషనర్‌గా పనిచేశారు.

## ఇవేం గోతులు బాబోయ్!



గుంతల మయంగా మారిన కరకట్ట రోడ్డు

**రాజధానిప్రతినిధి,తుళ్లూరు :** కృష్ణానది కరకట్ట గోతులుమయంగా మారింది.గజానికో గొయ్యి.. అడుగుకో గుంత చదంగా తయారై రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.రాజధాని నిర్మాణం నేపథ్యంలో విజయవాడలోని కృష్ణా బ్యారేజి దగ్గర నుంచి ఉద్దండ్రాయునిపాలెం కరకట్ట రోడ్డును ప్రభుత్వం అభివృద్ధి చేసింది.లింగాయపాలెం దగ్గర నుంచి హరిశ్చంద్రపురం వరకు కరకట్ట రోడ్డు గుంతల మయంగా మారినప్పటికి అభివృద్ధి చేయకుండా వదిలేశారు.అబ్బరాజపాలెం ఇసుక రేవు నుంచి నిత్యం వందలాదిలారీలు, ట్రాక్టర్లు కరకట్ట రహదారిపై రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డు గుంతల మయంగా మారింది. ప్రభుత్వం స్పందించి కరకట్ట రోడ్డును తక్షణం అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నవంబరు 16 నుంచి పార్లమెంటు

**కార్మిక సంస్కరణలే ప్రధాన అజెండా?**

**న్యూఢిల్లీ :** పార్లమెంటు శీతాకాల సమావేశాల తేదీ ఖరారైంది. నవంబరు 16 నుంచి సమావేశాలు ప్రారంభించాలని పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించింది. నెల రోజుల పాటు జరిగే ఈ సమావేశాలు డిసెంబరు 16న ముగుస్తాయి. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సాధారణంగా నవంబరు మూడు లేదా నాలుగో వారంలో ప్రారంభమవుతాయి. అయితే జీఎస్‌టీ చట్టం అమలుకుగాను ముందుగానే సమావేశాలు నిర్వహించాలని మోడీ ప్రభుత్వం భావించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి జీఎస్‌టీని అమలులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో మోడీ ప్రభుత్వం ముందుకుసాగుతోంది. అందులోభాగంగానే శీతాకాల సమావేశాలు సైతం ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనితోపాటు సాధారణ బడ్జెట్‌ను నెల ముందే పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం చాలాకాలంగా చెబుతోంది. సంప్రదాయంగా అయితే ఫిబ్రవరి చివరి వర్కింగ్ నాడు బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. మోడీ ప్రభుత్వం మాత్రం బడ్జెట్‌ను ముందే సమర్పించాలని నిర్ణయించింది.

కార్మిక సంస్కరణల అజెండాను మరోసారి తెరపైకి తీసుకురావాలని మోడీ ప్రభుత్వం భావిస్తోంది. పార్లమెంటు ముందు పెట్టాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రతిపాధించిన కార్మిక సంస్కరణలను అన్ని కార్మికా సంఘాలు నిర్ద్వంద్వంగా వ్యతిరేకించాయి. కార్మికుల పొట్టకొట్టి యాజమాన్యాలకు దోచిపెట్టే సంస్కరణలు తమకు వద్దని తెగేసి చెప్పాయి. అన్ని రంగాల్లో కనీస వేతనాల ఖరారుకు కేంద్రానికి సర్వహక్కులు ఉండేలా వేతనాలపై కార్మిక కోడ్‌కు జాబితాలో అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్టు సమాచారం. వేతనాలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న నాలుగు చట్టలను కలిపి ఒకటే చేయాలని కేంద్రం భావిస్తోంది. పారిశ్రామిక సంబంధాలపై కోడ్‌కు పార్లమెంటరీ ఆమోదం పొందడానికి రాజకీయ ఏకాభిప్రాయం సాధిస్తామన్న ఆశాభావాన్ని కార్మికమంత్రిత్వశాఖ వ్యక్తం చేసింది. 300 మంది పనిచేసేత సంస్థల్లో కార్మికులను తేలిగ్గా తొలగించే లక్ష్యంతో కేంద్రం ముందుకు వెళుతోంది. గత సమావేశాలతో పోలిస్తే పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సజావుగానే జరిగినట్టు భావిస్తున్నారు. వచ్చేఏడాది ఫిబ్రవరి, మార్చిలో ఉత్తరప్రదేశ్, పంజాబ్, మరో మూడో రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందు జరిగే ఈ సమావేశాలు విమర్శలు, ప్రతివిమర్శలకు వేదిక కానున్నది. రాజకీయ లబ్ధికోసం అధికార, ప్రతిపక్షాలు పార్లమెంటు వేదిగాక ప్రయత్నిస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి ఉండకపోవచ్చు.

## క్షేమంగా స్వగృహాలకు.. హజ్ యాత్రికులు

**రాజధానిప్రతినిధి,తుళ్లూరు :** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హజ్ యాత్రికులు క్షేమంగా స్వగృహాలకు చేరుకున్నారు.హజ్ యాత్రకు సంబంధించిన వివరాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటీ వెల్లడించింది. కమిటీ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ నుంచి 2,117 మంది హజ్ యాత్రికులు మక్కా వెళ్లారు.ఇందులో చిత్తూరు అనంతపూర్‌కు చెందిన 466 మంది హజ్ యాత్రికులు ఉన్నారు. హజ్ యాత్ర విజయవంతంగా జరిగిన ప్పటికి కొన్ని దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఆంధ్రాకు చెందిన ఒకరు,తెలంగాణాకు చెందిన ఇద్దరు హజ్ యాత్రలో మృత్యు వాతపడ్డారు.కర్నూలు జిల్లాకు చెందిన మహబూబ్‌బీ తీవ్ర అస్వస్థతతో మక్కాలో మృతి చెందారు.ఖుర్షిదున్నీసా కాలు విరిగింది.మరో హజ్ యాత్రికుడు డబ్బు పోగొట్టుకోగా అతనికి ఏపీ స్టేట్ హజ్ కమిటీ ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంది. హైదరాబాద్ రాంనగర్ భోలక్‌పూర్‌కు చెందిన రుక్సనాబేగం సెప్టెంబర్ 29న మదీనాలో మగబిడ్డకు జన్మనిచ్చింది. సిజేరియన్ చేసి ఆమె డెలివరీ చేశారు. తల్లి బిడ్డా ఆరోగ్యంగా ఉన్నారు. కాబా మతాఫ్ ఏరియాలో ప్రదక్షిణ చేస్తూ తనకు సంబంధం లేని డబ్బు 40 రియాల్స్ ఎవరికో చెందిన డబ్బు పడి ఉంటే తీసుకున్న హజ్‌ని సిసిటీవీలో చూసిన సెక్యూర్టీ ఆ హజ్ యాత్రికుడి ప్రతి మూమెంట్‌ను రికార్డు చేశారు. కాబా కాంప్లక్స్ నుంచి బయటికి వచ్చేటప్పుడు అరెస్టు చేసి 10 రోజులు జైల్లో పెట్టారు. ఇండియన్ హజ్ మిషన్ చొరవతో జైలు నుంచి బయటికి తీసుకువచ్చారు. క్షేమంగా హైదరాబాద్ చేరుకున్నాడు. ఆ హజ్ యాత్రికుడు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం అన్ని ప్రభుత్వ శాఖలు అమరావతికి తరలింపులో భాగంగా ఎపి స్టేట్ హజ్ కమిటీ కార్యాలయాన్ని కూడా పరిపాలనా సౌలభ్యం నిమిత్తం నవంబరు నెలలో విజయవాడకు తరలిస్తాం. వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర రాజధాని అమరావతి గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి హజ్ యాత్రికుల్ని పంపడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని హజ్ కమిటీ చైర్మన్ మొమిన్ అహ్మద్ తెలిపారు. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణం కోసం, మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ ఎస్ రావత్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కలెక్టర్, వక్ఫ్‌బోర్డు అధికారులు స్థలాన్ని గుర్తించేందుకు కసరత్తు చేస్తున్నారని,హజ్ హౌస్ కోసం స్థల నిర్ణయం జరిగిన వెంటనే హజ్ హౌస్ నిర్మాణం కొరకు తదుపరి చర్యల్ని వెంటనే చేపడతామని ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటీ చైర్మన్ మొమిన్ అహ్మద్ హుస్సేన్ తెలిపారు.



హజ్ కమిటీ చైర్‌పర్సన్, ఈవో

# సీఎం కార్యాలయం ప్రత్యేకతలెన్నో

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలోని ఆరు భవనాల్లో మొదటిదైనా సీఎం కార్యాలయం అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. సాంకేతికతను అధిక ప్రాధాన్యతను ఇచ్చే చంద్రబాబు తన కార్యాలయంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించారు. ముఖ్యంగా విద్యుత్ పరంగా పొదుపును పాటిస్తూనే ఆటోమెటిక్ విధానంతో విద్యుద్దీపాలు వెలిగే విధంగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయంలోకి అడుగు పెట్టగానే తీపాలు వెలుగుతాయి. అలాగే ఆయన తన కార్యాలయలం నుండి నిష్క్రమించగానే అవి ఆరిపోతాయి. ఇతర భవనాల్లో లేని విధంగా ఈ భవనంలో మొత్తం ఏడు లిఫ్టలను ఏర్పాటు చేశారు. వీటిలో ఒక దానిని కేవలం ముఖ్యమంత్రి కోసమే కేటాయించారు. చంద్రబాబుకు జెడ్‌ప్లస్ కేటగిరి భద్రతా కారణాల రీత్యా కార్యాలయం మొత్తం పూర్తి భద్రతా వలయంలో ఉంటుంది. అద్దాలన్నీ కూడా పూర్తిగా బుల్లెట్‌ప్రూఫ్‌తో కూడుకోవడం..మిస్సైల్స్ వంటి

**అడుగు వేస్తే ఆన్..తీస్తే ఆఫ్..!**

భారీ పేలేడు పదార్థాలతో దాడి చేసినప్పటికీ చెక్కు చెదరని విధంగా కాంక్రీటు గోడలను నిర్మించారు. మంత్రివర్గ సమావేశమందిరంతోపాటు ప్రముఖులతో సమావేశమయ్యే గది, భోజనశాల తదితరలను ఇటాలియన్ మార్బుల్స్‌లో అందంగా తీర్చిదిద్దారు. నిఘాలో భాగంగా కార్యాలయంలో అడగడుగునా సీసీ కెమేరాలను అమర్చారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు అంతర్గత అందాలకు మెరుగులు దిద్దారు. భవనం మొత్తం 72/70 మీటర్ల నిష్పత్తిలో 50వేల చదరపు అడుగుల్లో నిర్మించారు. ఒక్కో భవనంలో రెండు అంతస్తులు కలిపి లక్ష చదరపు అడుగుల మేర స్థలం వచ్చే విధంగా నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకున్నారు. వెలగపూడిలో మొత్తం ఆరుభవనాల సముదాయంగా తాత్కాలిక సచివాలయం నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే నాలుగు భవనాలు అందుబాటులోకి వచ్చాయి. వీటిలో 2,3,4,5 ఒకట్రెండు శాఖలు మినహా మిగిలిన మంత్రులందరూ తమ శాఖలను ప్రారంభించారు. ఇక తాజాగా సీఎం కార్యాలయంతో మొదటి భవనం కూడా వినియోగంలోకి వచ్చినట్లయింది. చివరి భవనమైన శాసనసభ, మండలి సమావేశాల భవనం కూడా అన్ని హంగులను సమకూర్చుకొని త్వరలోనే అందుబాటులోకి రానుంది.



తన కార్యాలయంలో మొదటి సంతకం చేస్తున్న సీఎం చంద్రబాబు

# పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

- ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లు
- సీఐఐ సదరన్ రీజినల్ సదస్సులో సీఎం చంద్రబాబు




పారిశ్రామిక వేత్తల బేటీలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

**రాజధానిప్రతినిధి,విజయవాడ :** ఏపీ రాష్ట్రాభివృద్ధి శరవేగంగా సాగుతోందని,ప్రస్తుతం దేశంలోనే రెండంకెల అభివృద్ధి సాధించిన రాష్ట్రంగా నిల్చిందని సీఎం. చంద్రబాబు చెప్పారు. స్థానిక గేట్ వే హోటల్‌లో భారత పరిశ్రమల సమాఖ్య దక్షిణ ప్రాంత కౌన్సిల్ (సీఐఐ) సమావేశంలో వివిధ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనువైన ప్రాంతంగా తీర్చిదిద్దే దిశలో అనేక చర్యలు చేపట్టామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికి దక్షిణ భారతదేశ పారిశ్రామిక వేత్తలకు తాము తొలి ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పరిశ్రమలకు మౌలిక అవసరాలైన నేల, నీరు, విద్యుచ్ఛక్తి, ఖనిజవనరులు,సహజవాయువులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో మైక్రో వాటర్ గ్రిడ్‌ను రూపొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. గోదావరి నదిలో వృథాగా సముద్రం పాలయ్యే వరద నీటిని సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు పట్టిసీమ పథకం ద్వారా గోదావరి,కృష్ణా నదుల అనుసంధానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దీని ద్వారా 80 నుంచి 100 టి.ఎం.సీల నీటిని కృష్ణా డెల్టాకు తరలిస్తున్నామని, ఆవిధంగా పొదుపు చేసిన కృష్ణా నీటిని రాయలసీమ జిల్లాలకు కేటాయించడం జరుగుతోందన్నారు.గోదావరి నదిపై నిర్మించతల పెట్టిన పోలవరం ప్రాజెక్టును 2018లోపు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయబోతున్నామన్నారు.వర్షపాతం,భూగర్భ జలాలు, ఉపరితల జలాలు ఖచ్చితంగా లెక్కంచగలిగే రియల్ టైమ్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు.ఒక్క సెంటిమీటరు వర్షపాతం కురిస్తే 52 టీఎంసీల వరకు నీరు లభ్యమవుతుందని,వైశాల్యం దృష్ట్యా కర్నాటక, తమిళనాడులతో ఇది 100 టీఎంసీల వరకు ఉంటుందన్నారు. దక్షిణ భారతదేశంలోనే జలవనరులు విషయంలో స్వయం సమృద్ధమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకుంటోందన్నారు. ప్రతి ఏటా నీటి వనరుల మదింపు (వాటర్‌ఆడిటింగ్) చేయడం జరుగుతుందన్నారు. అలాగే అమరావతి రాజధానిగా రాష్ట్రానికి నలుదిక్కులా మెరుగైన రవాణా సదుపాయాలను కలిగి ఉందన్నారు. రైలు,రోడ్డు, రవాణాకు సంబంధించినంతరవరకు అన్ని ప్రధాన రహదారులు, రైలు మార్గాలు విజయవాడ మీదుగా వెళ్ళాల్సిందేనన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రోడ్ల నిర్వహణ రాష్ట్రంలో మెరుగ్గాఉందన్నారు. అయినప్పటికీ మరింత మెరుగైన రవాణా వ్యవస్థను కల్పించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో విమానయానం కొత్త పుంతలు తొక్కుతోందని సుమారు 65 శాతం విమాన ప్రయాణికుల సంఖ్య పెరిగిందన్నారు.విస్తారమైన తీర ప్రాంతం రాష్ట్రానికి అదనపు ఆకర్షణ అని అన్నారు. రాష్ట్రాన్ని విద్యుత్ మిగులు రాష్ట్రంగా తీర్చిదిద్దామని,నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటలను అందించడం ద్వారా దేశంలోనే విద్యుత్ రంగంలో రాష్ట్రం ప్రథమస్థానాన్ని పొందిందన్నారు. పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యను క్షేత్రస్థాయి సామాజిక పనులతో అనుసంధానించడం ద్వారా మెరుగైన విద్యా వ్యవస్థను రూపకల్పన చేయనున్నారు. ప్రతి పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూములను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆప్టిక్ ఫైబర్ కనెక్టివిటీను ఇంటింటికి అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు 8 నెలల కాలంలో పూర్తి చేశామన్నారు.దీని ద్వారా వీడియోకాన్ఫెరెన్సింగ్ విధానం,టెలిఫోన్ సౌకర్యం, 100 టీవీ ఛానల్స్ వంటివి ప్రజలకు అతి తక్కువ ధరలకు అందించనున్నామన్నారు. నాల్గవ దశ పారిశ్రామిక విప్లవంలో భాగంగా "ఇన్‌ఫర్‌మేషన్ టెన్నాలజీను ఇంటర్‌నెట్ ఆఫ్ తింగ్స్" తో కలిపి వినియోగించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి విశ్వవిద్యాలయంలో 'ఇన్నవేటివ్' సెంటర్‌లను ఏర్పాటు చేసి వినూత్న ఆలోచనలు ఆచరణలోకి తెచ్చేందుకు అంకుర కేంద్రాలను (స్టార్ట్‌అప్‌లను) రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ఇందుకోసం తాత్కాలిక కాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రపంచ ఆర్థిక ఫోరమ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు ఉత్పత్తి ఆర్గనైజేషన్‌లను ఏర్పాటు చేయనుందని,10లక్షల మంది రైతులను దీనిలో సభ్యులుగా చేర్చనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 175 శాసనసభ నియోజకవర్గాలతో 100 ఎకరాల మేర ఇండస్ట్రియల్ టౌన్ షిప్‌లను ఏర్పాటు చేయమన్నామని, పారిశ్రామిక వేత్తలు ఆహార ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## విజయరాజే సింధియా ఆదర్శనీయులు



ఆర్.టి.సి.బస్‌స్టేషన్ అవరణలో మొక్కలు నాటుతున్న బి.జె.పి. మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శరణాల మాలతిరాణి

**రాజధాని ప్రతినిధి,(కొయ్యలగూడెం, అన్నంరెడ్డి సుబ్బారావు) :** గ్వాలియర్ రాజమాత విజయరాజేసింధియా ఆధర్శనీయురాలిని బి.జె.పి.జాతీయ ఉపాధ్యక్షురాలు పదవిని సుదీర్ఘకాలం సమర్ధవంతంగా నిర్వహించి పార్టీకి మరువలేని సేవలు అందించారని బి.జె.పి.మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శరణాల మాలతిరాణి కీర్తించారు.విజయరాజేసింధియా జన్మదినోత్సవం కొయ్యలగూడెం ఆర్.టి.సి.బస్‌స్టేషణ ఆవరణలో మహిళామోర్చనాయ కులతోకలసి మాలతి రాణి మొక్కలునాటారు. మహిళామోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. నిర్మలాకిశోర్, మహిళామోర్చ జిల్లా అధ్యక్షురాలు ఎస్.ఆర్.ఆర్.సుభద్రా దేవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఐ.శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు కట్టుసత్యన్నారాయణ, శ్రీమద్ది ఆంజనేయ క్షేత్రం ట్రస్టు బోర్డు సభ్యుడు పంతెన పాపరాజు, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యధర్శి మద్దిబోయిన శ్రీను, దళిత మోర్చమండల అధ్యక్షుడు తగరం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు సత్కారం

**రాజధాని ప్రతినిధి ,(కొయ్యలగూడెం, అన్నంరెడ్డి సుబ్బారావు) :** భారత సరిహద్దులో పాక్ ముష్కరులతో పోరాడుతు దేశభద్రతను కాపాడుతున్న భారతసైనికులకు విజయదశమి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతు వారికి దేశానికి విజయంచేకురాలని ఆకాంక్షిస్తు కొయ్యలగూడెం స్పందన స్వచ్ఛంథ సేవాసంస్థ కార్యక్రమాలు నిర్వహించింది.స్థానిక పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈకార్యక్రమంలో మాజీ సైనికులు దోమ్మేటి సత్యనారాయణ, అంగారపు నాగేశ్వరరావు, కొనకళ్ల చిన్నారావు. కోమటి వరప్రసాద్, స్థానిక పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్చ్‌హూసెన్ ఆఫీసర్ డి.వెంకటరమణలను ఘనంగా సత్కరించారు.త సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బులుసునాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సరిహద్దులో పాక్ ముష్కరులలో పోరాడుతున్న భారతసైనికులకు విజయం చేకూరాలని వారికి దేశ ప్రజల సంపూర్ణ నైతిక మద్దతు, తెలియపరచి శుభాకాంక్షలను ఈ కార్యక్రమం ద్వారా అందచేస్తున్నట్లు తెలిపారు. సన్మానితుడు డి.వెంకటరమణ మాట్లాడుతూ ఇక్కడ తమవంటి మాజీ సైనికులకు జరుగుత్తున్న సత్కారాలు దేశ సరిహద్దులో దేశ భద్రత కోసం పోరాడుతున్న వీర సైనికులకు మరింతశక్తిని, ఆత్మ స్థైర్యాన్ని స్ఫూర్తిని ఇస్తుందని పేర్కొనారు సంస్థ ఉపాధ్యక్షుడు గుళ్లపూడి సత్యనారయణ, సభ్యులు ఎస్.కె.జహగీర్ బాషా, పల్లపోరు శివ, కార్యదర్శి వీసం జీవన్ కుమార్,జి. బాబ్జి, మదుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసినఎం.ఎల్.ఏ



సిఎం సహాయనిధి చెక్కులను ఎం.ఎల్.ఏ.శ్రీనివాసరావు అందచేస్తున్న దృశ్యం

**రాజధాని ప్రతినిధి ,(కొయ్యలగూడెం,అన్నంరెడ్డి సుబ్బారావు) :** పేదలకు, ఆపన్నులకు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పోలవరం ఎం.ఎల్.ఏ.మొడియం శ్రీనివాసరావు పేర్కొన్నారు. నియోజక వర్గంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న పేదలకు గడచిన రెండేళ్లలోనే కోటిరూపాయలకుపైగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్ధిక సహాయం మంజురు చేయించి లబ్ధిదారులకు అందచేయటం జరిగిందని ఆయన తెలిపారు. కొయ్యలగూడెం రామారావుకు శస్త్రచికిత్స, వైద్యఖర్చులు మొత్తం 3 లక్షల రూపాయలు, రామానుజపురానికి మన్నే దుగ్గిరాజుకు 85 వేల రూపాయలు వేదాంతపురానికి చెందిన వరికూటి రామారావుకు 49 వేలరూపాయలు సిఎం సహాయనిధి నుంచి మంజురుయ్యాయి. ఆసహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం కొయ్యలగూడెం జడ్.పి. అతిథి గృహంలో జరిగింది ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లిరామారావు అధ్యక్షతవహించిన ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఏ. పాల్గొని బాధితల లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను అందచేస్తారు. ఎం.పి.పి. అయిన పర్తి చందన శ్రీదేవి జడ్.పి. ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఎం.పి.సి. సభ్యులు కొత్త అన్నపూర్ణ భవాని, దేవరకొండవాణి, రాచూరి లక్ష్మి మల్లాచలవీర్రాజు మండల పరిషత్ ఉపాధ్యక్షులు పారేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గిరిజన గ్రామం బుల్లెంపేటకు రూ.13 లక్షలలో నిర్మించిన సి.సి.రోడ్డును ఎం.ఎల్.ఏ.ప్రారంభించారు.

## డిసెంబరు 15లోగా

## మాల్యా విమానాన్ని వేలం వేయండి

**సేవల పన్ను శాఖను ఆదేశించిన బాంబే హైకోర్టు**

**ముంబై :** వ్యాపారవేత్త విజయ్‌మాల్యాకు చెందిన ప్రైవేటు విమానానికి ఈ ఏడాది డిసెంబరు 15వ తేదీలోగా మళ్లీ వేలం నిర్వహించాలని సేవల పన్ను శాఖకు బాంబే హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సేవల పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో ఈ విమానాన్ని ముంబయి ఎయిర్‌పోర్టులో పార్క్ చేసి ఉంచారు. జస్టిస్ ఎస్.సి.ధర్మాధికారి, బీపీ కొలబవాలాలతో కూడిన ధర్మాసనం విమానం వేలం, అమ్మకం క్రమాన్ని పూర్తిచేసేందుకు సేవల పన్నుల విభాగం తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించింది. వెంటనే ఇందుకు సంబంధించిన కార్యాచరణను పూర్తి చేయాలని పేర్కొంది. మాల్యా విమానానికి వేలం నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిగింది. 'విమానాన్ని వెచ్చిస్తున్నారు. డిసెంబర్ 15లోగా మొత్తం వేలం ప్రక్రియను పూర్తి చేయండి. ముందు విమానాన్ని ఆ ప్రదేశం నుంచి ఖాళీ చేయించండి. మేము పేర్కొన్న గడువు సమయానికి వేలం పూర్తవుతుందని విశ్వసిస్తున్నాం' అని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

## రైతుబజారు నిర్మాణాలను పరిశీలించిన ఎం.ఎల్.ఏ.





కొయ్యలగూడెంలో నిర్మించిన రైతుబజారును ఎం.ఎల్.ఏ. పరిశీలిస్తున్న దృశ్యం
కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించని అన్నసమారాధన కార్యక్రమంలో ఎం.ఎల్.ఏ. పాల్గొని వడ్డన చేస్తునదృశ్యం


**రాజధాని ప్రతినిధి ,(కొయ్యలగూడెం ,అన్నంరెడ్డి సుబ్బారావు) :** కొయ్యలగూడెం వారపుసంత ప్రాంతంలో ఆరు లక్షల రూపాయలు వ్యవసాయ క్షేత్ర కమిటీనిధులతో నిర్మిస్తున్న రైతు బజారును పోలవరం ఎం.ఎల్.ఏ. మెడియ శ్రీనివాసరావు పరిశీలించారు. రహదారిని, ప్లాట్ ఫారంను వినియోగదారులకు సదుపాయంగా ఉండేటట్లు నిర్మించాలని రైతుబజారులో భద్రతకు సంబంధించిన నిర్మాణాలను కూడా చేపట్టాలని మార్కెట్ కమిటీ కార్యదర్శికి ఆయన సూచించారు. రైతు బజారువిస్తరణకు అవసరమైన స్థలాన్ని ప్రస్తుత నిర్మాణాలకు చేరి ఉన్న భూమిలో పరిశీలించాలని తహశీల్దార్ ఎ. కృష్ణ జ్యోతికి సూచించారు. అనంతరం పక్కనే నిర్మించిన మండల వ్యవసాయాధికారి కార్యాలయ భవనాన్ని కూడా ఎం.ఎల్.ఏ. పరిశీలించారు.

**అన్నసమారాధనలో భక్తులకు ఎం.ఎల్.ఏ.వడ్డన**

అంతకుముందు ఎం.ఎల్.ఏ. శ్రీనివాసరావు కొయ్యలగూడెంలోని శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంతెన సోమరాజు, సభ్యులు ఆయనకు స్వాగతంపలికారు. తర్వాత అక్కడ ఆలయకమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నసమారాధనకార్యక్రమంలో ఎం.ఎల్.ఏ పాల్గొని వడ్డన చేసారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి.చైర్మన్ పారేపల్లి రామారావు జడ్.పి.ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, మాజీఎం.పి.పి.మట్టాసత్తి పండు ఎం.పి.టి.సభ్యులు పాల్గొన్నారు.

## మన రూటే సెప...'రేటు'





**రాజదాని ప్రతినిధి, విజయవాడ :** నిండా మూడేళ్లు కూడా లేని రాష్ట్రం మనది. అయినా రేట్ల విషయంలో మాత్రం విదేశాలతో పోటీ పడతాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం నుంచే పరిపాలన చేపట్టాలని 8 నెలల్లో తాత్కాలిక సచివాలయాన్ని నిర్మించి హైదరాబాద్ నుంచి ఉద్యోగులను వెలగపూడికి తీసుకురావాలని ప్రయత్నిస్తుంటే, స్థానికులంతా ఢిల్లీ అద్దెలు వసూలు చేస్తూ వారికి షాక్ ఇస్తున్నారు. ఇక్కడికొచ్చి ఈ అద్దెలతో బ్రతకలేం బాబూ... హైదరాబాదే మాకు నయం అని ఉద్యోగులంతా వాపోతున్నారు. పోనీ సౌకర్యాలేమన్నా ఉన్నాయంటే అదీ లేదు. పక్కా పల్లెటూరు. విద్యా, వైద్య సదుపాయాలు అంతంత మాత్రమే...అయినా రేట్లు మాత్రం అదిరిపోతున్నాయి. మొన్నటి వరకు రూ.5 లక్షలున్న ఎకరం ధర ఇప్పుడు కోట్లకు పాకింది. అన్ని వసతులు రావాలంటే అధమం పదేళ్లన్నా పడుతుంది. ఇక్కడే కాదు బస్టాండుల్లో కూడా ఇదే పరిస్థితి హైదరాబాద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో రెస్ట్‌రూం కి రూ.2 వసూలు చేస్తుంటే... విజయవాడ బస్ స్టాండ్‌లో మాత్రం రూ. 5 తీసుకుంటున్నారు. నూతన రాజధానిలో వసూళ్లెక్కువని ఇప్పటికైనా తెలిసిందా...

## కోలాహలంగా ముగిసిన శరన్నవ రాత్రి ఉత్సవాలు

- ఊరూరా భారీగా అన్న సమారాధనలు
- బయ్యనగూడెంలో బోనాల పూజకు పోటెత్తిన భక్తులు




రాజవరంలో దుర్గమ్మ అమ్మవారి అలంకారంతో సాయిబాబా

**రాజధాని ప్రతినిధి ,(కొయ్యలగూడెం, అన్నంరెడ్డి సుబ్బారావు) :** గ్రామగ్రామాన అఖండ వైభవోపేతంగా ఈనెల 1వ తేదీ నుంచి ఆరంభమైనశరన్నవరాత్రి మహోత్సవాలు 11,12, తేదీలలో కోలాహలంగాముగిసాయి. ఊరూరా దుర్గమ్మ అమ్మవారి ఆలయాలప్రాంగణాలలో భారీగ్గా అన్న సమారాధనలు జరిగాయి. బయ్యనగూడెంలో విజయదశమి పర్వదినాన మూడువేలమందికి పైగా మహిళాభక్తులు శ్రీచక్రసహిత కనకదుర్గమ్మ అమ్మ వారికి బోనాలు కొలుపులు జరిపారు. గ్రామంలోని ప్రధాన రామాలమంవద్ద బోనాలకు పూజలు నిర్వహించి అక్కడినుంచి నెత్తిన బోనాలుఎత్తుకొని గ్రామంలోని వీధులలో ఊరేగింపు నిర్వహించి అక్కడినుంచి కిలో మిటరు దూరాన ఉన్న కనకద్గుమ్మ అమ్మవారి ఆలయానికి బారులుతీరా మేళాతాళాల,బాణాసంచాలతో నడచి వెళ్ళి అమ్మవారికి బోనాలను సమర్పించారు.అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో వేలదిమంది భక్తులకు, ప్రజలకు అన్నసమారాధన నిర్వహించారు. రాజవరంలో షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా విజయదశమినాడు సాయిబాబానుకనకదుర్గమ్మ రూపంలో భక్తులు అలంకరించారు. కొయ్యలగూడెం, కన్నాపురం, యర్రపేట, నరసనప్రాలెం, గవరవరం శ్రీరమాసత్యనారణస్వామి ఆలయం వద్ద అమ్మవారికి సామూహిక పూజలు, సాముహిక నృత్యాలు వైభవంగా నిర్వహించారు. కొయ్యలగూడెం శ్రీకనక దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆలయ కమిటి ఆధ్వర్యంలో భారీగా అన్న సమారాధన జరిగింది.

## గొల్లపాలెం కార్యాలయానికి శంకుస్థాపన

**రా.వా-ఫిరంగిపురం :** మండల పరిధిలోని గొల్లపాలెం నూతన పంచాయితీ కార్యాలయ నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. రూ.15 లక్షల వ్యయంతో పంచాయితీ కార్యాలయాన్ని నిర్మించనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పరిపాలనకు ఉపకరించే పంచాయితీ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరుకు కృషిచేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపిపి. కార్యంశెట్టి సుశీల,టిడిపి నాయకులు రమేష్, కార్యం శెట్టి యోహాను, పి.సుబ్బారెడ్డి, డి.ప్రభాకర్, అంజి మేస్త్రీ, పెరికల వెళంగిణి తదితరులు పాల్గొన్నారు.

## వెలవెల పోతున్న అమరావతి ఫెస్ట్



**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** ప్రభుత్వం ఆర్భాటంగా ఏర్పాటు చేసిన అమరావతి ఫెస్ట్‌కు ఆదరణ కరువైంది. రెండు నెలల క్రితం జరిగిన కృష్ణా పుష్కరాలకు ఆసక్తిగా పాల్గొన్న అనేక వ్యాపార సంస్థలు విజయవాడ స్వరాజ్ మైదానంలో స్టాల్స్ ఏర్పాటు చేయడానికి ముందుకు రాలేదు. అధికరేట్లతో పాటు, విజయవాడలో అనేక సంస్థలు ఇబ్బడిముబ్బడిగా ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో నగరంలో సందర్శకులు తగ్గిపోయారని వ్యాపార వర్గాలు తెలిపాయి. 30 శాతం తక్కువ ధరలతో వస్తువుల అమ్మకాలు జరుపుతారని ప్రభుత్వం ప్రకటించినా, ధరలు ఎక్కువగానే ఉన్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఫెస్ట్‌కు టికెట్ లేకపోవడంతో సెలవుదినాల్లో కాలేజీలు విద్యార్థులు అధికసంఖ్యలో హాజరై గానలహరి ఆలకిస్తున్నారు.

## కిరాణా కొట్లుగా పోస్టాఫీసులు

**న్యూఢిల్లీ :** ఇకపై కంది, మినప, శనగ పప్పులను పోస్టాఫీసుల్లో విక్రయించేందుకు కేంద్రం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం కేంద్ర సంస్థ అయిన పోస్టాఫీసును వినయోగించుకోనున్నది. వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి హెంపాండే నేతృత్వంలోని అంతర్రాష్ట్ర మంత్రుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆహార, వినియోగ దారుల వ్యవహారాలు, వ్యవసాయం, వాణిజ్య, ఆర్థికశాఖ లోహాలు, ఖనిజాల వ్యాపారాల కార్పొరేషన్, జాతీయ వ్యవసాయ పరస్పర క్రయవిక్రయాల శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే సంస్థలు ఎక్కువ లేవనీ, ఈ కారణంగానే పోస్టాఫీసులను సబ్సిడీ పప్పుధాన్యాల పంపిణీకి వినియోగించనున్నామనీ, పండుగ సందర్భాల్లో పప్పుధాన్యాల కారత లేకుండా చేసే అవకాశముందని వనియోగదారుల వ్యవహారాల సీనియర్ అధికారి తెలిపారు. శనగపప్పు పంపిణీని పెంచేందుకు, ధరలకు కళ్లెం వేసేందుకు ఎక్కువ శాతం నిల్వలను ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలకు విడుదల చేయాలని కమిటీ నిర్ణయించిందని పేర్కొన్నారు. దేశంలో 1.54 లక్షల పోస్టాఫీసులు ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 1.39 లక్షల ఉన్నాయి. కొన్ని నెలలుగా అధిక ధరల నుంచి వినియోగదారులను కాపాడేందుకు ప్రభుత్వం కంది, మినపప్పులను తమ వద్ద నున్న అదనపు నిల్వల నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు, వాటి ఆధీనంలో పనిచేసే సంస్థలైన జాతీయ వ్యవషాయ పరస్పర క్రయవిక్రయాల శాఖ, మదర్ డైరీలకు విడుదల చేస్తోంది. అదనపు నిల్వల కోసం 20 లక్షల టన్నుల పప్పుధాన్యాలను సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం దేశీయ మార్కెట్‌లో ఉన్న రైతుల నుంచి, దిగుమతుల నుంచి సేకరించాలని నిర్ణయించింది. ఖరీఫ్‌లో పప్పుధాన్యాలను సేకరించేందుకు ప్రభుత్వ రంగ సంస్థలైన భారత ఆహార సంస్థ, జాతీయ వ్యవసాయ పరస్పర క్రయవిక్రయాల శాఖలు చేసిన ఏర్పాట్లను ఈ కమిటీ సమీక్షించింది. ప్రస్తుత ఖరీఫ్‌లో 50 వేల టన్నుల పప్పుధాన్యాల సేకరణను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందనీ, దీనికి అనుగుణంగా 500 సేకరణ కేంద్రాలను ప్రారంభించిందనీ, రైతులకు, చెక్కు , బాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డబ్బు చెల్లిస్తారని కమిటీ తెలిపింది.

అశేష భక్త జనకోటికి
దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు
శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానం, ఫిరంగిపురం

పాలకవర్గ సభ్యులు
వేముల వెంకటేశ్వర్లు,
బత్తుల కొండ,
తమ్మిశెట్టి వెంకటేశ్వరావు,
వేముల చిన వెంకటేశ్వర్లు



# సినిమా

## వీరం రీమేక్ కాటమరాయుడు శ్రుతిహసన్

పవన్ కళ్యాణ్ కొత్త సినిమా 'కాటమరాయుడు'.. తమిళ హిట్ మూవీ 'వీరం'కు రీమేక్ అని మొదట్నుంచి ప్రచారం జరుగుతోంది. . కానీ 'కాటమరాయుడు' టీం మాత్రం ఇది రీమేక్ అన్న వార్తల్ని ఖండించింది. దీంతో అందరూ డైలమాలో పడ్డారు. కానీ ఇప్పుడు శ్రుతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కాటమరాయుడు రీమేక్ అనేయడం విశేషం. కెరీర్‌లో చాలా వరకు రీమేక్ సినిమాలే చేస్తున్నారేంటి అని ఆ ఇంటర్వ్యూలో శ్రుతిని అడిగితే.. "అవును. చాలా వరకు రీమేక్ సినిమాలే చేశాను. ఇప్పుడు నేను పవన్ తో చేస్తున్నది కూడా రీమేకే. నేను రీమేక్ రాణిని అయిపోయాను. ఐతే ఫలితాలు సానుకూలంగా ఉన్నప్పుడు ఇబ్బందేమీ లేదు. అయినా రీమేక్ అయినప్పటికీ నేను ప్రతి పాత్రనూ కొత్తగానే చూస్తా. నా శైలిలో ఆ పాత్రను పండించడానికి ప్రయత్నిస్తా" అని శృతి చెప్పింది. మరి శ్రుతి 'కాటమరాయుడు' రీమేక్ అని స్పష్టం చేసిన నేపథ్యంలో ఇప్పుడు కాటమరాయుడు టీం సభ్యులు ఏమంటారో చూడాలి. మరోవైపు పవన్ కళ్యాణ్ తో పని చేయడం గురించి శ్రుతి మాట్లాడుతూ.. "నా కెరీర్లో ఆయనది ప్రత్యేకమైన స్థానం. నా కెరీర్లో తొలి బిగ్ హిట్ గబ్బర్ సింగ్ ఆయనతో చేసిందే. ఆయనతో పని చేసి చాలా కాలమైంది. మళ్లీ ఇప్పుడు 'కాటమరాయుడు' చేస్తున్నా. ఈ సినిమా షూటింగ్ లో ప్రతి మూమెంట్ ఎంజాయ్ చేస్తున్నా" అని శ్రుతి తెలిపింది.

# క్రీడలు




ఈ ఏడాది రెండు విజయదశమిలు జరుపుకొన్నాము. ఆశ్వీయుజ శుద్ధ దశమి మనకు అనాదిగా వస్తున్న విజయదశమి. ఆ రోజునే మనం "దసరా పండుగ" అని పిలుచుకొంటున్నాము. ఈ ఏడాది విజయదశమి రోజు క్రికెట్ విజయదశమి కూడా సంప్రాప్తమైంది.ఆశ్వీయుజ శుద్ధ దశమి దేశ వ్యాప్తంగా పండుగే. అయినా, కొన్ని ప్రాంతాలలోనూ, కొన్ని మతాలు, కొన్ని కులాలు ఆ రోజును పండుగగా పరిగణించవు. క్రికెట్ విజయదశమిని మాత్రం దేశంలోని అన్ని ప్రాంతాల, అన్ని మతాల, అన్ని కులాలలోని క్రికెట్ అభిమానులకే కాక, ప్రపంచంలోని అన్ని దేశాల్లోని భారత క్రికెట్ అభిమానులకు పండుగైంది. ఆనందడోలికల్లో ఓల లాడించింది. పారవశ్యంలో ముంచి తేల్చింది.

# ఇండియా నెం. 1

## అత్యున్నతస్థానంలో భారత్ క్రికెట్ జట్టు

**భా**రతదేశ జట్టు ఏ దేశంపై విజయం సాధించామని అభిమానులు ఆనందిస్తారు. ఆనందంలో మునిగితేలారు. ఆశ్వీయుజ శుద్ధ దశమి రోజున కూడా భారత జట్టు న్యూజిలాండ్‌ను ఓడించింది. విజయకేతనం ఎగరేసింది.భారత్‌కే కాదు. క్రికెట్ ఆడే ప్రతి దేశానికి జయాలు, అపజయాలు సర్వసామాన్యమే. గతంలో ఎన్నోసార్లు భారత జట్టు విజయకేతనం ఎగరేసింది. అది విజయ దశమి రోజు కావటం దానికో ప్రత్యేకత. ప్రాధాన్యతలు సంతరించుకొన్నాయి. ఈ విషయంలో భారత్ ఎన్నో అద్భుతాలను స్వంతం చేసుకొంది. ప్రపంచంలో అత్యున్నతస్థానం సంపాయించుకొంది. అన్ని రంగాలలోనూ అత్యున్నత ప్రదర్శన చూపించి, నెం. 1 జట్టుగా కీర్తి శిఖరంపై అధిష్టించింది. ఐ.సి.సి. నెం. 1 జట్టుకు యిచ్చే గదను అందుకొంది. గతంలో ఒకసారి నెం.1 స్థానంకు చేరుకొన్నా అది మూన్నాళ్ళ ముచ్చటగా ముగిసి పోయింది. భారత్ –న్యూజిలాండ్‌ల మధ్య కోల్‌కత్తాలో జరిగిన రెండవ టెస్టులో భారత్ ఘనవిజయమే సాధించింది. అయినా, అపుడు ఐ.సి.సి. టెస్ట్ ర్యాంకులను ప్రకటించలేదు. ఇండోర్‌లో జరిగిన మూడవ టెస్టులో కూడా భారత్ జట్టు విజయభేరి మ్రోగించిన అనంతరం, న్యూజిలాండ్‌ను క్లీన్ స్వీప్ చేసిన అనంతరం ఐ.సి.సి. భారత్‌కు నెం.1 ర్యాంకు ప్రకటించటం. క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్‌చేత భారత్ జట్టుకు గదని ఇప్పించటం జరిగాయి. గతంలో భారత్ నెం. 1గా నిలిచి ఐ.సి.సి. గదను అందుకొన్నా, మన చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ గదను ఎగరేసుకు పోయింది. ఇపుడు అదే గదను పాకిస్తాన్ నుంచి మనవాళ్ళు లాక్కున్నారు. గతంలో మాదిరి ఈ సారి నెం. 1 ర్యాంక్ ఒకటి రెండు వారాలకు పరిమితం కాదని, కొన్ని నెలలైనా నెం. 1 గా భారత్ కొనసాగుతుందని క్రికెట్ పండితులు అభిప్రాయపడుతున్నారు. కొద్ది రోజుల్లో పాకిస్తాన్ – వెస్టిండీస్‌తో తలపడబోతుంది. ఆ సిరీస్‌లో పాకిస్తాన్ విజయం సాధించినా భారత్ నెం. 1 స్థానానికి ఏ ముప్పు ఉండదని క్రికెట్ పండితులు అంచనా వేస్తున్నారు.



### అశ్విన్‌దే ఈ ఘనత..

భారత్ జట్టు నెం. 1 స్థానంలో నిలవటానికి, ఆస్థానం భారత్‌కు కొంత కాలం నిలిచి ఉండటానికి ప్రధాన కారకులు ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అని నిశ్చయంగా, నిర్భయంగా చెప్పవచ్చు. ఈ మూడు టెస్టుల సిరీస్‌లో న్యూజిలాండ్ పోగొట్టుకొంది. 60 వికెట్లు, మూడు సార్లు, రెండేసి ఇన్నింగ్స్‌ల్లోనూ న్యూజిలాండ్ మొత్తం వికెట్లను చేజార్చుకొంది. ఈ 60 వికెట్లలో అశ్విన్ కూల్చినవి 27 వికెట్‌లు అందుకే అశ్విన్ "మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్"గా ఎన్నికయ్యారు. బౌలర్స్ ర్యాంకింగ్‌లో నెం. 1 స్థానానికి చేరుకొన్నారు. మూడో టెస్ట్ ( ఇండోర్) ప్రారంభానికి ముందు బౌలర్ల టెస్ట్ ర్యాంకింగ్‌లో మూడవ స్థానంలో ఉన్న అశ్విన్ ఈ మ్యాచ్ విజయం అనంతరం అండర్సన్ (ఇంగ్లాండ్), స్ప్రెయిన్ (దక్షిణాఫ్రికా)లను వెనక్కునెట్టి మొదటిస్థానంలో నిలిచారు. ఆల్ రౌండర్ల విభాగంలో కూడా అశ్విన్ నెం. 1 గానే కొనసాగుతున్నారు. అశ్విన్‌కి అండగా నిలిచిన జడేజా ఆల్‌రౌండర్లలో మూడవ స్థానానికి ఎగబాగారు.

### ప్రశంసలందుకొంటున్న కోహ్లీ !

ఐ.సి.సి. ర్యాంకింగ్‌లో భారత్ నెం. 1 గా నిలవటంలో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురుస్తుంది. భారత జట్టు ఆపదల్లో ఉన్నపుడు, ధోనీ కెప్టెన్సీ నుంచి వైదొలగినపుడు, గత్యంతరం లేని స్థితిలో కోహ్లీ కెప్టెన్‌గాని నియమితులయ్యారు. తొలి టెస్టులో ఓటమి పాలై విమర్శలనెదుర్కొన్నారు. ఆ తర్వాత రెండు టెస్టులను డ్రా చేయకలిగాడు. 2014లో విరాట్ కోహ్లీ భారతజట్టు కెప్టెన్‌గా నియమితులయ్యాక, 17 టెస్ట్‌లో భారత్ ఆడింది. రెండింటిలో ఓటమి నెదుర్కొంది. అయిదు టెస్టులు డ్రాగా ముగింపు పలికింది. 10 టెస్ట్‌లో విజయకేతనం ఎగరేసింది. మొదటి టెస్టు ఓటమి పాలైనపుడు కెప్టెన్ కోహ్లీని తిట్టినవారే ఇపుడు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. భారత్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో దశమిరోజే న్యూజిలాండ్ ఆలౌవుట్ అయింది. భారత్ జట్టు తన విజయాన్ని ఒక రోజు ముందుకు, విజయదశమి రోజుకు మార్చుకొని అభిమానులను అలరించింది.

– కె.వి.యస్. దుర్గా ప్రసాద్

# దేశంలో పెరుగుతున్న కుబేరులు

**న్యూఢిల్లీ:** భారత్‌లో కుబేరులు మరింత పెరిగిపోయారు. ఆసియా పసిఫిక్ రీజియన్ లో భారత్ నాలుగో స్థానంలో ఉంది. ఆసియా పసిఫిక్ రీజియన్ లో అత్యధికంగా కుబేరులు ఉన్న దేశంగా జపాన్ మొదటి స్థానంలో, చైనా రెండో స్థానంలో, ఆస్ట్రేలియా మూడో స్థానంలో ఉన్నాయి. 2014 సంవత్సరంలో భారత్ లో 1.8 లక్షల మంది కుబేరులు ఉన్నారు. 2015లో ఆ సంఖ్య రెండు లక్షలకు పెరిగింది. ఇదే మధ్య కాలంలో వీరి సంపాదన 1.6 శాతం పెరిగి 79,700 కోట్ల డాలర్లకు చేరుకుందని క్యాప్ జెమినీ నివేదిక వెల్లడించింది. ఆసియా పసిఫిక్ రీజియన్ లో కుబేరుల స్థానంలో జపాన్ మొదటి స్థానంలో ఉండగా ఆదేశంలో కుబేరుల సంఖ్య 27 లక్షలకు పైగా ఉందని క్యాప్ జెమినీ సర్వేలో వెలుగు చూసింది. జపాన్ లో కుబేరుల సంపాదన 11.4 శాతం పెరిగి 6,57,100 కోట్ల డాలర్లకు చేరుకుంది. తరువాత స్థానంలో ఉన్న చైనాలో 10 లక్షలకు పైగా కుబేరులు ఉన్నారు. చైనాలో కుబేరుల సంపద 16.9 శాతం పెరిగి 5,26,100 కోట్ల డాలర్లకు చేరుకుంది. ప్రపంచంలోనే అధిక సంపద కలిగిన కుబేరులు ఆసియా పసిఫిక్ రీజియన్ లో ఉన్నారని క్యాప్ జెమినీ నివేదిక వెల్లడించింది. గత ఏడాది ఆసియా పసిఫిక్ రీజియన్ లో ఉన్న కుబేరుల సంపద 9.9 శాతం పెరిగి 17.4 లక్షల డాలర్లకు చేరుకుంది. ఇదే మధ్య కాలంలో ప్రపంచంలోని మిగితా దేశాల్లోని కుబేరుల సంపద 1.7 శాతం పెరిగితే ఆసియా పసిఫిక్ రీజియన్ లోని దేశాల్లో మాత్రం 5.6 రెట్లు పెరిగింది.



## రాజధాని గ్రామాల్లో పనులు లేక కూలీలు వలస


### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు

**రాజధాని ప్రతినిధి–తాడేపల్లి :** ప్రపంచస్థాయి రాజధాని వస్తోందని ముఖ్యమంత్రి చెప్పే మాటల్లో వాస్తవం లేదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఐనవోలు, మందడం, వెలగపూడి గ్రామాల్లోని వ్యవసాయ కార్మిక సంఘం నేతలతో కలిసి ఆయన పర్యటించిన అనంతరం ఉండవల్లి కూడలిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు రాజధాని గ్రామాల్లో పనులు లేక అనేక మంది కూలీలు తెలంగాణాలోని కరీంనగర్, మెదక్ వంటి ప్రాంతాలకు వలసపోతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చెప్పినట్లుగా రాజధానిలో ఉపాధి హామీ పథకం అమలు జరగటం లేదని తెలిపారు. పథకాన్ని నీరుగార్చేందుకు సచివాలయ నిర్మాణ పనులకు వెళ్లిన కూలీలను వెనక్కి పంపుతున్నారని చెప్పారు. జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, రాజధాని డివిజన్‌లో వ్యవసాయశాఖ సంఘ కార్యదర్శి జోన్నకూటి వీర్లాంకయ్య, డివిజన్ కమిటీ సభ్యులు గడ్డం కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# తలసరి వృద్ధి రేటులో అగ్రస్థానం 'ఉండి'దే

### ఎమ్మెల్యే శివరామరాజు వెల్లడి

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా).:** జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతో పోల్చితే ఉండి నియోజకవర్గం తలసరి ఆదాయం వృద్ధి రేటు(జిడిపి)లో మొదటి స్థానంలో ఉందని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే శివ సమీక్షలు నిర్వహించారు. ఈసమావేశాల్లో ఉండి ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ నియోజకవర్గంలో లోవోల్టేజ్, లూప్ స్పేన్. లాంగ్ స్పేన్, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీజు బాక్స్‌ల సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిని వెంటనే మరమ్మతులు చేసేందుకు తగిన ప్రతిపాదనలు పంపి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సిఎం చంద్రబాబు ఉండి నియోజకవర్గానికి 24గంటల సాటు త్రిఫేజ్ కరెంటు ఇవ్వడం వల్ల ఆక్వా రంగంలో ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. ఇప్పటికీ రొయ్యల చెరువులకు విద్యుత్ కనెక్షన్లు తీసుకునేందుకు ఆక్వారైతులు అమిత ఆసక్తితో ఉన్నారని, డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ కనెక్షన్లను



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివలతో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

అందించి సమస్యలను సరిష్కరించాలని ఉండి, ఆకివీడు, పాలకోడేరు, కాళ్ల విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గంలో 7సబ్ స్టేషన్లు చినకాపవరం, గొల్లలకోడేరు, శృంగవృక్షం, ఏలూరుపసాడు, పెదఅమిరం, కాళ్ల, కొరుకొల్లులతో మంజేరయ్యాయని వాటిని త్వరగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆకివీడు, భీమవరం సిడిపిఓలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ల ప్రారంభంలో ఉండి నియోజకవర్గం అగ్రస్థానంలో ఉందని జిల్లా కలెక్టరు ప్రసంశించారని తెలిపారు. ఉండి ఆదర్శంగా తీసుకోవాలని కోరారన్నారు. ఉండి సెగ్మెంటులో అన్ని కేంద్రాల వద్ద కిచెన్ గార్డెన్లను ప్రోత్సహించి పిల్లలకు పోషకవిలువలతో ఆకుకూరలు, కూరగాయలను అందిస్తున్నామన్నారు. ఈకేంద్రాల వద్ద మరుగుదొడ్లు, స్వచ్ఛమైన త్రాగునీరు, కరెంటు వంటి మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామని, వాటిని నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. కల్పిస్తున్నామన్నారు. హాస్టల్స్‌లోని ప్రతి విద్యార్థికి అవసరమైన వసతులను మెరుగుపర్చాలని, ట్యూటర్ల సమస్యలను పరిష్కరించాలని వార్డన్లను ఎమ్మెల్యే ఆదేశించారు. కాళ్ల బోయస్, గరల్స్ హాస్టల్స్‌లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉండి నియోజకవర్గం జిల్లాలోనే పరీక్షా ఫలితాల్లో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈఏడాది కూడా ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు బాధ్యతతో పనిచేసి మంచి ఫలితాలను సాధించి గత కీర్తిని నిలుపుకోవాలన్నారు. పాఠశాల్లో పర్నీచర్, బెంచీలు, త్రాగునీరు, కరెంటు వంటి మౌళిక సదుపాయాలను నెలకోల్పాలని ఆదేశించారు. ఈసమావేశంలో మండల సర్పంచుల ఛాంబరు అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, ఎంపిపి డలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక తులసి, జడ్పీ కోప్షన్ సభ్యులు గేదల జాన్‌తో పాటు వివిధశాఖల అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

## విద్యార్థికి సైకిల్ అందజేత!



విద్యార్థికి ఉపాధ్యాయుల సమక్షంలో సైకిల్‌ను అందిస్తున్న దృశ్యం

**తాళం హనుమంతరావు(రా.వా). :** ఉండి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద, మెరిట్ విద్యార్థి ఎం జయప్రకాశ్‌రాజుకు ఉండి గౌడపేటకు చెందిన కట్టా సుధీర్ ఉచితంగా సైకిల్‌ను అందజేసారు. ఈసందర్భంగా సుధీర్ మాట్లాడుతూ తన తండ్రి దివంగత కట్టా వెంకటేశ్వరరావు(రిటైర్డ్ ఇంజనీర్) జ్ఞాపకార్ధం గత మూడేళ్లుగా ప్రతి ఏటా పేద, మెరిట్ విద్యార్థికి ఉచితంగా సైకిల్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. రూ4,500ల విలువైన సైకిల్‌ను అందించినట్లు తెలిపారు. విద్యార్థి దశలో పాఠశాలకు వెళ్ళేందుకు వినియోగపడుతుందనే ఉద్ధేశ్యంతో అమలు చేస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం ముదునూరి శివరామరాజు, ఉపాధ్యాయులు గోపాలరాజు, హనుమంతు వెంకటేశ్వరరావు, మాసాబత్తుల రామకృష్ణరావు, సాయిరామ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు స్మార్ట్ ఫోన్లు

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** వివిధ ప్రభుత్వ పథకాల్లో పనులు వేగంగా జరిగేందుకు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న 54 మంది ఫీల్డ్ అసిస్టెంట్లుకు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు సొంత ఖర్చులతో స్మార్ట్ ఫోన్లను అందజేసారు. మండల పరిషత్తు కార్యాలయంలో మండల సర్పంచుల ఛాంబరు చైర్మన్ జుత్తిగ శ్రీనివాస్ అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో వీటిని అందజేసారు. ఈ సందర్భంగా జుత్తిగ మాట్లాడుతూ జియో టాగింగ్ ద్వారా ప్రజలకు సమర్ధవంతంగా వేగంగా పౌర సేవలను అందించేందుకు ఉద్యోగుల అవస్థల నుంచి దూరం చేసేందుకు ఎమ్మెల్యే శివ ముందు చూపుతో ఒక్కొక్క స్మార్ట ఫోను రూ5వేల రూపాయలతో కొనుగోలు చేసి వాటిని ఎఫ్ ఓ.లకు అందిస్తున్నారన్నారు. ప్రతి రోజూ పనుల కోసం ఎఫ్ఓలు ప్రధాన కార్యాలయం ఉండికి రానవసరం లేకుండా ఈఫోన్లు నుంచి ఆపరేట్ చేయవచ్చునన్నారు.ఎమ్మెల్యే శివ నియోజకవర్గంలోని ప్రతి ఊరికి ఆర్వో ప్లాంట్ల ద్వారా పరిశుద్ధమైన, స్వచ్ఛమైన త్రాగునీరందిస్తున్నారని, ప్రతి ఇంటికి కూరగాయల విత్తనాలు, మొక్కలను, వ్యక్తిగత మరుగుదొడ్లను అందించడమే కాకుండా రోడ్లు, కాలువల పక్కన నీడనిచ్చే మొక్కలను అందించారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డ్వామా ఎపిడి దుండి రాంబాబు, ఎంపిడివో వీరమల్లు రెడ్డియ్య, ఎంపిపి డలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక సత్య తులసి, ఏపిఎం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచుల చాంబరు అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్

## ఉద్దండ్రాయునిపాలెంలో 250 ఎకరాలు స్వాహా

### విచారణకు పచ్చల సాంబశివరావు

**రాజధాని ప్రతినిధి ,(తుళ్ళూరు) :** రాజధాని ప్రాంతమైన ఉద్దండ్రాయునిపాలెం దగ్గరలో ఉన్న లంకభూమిని ఆక్రమిఒచిన గుర్తుతెలియని వ్యక్తులు కొబ్బరి మొక్కలు నాటారు. ఇటువంటి దుస్సాహ సానికి పాల్పడ్డ సంఘటనపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ తాడికొండ నియోజకవర్గ నాయకులు పచ్చల సాంబశివరావు డిమాండ్ చేశారు. సంఘటనా స్థలాన్ని వామపక్షాల నాయకులు, వైకాపా నాయకుల బృందం పరిశీలించింది. 250 ఎకరాల లంకభూమిని ఆక్రమించిన గుర్తుతెలియని వ్యక్తులు 25 ఎకరాల భూమిలో కొబ్బరి మొక్కలు నాటారు. ఈ విషయాన్ని గుర్తించిన సమీపంలోని పశువుల కాపరులు వారిని అడుగగా పశువుల కాపరులను బెదిరింపులకు పాల్పడ్డారు. ఇనుపరాడ్డతో వారిని భయపెట్ట డానికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనతో వామపక్షలు స్పందించి ఆ ప్రాంతానికి వెళ్ళి పరిశీలించారు. ఇది ఎవరో బలమైన వర్గానికి చెందిన వారు చేసిన పనే అని వారు అనుమానం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆ భూమిని పేదలకు పంచి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జి.వెంకటేశ్వరరావు, సి. హెచ్. కోటేశ్వరరావు, కాబోతు ఈశ్వరరావు, కె.స్వామి, పి.నాగేశ్వరరావు, సీపీఎం నాయకులు రవి, వైసీపీ నాయకులు బత్తుల కిషోర్‌బాబు, నందిగామ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీఐ నేతలు

## రాయపూడిలో అన్నదానం

**రాజధాని,ప్రతినిధి– రాయపూడి :** మండల పరిధిలోని రాయపూడిలో అన్నదానం కార్యక్రమం ఘనంగా జరిగింది.మొహరం పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. షోయాదాయే కర్బలా కమిటి అధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు ఆనందోత్సవాలతో పాల్గొన్నారు.ప్రతి యేటా మొహరం పండుగ నేపథ్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిటి నిర్వాహకులు తెలిపారు.రాయపూడి పంజా సెంటర్‌లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కోపల్లి రామనరసింహారావు సేవలు మరువలేనివి



**రాజధాని ప్రతినిధి– తెనాలి :** సీనియర్ లోక్అదాలత్ మెంబరు కోపల్లి రామనరసింహరావు సేవలు మరువలేనివని పలువురు వక్తలు శ్లాఘించారు.రామనరసింహారావు ఈ నెల 9 వతేదిన మరణించారు.ఆయన మృతికి గౌరవ సూచకంగా తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపసభ జరిగింది.బార్అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీధర్ అధ్యక్షోపన్యాసం చేస్తూ కోపల్లి రామనరసింహారావు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమములో 11వ జిల్లా జడ్జి యమ్. వెంకయ్య, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యమ్.డీ.ఎస్ సింధూ, మొదటి అదనపు జూనియార్ సివిల్ జడ్జి యమ్. ప్రభాకర్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్. పవన్ కుమార్, న్యాయవాదులు మాదినేని వెంకటేశ్వర్లు, యమ్.ఎల్.జగదీశ్వరరావు, గుమ్మడి రవిరాజు, ఆలం విజయకుమారి,జాయిట్ సెక్రటరీ కొక్కిలిగడ్డ ప్రకాష్‌రావు, కంచర్ల చంద్రశేఖర్ రావు తదితర న్యాయవాదులు పాల్గొని ఆయన సేవలు కొనియాడి ఆయనకు ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.

## 'అసాధారణ' పరిశోధనకు 'భౌతిక' నోబెల్



**స్టాక్‌హోమ్ :** పదార్థానికి ఉండే అసాధారణ స్థితిగతులపై పరిశోధన చేసిన ముగ్గురు బ్రిటిష్ శాస్త్రవేత్తలు డేవిడ్ థౌలెస్, డంకన్ హాల్డేన్, మైఖేల్ కోస్టర్లిట్జ్‌లకు సంయుక్తంగా ఈ ఏడాది భౌతిక శాస్త్రం (ఫిజిక్స్)లో నోబెల్ దక్కింది. గణిత శాస్త్ర ప్రత్యేక విభాగమైన టోపోలజీలో పరిశోధన చేసి, మన చుట్టూ ఉండే పదార్థం మనకు తెలియని అసాధారణ స్థితిగతులను కలిగి ఉంటుందన్న రహస్యాన్ని వీరు ఛేదించారని నోబెల్ జ్యూరీ రాయల్ స్వీడిష్ అకాడమీ పేర్కొంది. 'భవిష్యత్తులో అతి చిన్న, వేగవంతమైన క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి, అత్యుత్తమ ఎలక్ట్రానిక్ ఆవిష్కరణలకు, సూపర్ కండక్టర్ల అభివృద్ధికి వీరి పరిశోధన మార్గం సుగమం చేసింది. ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే (ఓవర్ హీటింగ్) సమస్య లేకుండా విద్యుత్‌ను, సమాచారాన్ని ప్రసారం చేసేందుకు వీలవుతుంది' అని తెలిపింది. ఈ ముగ్గురు ప్రస్తుతం అమెరికాలో పనిచేస్తున్నారు. థౌలెస్ వర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లో, హాల్డేన్, కోస్టర్లిట్జ్ బ్రౌన్ వర్సిటీలో ప్రొఫెసర్లు. అవార్డు కింద రూ.6.18 కోట్లు (8 మిలియన్ల స్వీడన్ క్రోనార్లు) బహుమతిగా అందజేయనుండగా... డేవిడ్ థౌలెస్‌కు 50 శాతం, హాల్డేన్, కోస్టర్లిట్జ్‌లు 25 శాతం చొప్పున అందుకోనున్నారు.

**ఏమిటీ టోపోలజీ...**

గణిత శాస్త్రంలో బోపోలజీ ఓ ప్రత్యేక విభాగం. అంతరిక్షం, పదార్థాల భౌతిక ధర్మాలు, బహిర్గత ఒత్తిడికి గురై ఆకారంలో మార్పుటు జరిగినా పూర్వ స్థితికి చేరుకునే లక్షణం వంటి అంశాలపై అధ్యయనమే టోపోలజీ. అయితే ఈ ఒత్తిడికి గురి చేసే శక్తి వినియోగం వంచడం, మెలిత్పిడం వంటి రెండు అంశాలకే పరిమితం. ఈ తరహా ఒత్తిడికి గురి చేసి నప్పుడు, లేదా శక్తిని ప్రయోగించినప్పుడు) ఆ పదార్థం స్థితిగతుల్లో వచ్చే అసాధారణ మార్పులను వారు సిద్ధాంతపరంగా నిరూపించారు. ఉదామరణకు రబ్బరు గ్లాసును వంచడం, మెలితిప్పడం, డోనట్ ఆకృతిలోకి (గుండ్రంగా ఉండి మధ్యలో రంధ్రం ఉండేలా) మార్చడం వంటివి. టోపోలజీ దృష్టిలో తొలుత ఉన్న రబ్బరు గ్లాసు ఆకృతికి, మార్చిన ఆకృతికి మధ్య భేదం ఉండదు. అందులోని పదార్థ అసాధారణ స్థితిగతులు, మార్పుల దశలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది.

**సూపర్ కండక్టర్ల అభివృద్ధికి తోడు**

ఇలా మనం సాధారణంగా వినియోగించే పదార్థ టోపోలాజికల్ స్థితులలో మార్పులు చేయడం ద్వారా..అవి అతిగా వేడెక్కు (ఓవర్ హీటింగ్) సమస్య లేకుండా తక్కువ దూరాలలో శక్తి (విద్యుత్)ని, సమాచారాన్ని రవాణా చేయడానికి వీలు కలుగుతుంది. అంటే అత్యంత సమర్ధవంతమైన సుపర్ కండక్టర్లను, సూపర్ ఫ్లూయిడ్‌లను రూపొందించొచ్చు. అయితే ఇలా టోపోలాజికల్ మార్పులు రంధ్రాలు చేయడం, చింపడం, అతికించడం వంటి వాటికి వర్తించదు. ఈ ముగ్గురు శాస్త్రవేత్తల పరిశోధనలు మెటీరియల్స్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ముఖ్యంగా సూపర్ స్మాల్ క్వాంటమ్ స్కేల్ రూపకల్పనకు తోడ్పడసున్నాయి. ఈ అంశంపై థౌలెస్, హాల్డేన్, కోస్టర్లిట్జ్‌లు 1970,80 దశకాల్లోనే పరిశోధన చేశారు.

## ఒప్పంద సిద్ధాంతంపై పరిశోధనకు...




**స్టాక్‌హోం :** ఆర్థికశాస్త్రంలో ఈ ఏడాది నోబెల్ పురస్కారం బ్రిటన్‌కు చెందిన ఓలివర్ హార్ట్, ఫిన్లాండ్‌కు చెందిన బెంగ్ట హోంస్టోర్మ్‌కు సంయుక్తంగా దక్కింది. అమెకిరాలో ఆర్థికశాస్త్రంలో ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వీరు ఒప్పంద సిద్ధాంతం (కాంట్రాక్ట్‌థియరీ)పై విశేష పరిశోధన చేశారు. ఉన్నత స్థాయి ఉద్యోగులకు చెల్లింపులు ఎలా ఉండాలి? పాఠశాలలు, కారాగారాలు, ఆస్పత్రులు వంటి ప్రజాసేవలు అందించే సంస్థలను ప్రభుత్వ యాజ మాన్యంలోనా వంటి అనేక ప్రశ్నలకు సమాధానాలు కనుక్కోవడానికి వీరి పరిశోధన ఎంతో ఉపకరించింది. కార్పొరేట్ పరిపాలన, దివాళా సంబంధిత చట్టాలు, రాజకీయ నిబంధనావళులు వంటి వాటిపై వీరి పరిశోధనల ప్రభావం ఉంటుందని నోబెల్ పురస్కారాన్ని ప్రకటించిన రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పేర్కొంది.

"ఈ సిద్ధాంతం ఆర్థికశాస్త్రానికే కాదు... సామాజిక శాస్త్రాలకు కూడా చాలా ముఖ్యం." అని పురస్కార కమిటీ సభ్యుడు, స్టాక్‌హోం స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ ప్రొఫెసర్ పర్ స్టాంబర్స్ చెప్పారు. మేనేజర్లు వంటి ఉన్నత స్థాయి ఏద్యోగులకు బోనస్‌లు చెల్లించాలా లేదా షేర్లు కేటాయించాలా, ఉపాధ్యాయులు లేదా ఆరోగ్యసంరక్షణ సిబ్బందికి స్థిరవేతనం చెల్లించాలా లేదా పనితీరు ఆధారిత చెల్లింపులు ఉండాలా వంటి పలు అంశాలను ఒప్పంద సిద్ధాంతం వివరిస్తుంది. బీమా విధానాల రూపకల్పనలోనూ ఉపకరిస్తుంది. బీమాలో సమా చెల్లింపులు (కో-పేస్), మినహాయింపులు వంటి పలు అంశాలను విశ్లేషించేలా హార్ట్, బెంగ్ట్.. ఒప్పంద సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశారు. సమస్య ఏమిటో తెలుసుకోవడానికే కాకుండా ఉత్తమ ఒప్పందాలను రూపొందిం చుకోవడానికి వాటాదారులకు, కార్పొరేట్ బోర్డులకు ఒప్పంద సిద్ధాంతం సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

హార్ట్ (68), హోంస్టార్మ్ (67) ఇద్దరూ అమెరికాలోనే ఆర్థికశాస్త్రంలో ప్రొఫెసర్లుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. హార్ట్.. హార్వార్డ్ విశ్వవిద్యాలయంలో పని చేస్తుండగా హోంస్టార్మ్ ఎంఐటీలో పని చేస్తున్నారు. నోబెల్ పురస్కారం కింద వీరిద్దరూ దాదాపు రూ.6.15 కోట్ల (9,2,4,000 అమెరికా డాలర్లు) నగదును పంచుకుంటారు.

## వైద్యంలో జపాన్ శాస్త్రవేత్తకు...



**స్టాక్‌హోమ్ :** జపాన్ శాస్త్రవేత్త యొషినొరి ఒషిమికి (71) వైద్యశాస్త్రంలో ఈ ఏడాది ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ పురస్కారం దక్కింది. ఫిజియాలజీ లేదా మెడిసిన్‌లలో 2016 నోబెల్ బహుమతిని స్టాక్‌హోమ్ ప్రకటించింది. 'మెకానిజం ఆఫ్ ఆటోఫాగి' అనే అంశంపై యొషినరి చేసిన విశిష్ట కృషికి ఆయనకు నోబెల్ బహుమతి లభించింది. జీవ పరిణామ క్రమంలో కణాలు వినాశం చెందుతుండగా, నూతన కణాల ఉత్పత్తి గురించి అధ్యయనం చేయడమే 'అటాఫాగి' పార్కిన్సన్, మధుమేహం, క్యాన్సర్ అనేక వ్యాధులకు మూలమైన కణాల వినాశనానికి సంబంధించి చేసిన విస్తృత పరిశోధనలకు ఆయనకు ఈ అర్డుదక్కింది. ప్రస్తుతం యొషినొరి టోక్యో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రొఫెసర్‌గా ఉన్నారు. డిసెంబర్ 10న స్టాక్‌హోమ్‌లో జరగనున్న ఉత్సవంలో యొషినొరి 933,000 అమెరికా డాలర్ల నగదు లభిస్తుంది. ప్రతి ఏడాది వైద్యశాస్త్రంతోనే ఆరంభించి నోబెల్ బహుమతులను ప్రకటిస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, నోమెల్ శాంతి బహుమతిని ప్రకటిస్తారు. జపాన్ దేశం నుంచి నోబెల్ పురస్కారం దక్కించుకున్న 23వ వ్యక్తి యొషినొరి కాగా, జపాన్‌కు వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి రావడం ఇది ఆరోసారి. యొషినొరి 2012లో ప్రతిష్టాత్మ కమైన క్యోటో పురస్కారం అందుకున్నారు.

# నవ శకం ఆవిష్కర్తలు



కొంగొత్త ఆలోచనలు వారిని నిద్రపోనీయవు. ఏదో అంతరంగాన్ని తొలిచేస్తుంటుంది. సాధించాలన్న తపనతో దశాబ్దాల తరబడి అహరహం పరిశోధనలు చేస్తూనే ఉంటారు. అది భౌతిక,రసాయినిక, వైద్య, ఆర్థిక శాస్త్రాలు కావచ్చు. లేదంటే విశ్వమానవాళి శాంతి కోసం కూడా కావచ్చు. ఏది ఏమైనా సామాన్య ప్రజలకు అదంతా పనిలేని పనిలా, అర్థంకాని విషయంలా తోస్తుంది. కాని వారి లక్ష్యం వేరు. దీవారాత్రాలు వారు చేసిన పరిశోధనలు నూతన శకానికి నాంది తీస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వారి పరిశోధనలు, పేర్లు అధ్యయన చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలుగా లిఖించబడ్డాతాయి. ప్రపంచానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయం.

**ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి**

నోబెల్ కమిటీ చైర్‌పర్సన్ కచీ కుల్‌మన్ ఫైవ్‌స్పందిస్తూ... 50 ఏళ్ల అంతర్గత పోరాటానికి ముగింపు ఆయన పేరును అవార్డుకు ఎంపికచేసినట్టు చెప్పారు. యుద్ధ మేఘాలు కమ్మేసిన దేశంలో శాంతినినెలకొల్పడమే తమ లక్ష్యమని చెప్పారు. శాంతి నెలకొల్పడమేతమ లక్ష్యమని చెప్పారు. శాంతి కోసం చేపట్టే చర్యలకు ఊతం ఇచ్చేందుకు, అలాగే వర్గాలు ఈ ప్రక్రియలో పాలుపంచుకునేందుకు ఈ అవార్డు దోహదం చేస్తుందని తెలిపారు. ఈ అవార్డు శాంతిపై నమ్మకం కోల్పోని కొలంబియన్లకు... అలాగే అంతర్గత పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అంకితమన్నారు.

**ఐదు దశాబ్దాల అంతర్గత పోరు...**

దక్షిణ అమెరికా ఖండ దేశమైన కొలంబియాలో అంతర్యుద్ధం వల్ల 2,60,000 మంది ప్రాణాలు కోల్పోగా, 45 వేల మంది ఆచూకీ లేకుండా పోయారు. 60 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. వామపక్ష గెరిల్లా గ్రూపులు, రైట్ వింగ్ పారామిలిటరీ దళాలు, డ్రగ్ ముఠాల మధ్య దాడుతో దేశం అల్లకల్లోలంగా మారింది. అయితే రెఫరెండం ఫలితం వల్ల కొలంబియాకు నోబెల్ శాంతి బహుమతి వచ్చే అవకాశాలు తక్కువని నిపుణులు భావిస్తున్న తరుణంలో కమిటీ శాంటోస్ పేరును ఎంపిక చేయడం వారిని ఆశ్చర్యానికి గురిచేసింది.

## 'మాలిక్యులర్ మెషీన్స్'కు రసాయనిక శాస్త్రంలో...



అణువుల స్థాయిలో పనిచేసే యంత్రాల (మాలిక్యులర్ మెషీన్స్)ను అభివృద్ధి చేసిన ముగ్గురు శాస్త్రవేత్తలను ఈ ఏడాది రసాయన నోబెల్ వరించింది. జీన్ పియర్ సావేజ్ (ఫ్రాన్స్), జె ఫ్రేజర్ స్టోడార్ (బ్రిటన్), బెర్నాండ్ ఫెరింగా (నెదర్లాండ్స్)లను రసాయన నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ప్రకటించింది.

**స్టాక్‌హోమ్**

అణువుల స్థాయిలో పనిచేసే యంత్రాల (మాలిక్యులర్ మెషీన్స్)ను అభివృద్ధి చేసిన ముగ్గురు శాస్త్రవేత్తలను ఈ ఏడాది రసాయన శాస్త్ర (కెమిస్ట్రీ) నోబెల్ వరించింది. జీన్ పియర్ సావేజ్ (ఫ్రాన్స్), జె ఫ్రేజర్ స్టోడార్ (బ్రిటన్), బెర్నాండ్ ఫెరింగ్ (నెదర్లాండ్స్)లను రసాయన నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ప్రకటించింది. వీరు అత్యంత సూక్ష్మమైన మోటార్లను రూపొందించి, విజయవంతంగా నియంత్రించగలిగారని పేర్కొంది. అత్యాధునిక సెన్సర్లు, సరికొత్త పదార్థాల విద్యుత్‌నునిల్వ చేసుకోగలిగే వ్యవస్థల అభివృద్ధికి మాలిక్యులర్ మెషీన్స్‌పై పరిశోధన తోడ్పుడుతుందని తెలిపింది. డిసెంబర్ 10న బహుమతి కింద అందించే రూ.6.19 కోట్ల (8 మిలియన్ స్వీడిష్ క్రోనార్ల)ను ఈ ముగ్గురు సమానంగా పంచుకుంటారు. అణువుల స్థాయిలో అత్యంత సూక్ష్మంగా రూపొందించినవే మాలిక్యులర్ మెషీన్స్ (అణు యంత్రాలు).వీటికి శక్తిని అందిస్తే మోటార్లు తరహాలో తిరుగుతాయి. తమకన్నా ఎన్నో రెట్లు పెద్దవైన వాటినీ కదిలిస్తాయి. సూక్ష్మమైన రోబోట్లను రూపొందించడానికి, కృత్రిమ అవయవాల రూపకల్పనకు కూడా ఈ మాలిక్యులర్ మెషీన్స్ ఉపయోగపడతాయి. మన శరీరంలోని ప్రొటీన్లు కణాంతర్గత (కణం లోపలి) స్థాయిలో బయోలాజికల్ యంత్రాల లాగా పనిచేస్తాయి. దీనిని స్ఫూర్తికా తీసుకుని ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు... కేవలం కొన్ని అణువులు లేదా పరమాణువులను అభివృద్ధి చేశారు. వీటినే నానోయంత్రాలు లేదా నానోబోట్స్‌గా కూడా వ్యవహరిస్తుంటారు. కాంతిని పంపడం, ఉష్ణోగ్రతలో మార్పు చేయడం ద్వారా ఈ మెషీన్లను నియంత్రించగలిగేలా రూపొందించారు. లుగా,పిస్టిన్‌లుగా, ఇతర నానో పదార్థాలను వీటిని నానో స్థాయిలో మోటార్లుగా, చక్రా కదిలించగలిగే పరికరాలుగా వాడుకోవచ్చు.

**భవిష్యత్తు మాలిక్యులర్ యంత్రాలదే!**

ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఎలక్ట్రిక్ (విద్యుత్‌తో నడిచే) మోటార్ కూడా 1830 సమయంలో అత్యంత ప్రాథమిక స్థాయిలో ఉంది. అప్పుడు అతిపెద్ద మోటార్ కూడా ఓ మోస్తరూగానే పనిచేసేది. ఇప్పుడూ ఫ్యాన్లు, మిక్సీలు, వాషింగ్ మెషీన్ల దగ్గరి నుంచి ఎలక్ట్రిక్ రైళ్లు, కార్ల దాకా మనచుట్టూ అన్నీ ఎలక్ట్రిక్ మోటార్లతోనే పనిచేస్తున్నాయి. ఇదే తరహాలో భవిష్యత్తులో మాలిక్యులర్ మెషీన్ల వినియోగంవిస్తృతమవుతుందని రాయల్ స్వీడిష్ అకాడమీ జ్యూరీ పేర్కొంది. కొత్త పదార్థాల రూపకల్పన, సెన్సర్లు, శక్తిని నిల్వచేసే వ్యవస్థలతో పాటు ఎన్నో రంగాలో మాలిక్యులర్ మెషీర్లు కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించింది.

## శాంటోస్‌కు శాంతి నోబెల్



**ఓస్లో :** కొలంబియా అధ్యక్షుడు జువాన్ మాన్యుయెల్ శాంటోస్‌ను ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి పురస్కారం వరించింది. కొలంబియాలో ఐదు దశాబ్దాలుగా సాగుతున్న అంతర్యుద్ధానికి తెరదించేందుకు చేస్తున్న కృషికి గుర్తింపుగా నోబెల్ కమిటీ 2016 సంవత్సరానికిగాను శాంటోస్ పేరును ఈ అవార్డుకు ఎంపిక చేసింది. దేశంలో శాంతి నెలకొల్పేందుకు నాటుగేళ్లుగా తిరుగుబాటు దళం రివల్యూషనరీ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆఫ్ కొలంబియా (ఎఫ్‌ఏ ఆర్‌సీ) చీఫ్ రోడ్రిగో లండనో అలియాస్ టిమోలియన్ టిమోచ్కెంట జిమెనేజ్‌తో శాంటోస్ చర్చలు జరుపుతున్నారు. గత నెల 26న వీరి మధ్య చారిత్రక ఒప్పందం కుదిరింది. అయితే ఈ చారిత్రక ఒప్పందం కుదిరింది అయితే ఈ చారిత్రక ఒప్పందానికి సంబంధించి ఈ నెల 2న నిర్వహించిన రెఫరెండంలో ఓటర్లు దానికి వ్యతిరేకంగా ఓటు వేసి భవితవ్యాన్ని సందిగ్ధంలో పడేశారు. అయినా కూడా నోబెల్ కమిటీ శాంటోస్ పేరును నోబెల్ శాంతి బహుమతి కోసం ఎంపిక చేయడం విశేషం.

## నోబెల్ పుట్టుక

స్వీడన్ దేశంలోని స్టాక్ హోంలో అక్టోబర్ 21, 1801లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మూడవ సంతానంగా, ఇమ్మాన్యుయేల్ నోబెల్‌కు జన్మించారు. నోబెల్ బహుమతిని 1895లో స్వీడన్ సౌరుడు ఆల్‌ఫ్రెడ్ నోబెల్ రూపొందించారు. దీన్ని మొదటిపారిగా 1901లో భౌతికశాస్త్రం,రసాయనశాస్త్రం, జంతదేహ దర్మశాస్త్రం, సాహిత్యం,ప్రపంచశాంతి రంగాల్లో ఎంతో కృషి చేసిన ప్రముఖులకు బహుమతిగా ఇవ్వడం ప్రారంభించారు. నోబెల్ గొప్ప ఇంజనీర్.డైనమైట్‌తో పాటు ఆయన 355 సాంకేతిక పరికారాల సృష్టికర్త.అపరిమితంగా ధనాన్ని సంపాధించాడు. నోబెల్ సోదరుడు 1888లో చనిపోయునపుడు పొరపాటున పత్రికల్లో నోబెల్ పోయాడని వార్తలు వచ్చాయి. ఒక ఫ్రెంఢ్ పత్రిక మరణవర్తకుడు చనిపోయాడని రాసింది. దానికి మనస్తాపం చెందిన నోబెల్ తాను సంపాదించిన ఆస్తినంతా ప్రపంచశాంతికి పాటుపడే గొప్పవారికి బహుమతిగా ఇవ్వమని వీలునామా రాశాడు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ 1896లో మరణించాడు.

## అమెరికా గాయకుడికి నోబెల్ పురస్కారం



**స్టాక్ హోమ్ :** అమెరికాకు చెందిన ప్రముఖ గేయరచయిత బాబ్ డైలాన్‌ను నోబెల్ సాహిత్య అవార్డు వరించింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్న తొలి గేయరచయిత బాబ్ కావటం. విశేషం. అమెరికా పాటలకు సరికొత్త కవితా భావజాలాన్ని పరిచయం చేసినందుకు గాను బాబ్ డైలాన్ (75)కు ఈ అవార్డు దక్కినట్టు స్వీడిష్ అకాడమీ పేర్కొంది. సాహిత్య అవార్డు విజేతగా బాబ్ పేరు ప్రకటించిన వెంటనే ప్రేక్షకుల నుంచి పెద్దగా అరుపులు, కేకలు, హర్షాధ్వానం వినిపించింది. కార్యక్రమానికి హజరైన జర్నలిస్టులు సైతం తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు. గతంలోనూ పలుమార్లు ఆయన పేరు పరిగణలోనికి తీసుకున్నప్పటికీ బాబ్ ఎప్పుడూ చివరి పోటీలో లేరు. బాబ్ పాటలు వీనుల విందుగా ఉంటాయని అకాడమీ కార్యదర్శి సారా డానియస్ ప్రశంసించారు.1941లో మిన్నెసోటా దులుత్‌లో జన్మించిన బాబ్ అసలు పేరు రాబర్ట్ ఎలెన్ జిమ్మెర్మెన్. ఆయన హార్మోనికా, గిటార్, పియానో వంటి సంగీత వాయిద్యాలను నేర్చుకున్నారు. చిన్నతనం నుంచే సంగీతంపై ఆసక్తి ఉన్న బాబ్ గాయకుడిగా, గేయ రచయితగా ఎదిగారు. ఆయన రచించిన 'బోయింగ్ ఇన్ దివిండ్,ది టైమ్స్ దే ఆర్ ఏ ఛేజింగ్' వంటి గేయాలు అమెరికా పౌర హక్కులు, యుద్ధ వ్యతిరేక ఉద్యమ పాటలుగా మారాయి. బాబ్‌కు అవార్డు రూపేణ ఎనిమిది మిలియన్ క్రోనోర్ (9,06,000 డాలర్లు)ల నగదును బహూకరిస్తారు. సాహిత్య అవార్డు ఈ ఏడాది నోబెల్ బహుమతులలో చిట్టచివరిది. డిసెంబరు 10న అవార్డు సృష్టికర్త ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్థంతి సందర్భంగా స్టాక్‌హామ్‌లో నిర్వహించే అధికారిక కార్యక్రమంలో అవార్డు గ్రహీతలందరికీ స్వర్ణ పతకం, ఓ డిప్లొమాను అందజేస్తారు. అదే రోజున ఓస్లోలో నోవేగియన్ నోబెల్ కమిటీ నిర్వహించే వేరొక కార్యక్రమంలో శాంతి పురస్కారాలు అందజేస్తారు.




## ఉపాధ్యాయ శిక్షణ అవగాహనా సదస్సు

రాజధాని ప్రతినిధి, రాయపూడి : సెయింట్.మదర్ థెరిస్సా, శ్రీమతి మార్తా జయరావు ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణా కళాశాల అవగాహనా సదస్సు రాయపూడి ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 11 గంటలకు జరగనుందని గంజి జయరావు అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ అధిపతి సాల్మన్‌రాజు తెలిపారు. ఈ సమావేశానికి రాజధాని ప్రాంత విద్యావేత్తలు, వితరణశీలులు హాజరవుతారన్నారు. గుంటూరు జిల్లా టీచర్స్ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ , మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్ గంజి చిరంజీవి, మంగళగిరి వీటీజేఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖరబాబు, రాజధాని వార్తలు వారపత్రిక ఎడిటర్ పఠాన్‌హుస్సేన్ ఖాన్ పాల్గొంటారని సాల్మన్ రాజు తెలిపారు. ఆసక్తిగల వారంతా ఈ సమావేశంలో పాల్గొవచ్చన్నారు. తుళ్లూరు మండల పరిషత్ అధ్యక్షురాలు వడ్లమూడి. పద్మలత కళాశాల లోగోను ఆవిష్కరిస్తారన్నారు. స్థానికులకు కళాశాల కమిటీలో సభ్యత్వం ఉంటుందని, ఆసక్తిగలవారు 9849563037 సంప్రదించాలని సాల్మన్‌రాజు తెలిపారు.







Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18